
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
18-1-2023 బుధవారం సంపుటి : 28 సంచిక : 348, పేజీలు : 12 వెల : 6.50



## తొలివన్డేకు టీమిండియా రెడీ
నేడు ఉప్పల్‌స్టేడియంలో కివీస్‌తో మ్యాచ్
ఆటలో

# బిఆర్‌ఎస్ గర్జనకు సిద్ధం

ఖమ్మం వేదికగా పార్టీ విధానాలు ప్రకటించనున్న సిఎం కెసిఆర్
నేటి మధ్యాహ్నానికి చేరుకోనున్న నలుగురు ముఖ్యమంత్రులు
కంటివెలుగు ప్రారంభం అనంతరం నేతలు సభకు హాజరు
5 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు



సభావేదిక ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి హరీష్



బిఆర్‌ఎస్ మహాసభకు ఖమ్మంలో ముస్తాబైన వేదిక

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ సభకు పోరాటాల పురిటిగడ్డ ఖమ్మం వేదికగా మారింది. టీఆర్‌ఎస్ ఆవిర్భావ సభకు కరీంనగర్ వేదికవగా నాటి సింహగర్జనను తలపించే రీతిలో బీఆర్‌ఎస్ ఆవిర్భావ సభ నిర్వాహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధ వారం ఖమ్మంలో జరగబోతున్న బహిరంగ సభకు తెలంగాణ ముఖ్య మంత్రి కేసీఆర్, కేరళ, ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులతో పాటుగా జాతీయస్థాయిలో బీజేపీ యేతర పార్టీల నేతలు హాజరుకానున్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేరుగా ఖమ్మం సభా వేదికకు రానుండగా, ఢిల్లీ, పంజాబ్ సీఎంలు కేసీఆర్‌తో కలిసి యాదాద్రి దర్శ నం అనంతరం ఖమ్మం చేరుకోనున్నారు. పార్టీ వర్గాల నుండి అందు తున్న సమాచారం ప్రకారం 2001 మే 17న కరీంనగర్ సింహగర్జన సభ నుండి కేసీఆర్ చేసిన నీళ్ళు, నిధులు,నియామకాలు నినాదాన్నే జాతీయ స్థాయిలో వినిపించబోతున్నట్లు తెలుస్తోంది. మరో వైపు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే అజెండాగా బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న తొలి సభలో దేశ ప్రజల ముందు పెట్టబోతున్నట్లు తెలుస్తోంది. ప్రకృతి వనరుల సద్వినియోగంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు విపక్ష పార్టీలపై జరుగుతున్న సిబిఐ,ఈడీ దాడులను ప్రధాన అంశంగా ముఖ్యమంత్రు లు ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది. అదలా ఉండగా బీఆర్‌ఎస్ ఆవిర్భావ సభ విజయవంతాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆపార్టీ నేతలు జన సమీకరణపై ప్రధానంగా దృష్టి సారించారు. ఖమ్మంకు చుట్టు ప్రక్కల ఉన్న నియోజకవర్గాలకు జన సమీకరణపై నేతలకు ఇప్పటికే టార్గెట్లు ఇచ్చిన నేతలు ఈ సభకు 4 లక్షల మంది వరకు హాజరవుతారని భావిస్తున్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు, ప్రజాప్ర తినిధులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు పర్యవేక్షణలో భారీ ఏర్పాట్లు చేశారు. వంద ఎకరాలలో ఇప్పటికే బహిరంగ సభకు ఏర్పాట్లు జరిగినప్పటికి ముందు చూపుతో మంగళవారం ఆగమేఘాల మీద మరో 20 ఎకరాలను సభకు సిద్ధంగా ఉంచారు. సభా స్థలికి దగ్గరగా 480 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ ఏర్పాటు చేయడంతో పాటు జిల్లాల, నియోజకవర్గాల వారీగా స్థలం కేటాయిస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు. ఇటు పార్కింగ్ స్థలాల్లోనూ, అటు బహిరంగ సభ ప్రాంగ ణంలోనూ అందుబాటులో ఉండే విధంగా వెయ్యి మంది ≫2



న్యూఢిల్లీలో మంగళవారం జరిగిన బిజెపి జాతీయ కార్యవర్గసమావేశంలో ప్రధాని మోడీ, జెపి నడ్డా

## నడ్డా సారథ్యంలోనే లోక్‌సభ ఎన్నికలకు

పదవీకాలం యేడాది పొడిగించిన బిజెపి
జాతీయ కార్యవర్గం.. తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం

**న్యూఢిల్లీ, జనవరి 17:** భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడుగా జెపి నడ్డానే కొనసాగిస్తూ బిజెపి కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. 2024 జూన్‌వరకూ అధ్యక్షుడుగా జెపి నడ్డానే కొనసాగుతారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. పార్టీ జాతీయ కార్యవర్గసమావేశం రెండోరోజుసందర్భంగా షా మాట్లాడుతూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈప్రతిపాదనను తీసుకురాగా నడ్డా పదవీకాలాన్ని పొడిగించేందుకు పారీకార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. రానున్న తొమ్మిదిరాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు, వచ్చేఏడాది రానున్న పార్లమెంటు ఎన్నికలదృష్ట్యా ఇప్పటికిప్పుడు నాయకత్వ ≫2

పార్లమెంటరీ గ్రూప్ తరహాలోనే..
## పంచాయతీరాజ్ గ్రూప్

స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతి నిధులతో వినోద్‌కుమార్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి17:** స్థానిక సంస్థల రాష్ట్ర వ్యాప్త మాజీ ప్రజాప్రతినిధుల కోసం పార్లమెంటరీ గ్రూప్ తరహాలోనే పంచాయతీరాజ్ గ్రూప్ ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైఎస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ వెల్లడించారు. మంగళవారం మినిస్టర్ క్వార్టర్స్‌లోని క్యాంప్ కార్యాల యంలో స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతి నిధులు వినోద్ కుమార్‌తో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ లోక్‌సభ, రాజ్యసభలలో సిట్టింగ్,మాజీ ఎంపీల కోసం ప్రత్యేకంగా పార్లమెంటరీ గ్రూప్ ఉంటుందని, ఈ గ్రూప్ ద్వారా ఉభయ పార్లమెంటరీ సభల్లో జరిగే ముఖ్య ఘటనల సమాచారం, కేంద్ర ప్రభుత్వం జారీ చేసే వివిధ అంశాల ఉత్త ర్వులు సభ్యులు సమాచారం కోసం ఈ గ్రూప్ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేస్తుంటారని వినోద్‌కుమార్ తెలి పారు. పార్లమెంటరీ గ్రూప్ తరహాలోనే రాష్ట్రంలోని స్థానిక సంస్థల మాజీ ప్రజాప్ర తినిధులకు కూడా పంచాయతీరాజ్ గ్రూప్ ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్‌గా, ఎంపిటీసీ సభ్యులుగా, జెడ్‌పిటీసీ సభ్యులుగా, ఎంపీపి అధ్యక్షులుగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించి రిజర్వేషన్ రోష్టర్ వల్ల కాని ఎన్నికల్లో ఓటమి చెందడం వల్ల కాని తిరిగి పోటీ చేయలేకపోవడం వంటి కారణాల వల్ల మాజీలుగా ఉంటున్న స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను పార్టీలకు అతీతంగా ఒక వేదిక ఉండే విధంగా పంచాయతీరాజ్ గ్రూప్‌ను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని వినోద్ తెలిపారు.

ఉపాధ్యాయుల బదలీలు, ప్రమోషన్లపై చర్చించిన విద్యామంత్రి సబిత
ఏర్పాట్లను సమీక్షించిన మంత్రి
మార్గదర్శకాలపై నిర్ణయం తీసుకోవాలని అధికారులకు ఆదేశం



మంగళవారం హైదరాబాద్‌లో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి సబిత

## పారదర్శకంగా పదోన్నతులు


**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదలీల ప్రక్రియను పక్కాగా, పారదర్శకంగా నిర్వహించాలని విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం తన కార్యాలయం ఉపాధ్యాయుల పదోన్నతులు, బదలీల ప్రక్రియకు సంబం ధించి చేస్తున్న ఏర్పాట్లను మంత్రి సమీక్షించారు. సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన, అడిషనల్ డైరక్టర్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు. బదలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, జవాబుదారితనంతో, లోపాలకు తావు లేకుండా పదోన్నతులు, బదలీల ప్రక్రియను నిర్వహించాలన్నారు. బదలీలు, పదోన్నతులకు సంబం ధించిన మార్గదర్శకాలు, షెడ్యూల్‌కు సంబంధించి త్వరితగతిన తుది నిర్ణయం తీసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదలీల ప్రక్రియకు ప్రభుత్వ అనుమతించినందున ఎలాంటి అవాంతరాలు ఎదు రు కాకుండా సజావుగా పూర్తయ్యేలా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఉపాధ్యాయ బదలీలకు చర్యలు తీసుకుంటున్నందున ఇందుకోసం వినియోగించే సాఫ్ట్‌వేర్‌లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూసు కోవల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పదోన్నతులు, బదలీల్లోన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదని.. ఈ ప్రక్రియకు సంబంధించి చేస్తున్న ఏర్పా ట్లను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని మంత్రి సూచించారు. బదలీ ప్రక్రియలో ప్రధాన పాత్ర పోషించేలా వివిధ స్థాయిల్లో అధికారుల బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బదలీలు, పదోన్నతుల ప్రక్రియ సజావుగా సాగేందుకు రాష్ట్రస్థాయి అధికారులను ఆయా జిల్లాల్లో పర్యవేక్షకులుగా నియ మించాలని సూచించారు. ప్రభుత్వం తీసుకున్న ఉపాధ్యాయ సానుకూల నిర్ణయం విజయవంతం అయి పదోన్నతులు, బదలీలు సాఫీగా జరిగేలా చూడాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు.

**'పీఈటీల అప్‌గ్రేడేషన్ ఉత్తర్వులను అమలు చేయాలి'**

తెలంగాణ రాష్ట్రంలో అప్‌గ్రేడేషన్ చేసిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ (పీఈటీ)కు పదోన్నతులు కల్పించాలని పీఈటీ అసోసియేషన్లు డిమాండన చేశాయి. ఈ మేరకు పేటా-టిఎస్, టీజీపేట అసోసియేషన్లు మంగళవారం విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిని కలిసి అప్‌గ్రేడేషన్ అయిన 1849 పోస్టులను కామన్ సీనియారిటీ లో జీవో నంబర్ 11, 12 ప్రకారం బీపీఈడీ విద్యా అర్హ తలు ఉన్న అందరికీ కలుపుకొని స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ ఉపాధ్యా యులుగా ప్రస్తుతం జరగబోయే ఉపాధ్యాయుల పదోన్నతుల కౌన్సెలింగ్‌లోనే ప్రమోషన్లు కల్పించాలని మంత్రిని కోరారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్(పెటా)- టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాఘవరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి గౌడ్, తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసి యేషన్(టీ-పెటా) రాష్ట్ర అధ్యక్షులు విజయసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, పెటా టీఎస్ గౌరవాధ్యక్షులు సోమేశ్వరరావు, జై చంద్రయ్య, నాగరాజు మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. తమకు స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతులకు అనుమతిస్తూ జీవో వచ్చినప్పటికీ అప్‌గ్రేడేషన్‌ను అమలు పరచలేదన్నారు. ఇప్పుడు కోరున కేసు సాకు ≫2

తెలంగాణలో పెప్సికో
## మరింత విస్తరణ

కార్యకలాపాలు ఇక రెట్టింపు
హైదరాబాద్ గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌లో 4వేలకు పెరగనున్న ఉద్యోగులు
దావోస్‌లో మంత్రి కెటిఆర్‌తో సమావేశమైన పెప్సికో ప్రతినిధులు



దావోస్‌లో మంగళవారం వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో మంత్రి కెటిఆర్‌తో సమావేశమైన పెప్సికో ప్రతినిధులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి17:** తెలంగాణలో తన కార్యకలాపాలను రెట్టింపు చేయను న్నట్లు అంతర్జాతీయ దిగ్గజ సంస్థ పెప్సికో ప్రకటించింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావుతో జరిగిన సమావేశంలో పెప్సికో సంస్థ ప్రతినిధులు ఈ మేరకు నిర్ణయాన్ని తెలియజేశారు. హైదరాబాద్ కేంద్రంగా పెప్సికో నిర్వహిస్తున్న గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ సెంటర్‌ను మరింతగా విస్తరించి కార్యకలాపాలను రెట్టింపు చేస్తామన్నారు. కేవలం 250 మందితో 2019లో ప్రారంభమైన గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ సెంటర్‌లో ప్రస్తుతం 2800 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని పెప్సికో, ఈ సంఖ్యను నాలుగువేలకు పెంచబోతున్నట్లు తెలిపింది. సంవత్సర ≫2

## మంత్రి కెటిఆర్‌కుమరో అరుదైన ఘనత
అత్యంత ప్రభావశీలురు టాప్-30లో మంత్రి కెటిఆర్
3లో

## అసఫ్‌జాహి సమాధుల వద్ద నిజాం అంత్యక్రియలు నేడు
6లో





హైదరాబాద్‌లో నిజాం ముక్రం జా బహదూర్ పార్థివదేహంవద్ద నివాళులర్పిస్తున్న సిఎం కెసిఆర్

# నిజాంకు సిఎం కెసిఆర్ నివాళులు

**హైదరాబాద్ (చార్మినార్), జనవరి 17 ప్రభాతవార్త:** హైదరాబాద్ సంస్థానం చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ బహదూర్ మనుమడు ఆజమ్ జా దుర్రె షెహవార్ వారి దంపతులు కుమార డు నవాబ్ మీర్ బర్కత్ అలీ ఖాన్ వాలాషన్ ము కర్రం జా బహదూర్ పార్థివ దేహానికి చౌమహల్లా ప్యాలెస్‌లో మంగళవారం రాత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ముక్రం జా బహదూర్ పార్థివ దేహాన్ని సందర్శించి విషాదంలో ఉన్న ఎనిమిదివ నిజాం నవాబ్ ముక్రం జా బహదూర్ కుటుంబ సభ్యులను కలిసి ముఖ్యమంత్రి కేసిఆర్ ఓదార్చారు.రాష్ట్ర మంత్రులు మహమూద్ అలీ,వేముల ప్రశాంత్ రెడ్డి,ఎంఐఎం అధినేత,హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ,ఎంపి జోగిన పల్లి సంతోష్ కుమార్,ఎమ్మెల్యేలు బాల్క సుమన్.ఏ.జీవన్ రెడ్డి,తెలంగాణ సో ర్ట్స్ ఆథారిటీ ఛైర్మన్ ఈ.ఆంజనేయ గౌడ్,వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ మసియుల్లా,వక్ఫ్ బోర్డు మాజీ ఛైర్మన్ మహ్మద్ సలీం,ఎంఐఎం కార్పొరేటర్లు మహ్మద్ గౌస్,మహ్మద్ ముజాఫర్,నిజాం కుటుంబ సభ్యులతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని ముక్రం జా బహదూర్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.కాగా రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ మంగళవారం సాయంత్రం చౌమహల్లా ప్యాలెస్‌ను సందర్శించి ఏర్పాట్ల్లను పరిశీలించారు.నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ చౌమహల్లా ప్యాలెస్‌లో శాంతి భద్రతలను పర్యవేక్షించారు.చారిత్రక చౌమహల్లా ప్యాలెస్‌కు ముఖ్యమంత్రి కేసిఆర్ విచ్చేసిన సందర్భంగా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.



మంగళవారం రాత్రివిద్యుత్ దీపకాంతుల్లో మెరిసిపోతున్న ఖమ్మం కలెక్టరేట్

## పారదర్శకంగా పదోన్నతులు

≫ చూపుతో పదోన్నతుల్లో తమకు అవకాశం ఇవ్వకుండా ఉండటం సరైంది కాదన్నారు. తమకు కూడా ప్రస్తుత పదోన్నతుల్లో భాగంగానే ప్రమోషన్లను ఇవ్వాలని మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సమస్య పరిష్కారం అయ్యే విధంగా ఇప్పుడు ఇచ్చే పదోన్నతులలో అవకాశం కల్పించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు పెటా- టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాఘవరెడ్డి తెలిపారు.

# బిఆర్ఎస్ గర్జనకు సిద్ధం

≫ వాలంటీర్లకు ప్రత్యేకమైన డ్రెస్‌కోడ్‌తో పాటు శిక్షణ కూడా ఇచ్చారు. సభకు వచ్చిన వారందరికీ త్రాగునీరు అందేలా ఏర్పాట్లు చేశారు.

**ముఖ్యమంత్రుల పర్యటన ఇలా......**

యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి దర్శనం అనంతరం 12.30 గంటలకు రెండు హెలికాప్టర్లలో తెలంగాణ, ఢిల్లీ, పంజాబ్ సిఎంలతో పాటు అఃలేష్ యాదవ్‌లు ఖమ్మం రానున్నారు. ఖమ్మం నూతన కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభం అనంతరం కలెక్టర్ కార్యాలయంలోనే ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రులు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు కంటి వెలుగు ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను సీఎం కేసీఆర్ మిగిలన ముఖ్యమంత్రులకు వివరించనున్నారు. కంటి వెలుగు పరీక్షలకు గాను తొలుత ఆరుగురును ఎంచుకున్న అధికారులు వారికి ముఖ్యమంత్రుల చేతుల మీదుగా కళ్ళద్దాలు కూడా అందజేయనున్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోనే భోజనాల అనంతరం వెనుకనే ఉన్న బహిరంగ సభకు నేతలు చేరుకుంటారు. 2.30గంటలకు ప్రారంభం కానున్న ఈ సభ 4.30 గంటలకు ముగియనుంది. తొలుత ఆహ్వానిత నేతలంతా ప్రసంగించిన అనంతరం చివరిలో



ఖమ్మం బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న టిఆర్ఎస్ నేతలు

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించనున్నారు.

**ఖమ్మంలోనే ఎందుకు ?**

బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు ఖమ్మంను వేదికగా ఎంచుకోవడం వెనుక ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా టీఆర్ఎస్ ఎదురులేని రాజకీయ శక్తిగా ఎదిగినప్పటికీ ఖమ్మంలో మాత్రం ఆది నుండే ఆ పార్టీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాబట్టలేకపోయింది. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సైతం నాలుగు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానాన్ని గెలుచుకునప్పటికీ టీఆర్ఎస్ ఆస్థాయిలో కూడా తన బలాన్ని నిరూపించుకోలేకపోయింది. గత శాసనసభ ఎన్నికల్లో కేవలం ఖమ్మం నియోజకవర్గంతోనే ఆపార్టీ సరిపెట్టుకోవాల్సి వచ్చింది. వివిధ పార్టీల నుండి వచ్చిన వలసలు తప్ప స్వతహాగా టీఆర్ఎస్‌కు ఎక్కడ బలం లేకపోవడంతో మిగిలిన పార్టీలు ఖమ్మం జిల్లాపై దృష్టి సారించాయి. ఇటీవల తెలుగుదేశం పార్టీ ఖమ్మంలో బహిరంగ సభను ఏర్పాటు చేయగా, వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు పాలేరు నుండి పోటీ చేయబోతున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో 10 అసెంబ్లీ సీట్లున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇప్పుడు బీఆర్ఎస్‌కు కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో ఖమ్మంలో సభ నిర్వహించడం ద్వారా ఖమ్మం కూడా మాదేనన్న స్పష్టమైన సంకేతాలిచ్చేలా ఇక్కడ ఎంచుకున్నట్లు తెలుస్తోంది. మరో వైపు ఖమ్మం ఆంధ్రప్రదేశ్‌కు పక్కనే ఉండటం, ఈ సభకు ఏపీ నుండి కూడా జనాన్ని తరలిస్తుండటం వంటి కారణాలతో పాటు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడో రేపో బీజేపీలో చేరబోతుండటం వెరసి బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు ఖమ్మంను వేదికగా చేసుకున్నట్లు కనిపిస్తోంది.

**భారీ బందోబస్తు**

నేటి బీఆర్ఎస్ బహిరంగ సభకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. 4198 మంది పోలీసు భద్రతా బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు.అడిషనల్ డిజీ విజయ్‌కుమార్, ఐజీపీ షానవాజ్ ఖాసీం, ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి, వరంగల్ పోలీస్‌కమిషనర్ ఏవీ. రంగనాథ్, డీఐజీ కె.రమేష్ నాయుడు, డీఐజీ ఎల్ఎస్ చౌహాన్,ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణుయస్‌వారియర్,భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ వీనిత్, మహబూబాబాద్ ఎస్పీ శరత్ చంద్రతో పాటు 10 మంది అడిషనల్ ఎస్పీలు,39 మంది ఏసీపీలు, 139 మంది సీఐలు, 409 మంది ఎస్ఐలు,ఆర్ఎస్ఐలు,530 మంది ఏఎస్ఐలు,హెడ్‌లు, 1772 మంది కానిస్టేబుల్‌లు, 169 మంది మహిళా కానిస్టేబుళ్లు, 1005 మంది హోంగార్డులు, 120 మంది స్పెషల్‌పార్టీలతో భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు.

# హైదరాబాద్‌కు చేరుకున్న జాతీయ పార్టీల నేతలు

### నేటి ఉదయం యాదాద్రికి పయనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి17:** ఖమ్మంలో బిఆర్ఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు భారీ ఎత్తున ఏర్పాట్ల చేశారు. బిఆర్ఎస్ పార్టీగా అవతరించిన తర్వాత నిర్వహిస్తున్న తొలి బహిరంగ సభ కావడంతో ఏర్పాట్లు భారీగా ఉండేలా చూసుకున్నారు. ఈ సభ కోసం 100 ఎకరాలు,పార్కింగ్ కోసం 400 ఎకరాలను సిద్ధం చేసిన విషయం తెలిసిందే. సభాస్థలి,వేదికను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ సభకు లక్షల సంఖ్యలో జన సమీకరణ లక్ష్యంగా పెట్టుకున్నందున ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ఖమ్మం నగరంతో పాటు సభాస్థలికి నలుదిక్కులా సుమారు నాలుగైదు కిలోమీటర్ల మేర ప్రాంతాలన్నీ గులాబీమయంగా మారాయి. 50 స్ర్కీన్లు ఏర్పాటు చేశారు. వెయ్యి మంది వాలంటీర్లను అందుబాటులో ఉంచారు. కాగా, ఖమ్మంలో బిఆర్ఎస్ తలపెట్టిన భారీ బహిరంగ సభలో పాల్గొనేందుకు జాతీయ పార్టీల నేతలతో పాటు ముగ్గురు ముఖ్య మంత్రులు హైదరాబాద్‌కు వస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ హైదరాబాద్ చేరుకున్నారు. వారికి రాష్ట్ర హోమ్ మంత్రి మహమూద్ అలీ ఘన స్వాగతం చెప్పారు. ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఃలేశ్ యాదవ్ రాత్రి ఆలస్యంగా హైదరాబాద్‌కు చేరుకున్నారు. పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆయనకు స్వాగతం తెలిపారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కి రోడ్డు భవనాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి స్వాగతం చెప్పారు.. సిపిఐ జాతీయ కార్యదర్శి డి.రాజాకు బిఆర్ఎస్ నేత దాసోజు శ్రావణ్ స్వాగతం పలికారు. బుధవారం ఉదయం ప్రగతి భవన్‌లో జాతీయ పార్టీల నేతలు, ముఖ్యమంత్రులు సిఎం కెసిఆర్‌తో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేస్తారు. అనంతరం వారంతా దేశ రాజకీయాలపై చర్చిస్తారు. తర్వాత సిఎం కెసిఆర్‌తో కలిసి వారంతా ఉదయం 11 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టు నుంచి రెండు ప్రత్యేక హెలికాప్టర్లలో (అరవింద్ కేజ్రీవాల్(ఢిల్లీ), భగవంత్ సింగ్ మాన్(పంజాబ్), పినరయి విజయన్(కేరళ),అఃలేశ్ యాదవ్(యుపీ), డి.రాజా(సిపిఐ జాతీయ కార్యదర్శి) యాదాద్రికి చేరుకోనునా న్నరు. అక్కడ శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శనం చేసుకోని, ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం నేతలు, ముఖ్యమంత్రులు 12-30 గంటలకు యదాద్రి నుంచి అవే హెలికాప్టర్లలో ఖమ్మం బయలుదేరనున్నారు. అక్కడ ఖమ్మం కలెక్టరేట్‌లో కంటి వెలుగు రెండో దఫా ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. తర్వాత 3-30 గంటలకు ఖమ్మంలో జరిగే బహిరంగ సభ వేదిక వద్దకు చేరుకుంటారు. సభా వేదిక ముందు ప్రధాన నాయకులకు ప్రత్యేక సెక్టార్ ఉంటుంది. సభలో పాల్గొన్న అనంతరం 4 గంటలకు ఖమ్మం నుంచి విజయవాడకు కేజ్రీవాల్,విజయన్ వెళ్లనున్నారు. సభ సాయంత్రం 5 గంటల ముగియనుంది. జాతీయ పార్టీల నేతలు,పలువురు సిఎంలు యాదగిరి గుట్టకు వస్తున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహాన్ పరిశీలించారు. గుట్టలో హెలిప్యాడ్ సిద్ధం చేశారు. బిఆర్ఎస్ తొలి సభ కావడంతో సెంటిమెంట్‌గా లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకోవాలని సిఎం కెసిఆర్ నిర్ణయించినట్లు తెలుస్తోంది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:17/01/23

DAY - SINGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 786534
2nd Prize Rs.7000/- 25013
3rd Prize Rs.3500/-
05267 06582 19176 19920 32983
55195 59994 78173 78470 88532
4th Prize Rs.200/-
0001 0772 1544 2196 2362 3628 4624
4663 8390 9559
5th Prize Rs.100/-
0164 0527 0589 3438 3683 4260 4412
7792 9439 9750
6th Prize Rs.50/-
0043 1328 3800 5452 6885 8062 9213
0242 1353 3838 5454 6990 8095 9232
0390 1436 3868 5695 7201 8161 9289
0411 1833 3903 5706 7234 8345 9337
0486 1938 4005 5761 7248 8438 9493
0508 1944 4073 5771 7276 8482 9602
0593 2113 4367 5832 7326 8573 9700
0806 2164 4592 6095 7343 8617 9765
0871 2505 4664 6115 7390 8777 9784
0912 2576 4691 6142 7502 8799 9935
1065 2880 4781 6404 7768 8920
1127 2893 4837 6428 7798 8922
1156 3084 5283 6451 7837 8962
1254 3222 5285 6543 7874 9006
1255 3568 5434 6549 8018 9141

DAY - KUIL SERIES Dr No:170
1st Prize Rs.100000/- 552483
2nd Prize Rs.7000/- 86326
3rd Prize Rs.3500/-
00871 12448 20229 29473 40726
43340 53094 56319 61864 86733
4th Prize Rs.200/-
1766 1892 3570 4668 5167 5633 6038
7355 9127 9842
5th Prize Rs.100/-
0515 0841 4196 5579 5689 6661 7147
7784 8117 8479
6th Prize Rs.50/-
0001 1344 2923 4507 5628 8091 9185
0081 1394 3062 4673 5646 8208 9200
0248 1583 3102 4691 6336 8238 9241
0420 1693 3297 4701 6376 8289 9280
0483 1942 3419 4792 6394 8351 9637
0514 1946 3476 4877 6742 8366 9668
0679 2224 3633 5017 6815 8409 9678
0709 2329 3667 5041 6920 8641 9781
0725 2339 3668 5155 7061 8669 9853
0894 2382 3682 5243 7115 8706 9973
0938 2547 3818 5311 7132 8770
0965 2659 3992 5316 7161 8954
1050 2805 4342 5412 7684 8987
1195 2807 4389 5449 7828 9146
1297 2901 4419 5570 8019 9175

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:17/01/23

DAY - ROSA SERIES Dr No:170
1st Prize Rs.100000/- 936827
2nd Prize Rs.7000/- 63677
3rd Prize Rs.3500/-
07386 11290 13989 22512 23910
41162 45241 66592 70048 77473
4th Prize Rs.200/-
0724 1622 3256 5570 5968 6836 7027
7397 9716 9918
5th Prize Rs.100/-
0837 0997 1331 3997 4885 5843 6264
6617 8100 9294
6th Prize Rs.50/-
0254 1481 2632 4167 5443 6781 8312
0379 1517 2664 4300 5520 6815 8372
0431 1534 2692 4352 5521 7047 8401
0498 1690 2974 4447 5555 7204 8410
0704 1766 3054 4601 5755 7210 8447
0730 1838 3307 4671 5839 7352 8565
0754 1853 3365 4799 5870 7447 8720
1032 1873 3384 4888 5873 7534 9205
1052 1910 3729 5034 5921 7550 9209
1302 1964 3777 5128 5950 7619 9937
1355 2065 3803 5176 5953 7641
1374 2110 3924 5301 6047 7760
1375 2259 3984 5328 6210 8056
1471 2450 4020 5411 6478 8064
1480 2523 4063 5432 6692 8122

DAY - DEER SERIES Dr No:170
1st Prize Rs.100000/- 253139
2nd Prize Rs.7000/- 30241
3rd Prize Rs.3500/-
11543 14981 22916 33321 36522
37780 56899 82714 85915 86975
4th Prize Rs.200/-
1082 3497 5747 5849 6333 6342 7504
8185 8264 9824
5th Prize Rs.100/-
0416 0899 2903 3020 3438 4352 5516
5528 6634 9700
6th Prize Rs.50/-
0116 1902 3466 4436 5782 8162 9391
0145 2088 3484 4537 5918 8194 9427
0285 2093 3493 4546 6142 8524 9562
0305 2301 3566 4552 6237 8539 9716
0762 2528 3620 4653 6283 8563 9754
0808 2533 3792 4973 6370 8719 9792
1053 2542 3817 5274 6444 8958 9865
1063 2579 3905 5281 6682 8969 9881
1190 2694 4076 5324 6844 9029 9951
1224 2874 4117 5349 6969 9053 9973
1444 2963 4138 5509 7082 9054
1606 3067 4293 5561 7098 9089
1683 3149 4314 5671 7167 9102
1725 3190 4382 5676 7874 9249
1830 3454 4400 5697 7981 9349

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:17/01/23

DAY - THANGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 389576
2nd Prize Rs.7000/- 45765
3rd Prize Rs.3500/-
01504 09422 17452 40760 42176
48845 58883 59045 75145 93833
4th Prize Rs.200/-
0799 1177 2348 3302 4845 6487 6523
7211 8807 9881
5th Prize Rs.100/-
0396 0488 2308 3991 4500 4557 7374
7527 7665 9957
6th Prize Rs.50/-
0096 1502 2825 4295 5715 7670 8998
0206 1741 2897 4446 5764 7683 9024
0399 1856 3184 4448 5785 7692 9027
0415 2161 3187 4606 5867 7759 9041
0503 2190 3204 4725 6199 7962 9284
0541 2232 3379 4839 6224 8084 9368
0593 2282 3416 4920 6264 8210 9376
0756 2283 3556 5156 6390 8217 9438
0827 2310 3580 5161 6607 8256 9442
0861 2361 3732 5221 6763 8411 9993
0877 2399 3891 5310 6967 8439
0928 2523 3971 5337 7091 8716
1008 2582 4148 5457 7289 8748
1226 2771 4151 5508 7381 8909
1329 2776 4181 5654 7434 8985

DAY - VAIRAM SERIES Dr No:29
1st Prize Rs.50000/- 173245
2nd Prize Rs.7000/- 18007
3rd Prize Rs.3500/-
00973 08981 22951 25371 32158
34448 49633 89110 91401 97596
4th Prize Rs.200/-
2049 6173 6207 7517 7643 7798 7903
8843 9370 9952
5th Prize Rs.100/-
1375 2157 3412 4394 4962 5132 7166
8345 8532 8665
6th Prize Rs.50/-
0024 1424 3498 4607 5700 7309 8758
0185 1612 3590 4650 5934 7368 8761
0186 1752 3676 4835 5936 7434 9131
0330 1835 3677 4891 5954 7510 9172
0353 1852 3738 4977 6018 7519 9239
0454 1985 3822 5062 6133 7590 9364
0508 2165 4164 5115 6509 7695 9662
0548 2199 4201 5196 6538 7738 9698
0681 2291 4207 5400 6834 7853 9890
0809 2498 4343 5408 7027 7885 9951
0813 2529 4347 5518 7104 7930
0859 2770 4415 5553 7113 8053
1131 2968 4439 5561 7124 8129
1206 2984 4549 5659 7129 8143
1396 3252 4594 5668 7180 8393

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:17/01/23

DAY - NALLANERAM SERIES Dr No:170
1st Prize Rs.50000/- 514473
2nd Prize Rs.7000/- 52318
3rd Prize Rs.3500/-
05393 20735 46658 50367 62370
69965 71257 87464 88229 88298
4th Prize Rs.200/-
0344 1554 2055 2101 2276 4620 4820
4939 6753 7612
5th Prize Rs.100/-
0390 2248 3000 3510 4436 5460 6348
7177 7518 9707
6th Prize Rs.50/-
0059 1117 2890 4367 5672 7090 8581
0079 1321 3030 4379 5733 7169 8875
0110 1551 3425 4419 5796 7319 8943
0153 1827 3431 4582 6057 7355 9078
0166 1833 3462 4610 6075 7413 9324
0409 2049 3504 4826 6393 7448 9402
0418 2138 3608 4857 6438 7466 9474
0471 2157 3727 4893 6456 7577 9562
0704 2162 3794 5098 6501 7742 9595
0720 2363 3809 5172 6532 7932 9620
0783 2435 3883 5299 6691 7963
0786 2438 3955 5372 6695 8248
0869 2549 4074 5411 6894 8335
0937 2754 4220 5564 6900 8357
1031 2835 4324 5640 6911 8443

DAY - MANI SERIES Dr No:29
1st Prize Rs.50000/- 396965
2nd Prize Rs.7000/- 44548
3rd Prize Rs.3500/-
01495 04387 17602 27862 35835
50333 57828 68207 74178 93224
4th Prize Rs.200/-
0019 0351 2299 3748 5194 5915 6273
8803 9116 9194
5th Prize Rs.100/-
0006 1733 1774 2709 3910 4271 4736
6476 9245 9750
6th Prize Rs.50/-
0207 1206 2481 4110 5717 7341 9024
0293 1261 2507 4241 5808 7358 9033
0364 1338 2556 4247 5944 7448 9211
0436 1408 2717 4391 5977 7473 9361
0451 1749 2893 4392 6314 7554 9466
0459 1765 2908 4418 6352 7680 9484
0475 1769 3118 4434 6404 7743 9615
0605 1772 3158 4478 6490 7905 9669
0666 1773 3204 4801 6700 8003 9803
0704 2055 3249 4833 6748 8431 9946
0844 2173 3254 5061 6760 8565
0968 2176 3283 5283 6944 8686
1075 2196 3340 5355 7001 8765
1157 2283 3593 5472 7063 8821
1201 2324 3909 5497 7265 9012

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:17/01/23

DAY - KUMARAN SERIES Dr No:170
1st Prize Rs.50000/- 662515
2nd Prize Rs.7000/- 79103
3rd Prize Rs.3500/-
04178 15862 16967 31286 36890
48804 68442 69120 89259 99542
4th Prize Rs.200/-
1874 3232 3376 3416 3443 6947 7803
7963 8827 9521
5th Prize Rs.100/-
1598 1804 4502 4997 5476 5670 6075
6174 8674 9596
6th Prize Rs.50/-
0536 2843 3760 5444 6510 8288 9197
0752 2891 4024 5445 6580 8315 9335
0956 2914 4165 5522 6652 8334 9379
1013 2963 4292 5632 6903 8350 9446
1374 3023 4335 5678 7476 8376 9496
1456 3028 4495 5724 7501 8396 9503
1458 3040 4810 5749 7554 8397 9626
1585 3105 4874 5888 7671 8410 9645
1594 3127 4993 5989 7729 8562 9938
1830 3131 5129 6084 7738 8749 9957
2339 3147 5208 6188 7778 8908
2418 3224 5250 6224 7890 8917
2500 3292 5299 6242 7928 9056
2565 3563 5301 6251 8014 9098
2744 3735 5398 6508 8038 9142

DAY - VISHNU SERIES Dr No:170
1st Prize Rs.50000/- 237575
2nd Prize Rs.7000/- 46583
3rd Prize Rs.3500/-
00599 09821 21643 32673 39337
64467 71211 74770 81469 86142
4th Prize Rs.200/-
1796 4632 4883 4919 5731 7082 7243
7363 8538 9455
5th Prize Rs.100/-
0031 0668 2327 2557 3640 4276 4696
6636 6756 8305
6th Prize Rs.50/-
0033 1971 3930 5169 6079 7414 9259
0227 2142 3937 5254 6084 7419 9275
0476 2174 3945 5299 6144 7438 9351
0806 2177 4019 5385 6438 7638 9436
0807 2596 4043 5489 6482 7700 9489
0939 2727 4240 5556 6522 7747 9518
1090 2920 4296 5567 6549 7810 9549
1116 2922 4363 5590 6563 7882 9569
1177 2924 4426 5625 6632 8018 9777
1202 2961 4539 5890 6658 8302 9837
1298 2983 4592 5945 6724 8335
1374 3041 4621 5954 6824 8701
1603 3151 4771 6019 6855 8770
1692 3254 5012 6029 6926 8942
1819 3746 5013 6033 7202 9021

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:17/01/23

SWARNALAXMI SERIES Dr No:170
1st Prize Rs.50000/- 173405
2nd Prize Rs.7000/- 73107
3rd Prize Rs.3500/-
16529 27208 38349 38904 49239
51182 62419 73717 84839 95632
4th Prize Rs.200/-
0413 1031 2008 2075 2130 2276 3088
4457 8238 9685
5th Prize Rs.100/-
0084 1283 4612 6733 7537 7989 8255
8613 8849 9399
6th Prize Rs.50/-
0027 1454 3381 4798 6302 7457 8822
0355 1541 3430 4966 6402 7486 8830
0391 1574 3919 4969 6477 7547 8956
0526 1578 3924 5119 6485 7641 8997
0556 1603 3957 5165 6584 7675 9097
0565 1731 3966 5209 6633 7738 9136
0780 1874 3967 5252 6634 7874 9196
0822 2145 4064 5352 6653 7960 9349
0846 2239 4131 5358 6964 7976 9632
0893 2527 4170 5467 6969 8111 9957
0969 2661 4370 5664 7141 8221
1074 2762 4549 5797 7181 8341
1231 2839 4645 5919 7364 8392
1339 2964 4678 6063 7386 8719
1374 3201 4734 6195 7403 8817

DAY - LION SERIES Dr No:29
1st Prize Rs.50000/- 315971
2nd Prize Rs.7000/- 37873
3rd Prize Rs.3500/-
15702 26474 37193 48303 59835
61954 72970 83373 83970 94305
4th Prize Rs.200/-
0278 0521 1675 2863 3350 7377 7647
7735 9152 9253
5th Prize Rs.100/-
0479 1240 3817 5084 5512 6267 6468
7185 7812 9025
6th Prize Rs.50/-
0045 1711 2991 4441 5884 7670 9087
0091 1842 3016 4445 5951 7804 9166
0202 1854 3090 4452 6114 7837 9287
0211 1966 3156 4472 6199 7846 9291
0685 1967 3160 4478 6286 7854 9528
0745 1998 3512 4495 6293 8045 9657
0777 2128 3515 4597 6302 8146 9697
0854 2426 3525 4726 6470 8187 9726
0908 2479 3680 5037 6817 8199 9731
1000 2510 3788 5187 6848 8331 9931
1156 2534 3835 5349 7133 8679
1419 2641 4016 5384 7194 8773
1483 2667 4102 5672 7237 8856
1562 2946 4277 5720 7248 8899
1703 2956 4324 5776 7584 8909

# ఇక 400 రోజులే..

## ఎన్నికలకు దగ్గరవుతున్నాం..

## యువ ఓటర్లపై ఎక్కువ దృష్టిపెట్టాలి

## బిజెపి జాతీయ కార్యవర్గంతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 17:** సార్వత్రిక ఎన్నికలకు కేవలం 400 రోజులు మాత్రమే మిగిలి ఉందని, అతిపెద్ద ఎన్నికల సమరానికి పార్టీ కార్యోన్ముఖం కావాలని ప్రధాని నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. ప్రజలకు సేవలందించేందుకు అన్ని విధాలుగా తోడ్పాటునందించాలని ప్రధాని కోరినట్లు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తెలిపారు. 18 నుంచి 25 ఏళ్లలోపు ఉన్న యువ ఓటర్లవైపు ఎక్కువ దృష్టిసారించాలని, పార్టీ వైపు వారిని తిప్పుకునేందుకు కృషిచేయాలనిసూచించారని తెలిపారు. బిజెపి జాతీయ కార్యవర్గసమావేశంలో ప్రధానిమోడీ మాట్లాడుతూ ఎన్నికలసందర్భంగా మరోసారి మనం చరిత్ర సృష్టించాలని ఆయన కోరినట్లు సీనియర్‌నేత ఫడ్నవిస్ తెలిపారు. రెండురోజుల జాతీయ కార్యవర్గసమావేశాలు మంగళవారంతో ముగిసాయి. చరిత్రపట్ల ఈ యువజనాభాకు అంతగా అవగాహన ఉండగదని, వారిని మనవైపు తిప్పుకోవాలని, గత ప్రభుత్వాలు ఏంచేసాయన్న చరిత్ర వారికి తెలియజెప్పాలని కూడాసూచించారు. సుపరిపాలన, సుస్థిరపాలన అందించేందుకు బిజెపికే ఓటువేసేదిశగా యువ ఓటర్లను సన్నద్ధంచేయాలని ఆయన సూచించినట్లు ఫడ్నవిస్ తెలిపారు.

# పెప్సికో మరింత విస్తరణ

≫ కాలంలో ఈ అదనపు ఉద్యోగులను నియమించుకోవడంతో పాటు సంస్థ కార్యకలాపాలను భారీగా విస్తరిస్తామని తెలిపింది. ఇందుకు సంబంధించిన పెట్టుబడి గణాంకాలను త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొంది. దావోస్‌లోని తెలంగాణ పెవిలియన్‌లో జరిగిన సమావేశంలో పెప్సికో విస్తరణ ప్రణాళికలపై ఆ సంస్థ కార్పొరేట్ కార్యకలాపాల కార్యనిర్వాక ఉపాధ్యక్షులు రాబర్టో అజేవేడో, మంత్రి కెటిఆర్‌తో చర్చించారు. హైదరాబాద్‌లో ఉన్న బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను స్వల్పకాలంలోనే భారీగా విస్తరించామని,ఇందుకు నగరంలో ఉన్న అత్యుత్తమ మానవ వనరులే ప్రధాన కారణమని మంత్రికి రాబర్టో తెలిపారు. పెప్సికో అంతర్జాతీయ కార్యకలాపాలకు అవసరమైన సేవలను హైదరాబాద్ కేంద్రం నుంచే అందిస్తామన్నారు. ముఖ్యంగా మానవ వనరుల డిజిటలైజేషన్,ఆర్థిక సేవల వంటి ప్రధానమైన అంశాలపై ఈ కేంద్రం పనిచేస్తుందని రాబర్టో వివరించారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విస్తరించడంతో పాటు తెలంగాణలో పెప్సికో ఇతర విభాగాలను విస్తరించేందుకు ఉన్న అవకాశాలపైన ఇరువురి మధ్య చర్చ జరింది. హైదరాబాద్‌లో కార్యకలాపాలను రెట్టింపు చేసేందుకు పెప్సికో తీసుకున్న నిర్ణయం పట్ల మంత్రి కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా ఎంతో పేరున్న పెప్సికో విస్తరణ ప్రణాళికలకు అవసరమైన సహాయ సహకారాలను తెలంగాణ ప్రభుత్వం తరఫున అందిస్తామన్నారు. తెలంగాణలో ఉన్న పెట్టుబడి అనుకూల వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ఇతర విభాగాలు,రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించాలని పెప్సికో ప్రతినిధి బృందానికి మంత్రి కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో తెలంగాణలో అపార అవకాశాలు ఉన్నాయన్న కెటిఆర్, ఇప్పటికే అనేక ప్రఖ్యాత సంస్థలు ఆహార ఉత్పత్తుల తయారీలో భారీగా పెట్టుబడులు పెట్టిన విషయాన్ని ప్రస్తావించారు. పెప్సికో కూడా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టే విషయాన్ని పరిశీలించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టిన అనేక అంశాలు,కార్యక్రమాలను పెప్సికో సంస్థ ప్రతినిధులకు మంత్రి కెటిఆర్ వివరించడంతో తెలంగాణ ప్రభుత్వ నీటి నిర్వహణ,ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ-రీసైక్లింగ్ అంశాల్లో ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు పెప్సికో ఆసక్తిని వ్యక్తం చేసింది.

## వారం - వర్జ్యం

**18-1-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తె ఉత్తరాషాఢ

ఏకాదశి ఉ.11-26; అనూరాధ మ.01-32

వర్జ్యం సా.06-54 ల 8-26

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** విందు, వినోదాల్లో పాల్గొంటారు. ప్రయాణం లాభిస్తుంది. ఖర్చులధికం.

**వృషభం:** గృహ రుణాలు తీరుస్తారు. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. క్రీడాకారులకు సన్మానం.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఊహించని వార్తలు వింటారు.

**సింహం:** సాహస నిర్ణయాలు అమలు. స్త్రీలకు శుభ యోగం. ధన వృద్ధి.

**కన్య:** కోర్టు తీర్పులు అనుకూలం. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు.

**తుల:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. అకారణంగా మానసిక ఆందోళనకు లోనవుతారు.

**వృశ్చికం:** స్త్రీలకు ఖర్చులధికం. ఆరోగ్య సమస్యలుంటాయి. వాహన యోగం.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ముఖ్యమైన పనులు వాయిదా.

**కుంభం:** అనాథాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు. అదనపు పని భారం.

**మీనం:** సాహస యాత్రలు చేస్తారు. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి.

**- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్**

# లోక్‌సభ ఎన్నికలకు

≫ మార్పు అనవసరం ఆని పార్టీ హైకమాండ్ భావించింది. మోడీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం అన్నిరంగాల్లోప్రగతిని సాధిస్తోందనిరానున్న ఎన్నికల్లో కూడా పార్టీ విజయం మరింత మెరుగు పడుతుందని లోక్‌సభ ఎన్నికల్లోను పార్టీదే విజయమని అమిత్‌షాపేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడిని గతంలోకూడా ఇదే విధానంలో పదవీకాలాన్ని పొడిగించిన సందర్భాలున్నాయి. అప్పటి అధ్యక్షుడు రాజ్‌నాథ్‌సింగ్‌నుంచి అమిత్‌షాలకు కూడా ఇదేవిధంగా లోక్‌సభ ఎన్నికలు ముగిసేంత వరకూ పార్టీ అధ్యక్షబాధ్యతలను పొడిగించారు. ఇపుడు జెపి నడ్డా పదవీకాలాన్ని కూడా ఇదే విధంగా పొడిగించినట్లు స్పష్టం అవుతోంది. 2020 జనవరిలోనే జెపి నడ్డా ఎలాంటిపోటీ లేకుండాపార్టీ జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఇప్పటి కేంద్ర హోంమంత్రి అమిత్‌షానుంచి ఆయన పార్టీ పగ్గాలు చేపట్టారు.

## 'హైదరాబాద్‌లో అపోలో టైర్స్ డిజిటల్ ఇన్నోవేషన్ సెంటర్'

**హైదరాబాద్, జనవరి 17 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో డిజిటల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు అపోలో టైర్స్ లిమిటెడ్ ప్రకటించింది. లండన్ తరువాత తమ రెండవ డిజిటల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. నాలుగవ పారిశ్రామిక విప్లవంలో భాగంగా కంపెనీ డిజిటల్ వ్యూహాలైన ఐవోటి, క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్, బ్లాక్ చైన్ వంటి వినూత్న సాంకేతికతలను ఉపయోగించుకుని, కొత్త వ్యాపార నమూనాలను అభివృద్ధి చేయడం వినియోగదారులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలను కల్పించడంలో ఈ డిజిటల్ ఇన్నోవేషన్ కేంద్రం ప్రధాన పాత్ర పోషిస్తుంది. దీంతో పాటు మార్కెటింగ్, తయారీ సామర్థ్యాలను పెంపొందించుకోవడంతో పాటు కంపెనీ సప్లై చైన్‌ను మరింత సమర్ధవంతంగా ఉపయోగించుకున్న లక్ష్యాలను సాధించడంలో ఈ కేంద్రందే కీలక పాత్ర అన్నారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో మంత్రి కెటిఆర్ సమక్షంలో తెలంగాణ ప్రభుత్వం తరుపున ఐటి, పరిశ్రమలు, వాణిజ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, అపోలో టైర్స్ లిమిటెడ్, ఎండి నీరజ్ కన్వర్‌లు ఒప్పందం కుదుర్చుకున్నారు. టి హబ్, వి హబ్, టీ వర్క్స్ ప్రపంచస్థాయి ప్రమాణాలు కల సంస్థలతో వినూత్న ఆవిష్కరణలకు ఊతం ఇచ్చే ఒక అద్భుతమైన వ్యవస్థ తెలంగాణలో ఏర్పడిందన్నారు. అపోలో డిజిటల్ ఇన్నోవేషన్ సెంటర్ దీనికి సరైన జోడిందపుగా ఉంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. లండన్ తరువాత డిజిటల్ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంచుకున్నందుకు అపోలో నీరజ్ కన్వర్‌కు మంత్రి కెటిఆర్ దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అపోలో టైర్స్ లిమిటెడ్ వైస్ ఛైర్మన్, ఎండి నీరజ్ కన్వర్ మాట్లాడుతూ మా ఎఫ్‌వై26 విజన్ సాధించడానికి డిజిటలైజేషన్ కీలకమైందన్నారు.

# మంత్రి కెటిఆర్‌ది మరో అరుదైన ఘనత

## ప్రపంచంలోనే సోషల్ మీడియా ఇన్‌ఫ్ల్యూయెన్సర్ల జాబితా టాప్-30లోకి..



**హైదరాబాద్, జనవరి 17, ప్రభాత వార్త:** ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు మరో అరుదైన ఘనతను సాధించారు. ప్రపంచంలోనే టాప్ సోషల్ మీడియాలో ఇన్‌ఫ్ల్యూయెన్సర్స్ లో(ప్రభావశీలుర) లిస్టులో చోటు సాధించి, సత్తా చాటారు. వరల్డ్ టాప్ 30 జాబితాలో మంత్రి కెటిఆర్‌కు స్థానం దక్కింది. యావత్ భారత్ దేశం నుంచి ఇద్దరు యువ నేతలకు మాత్రమే ఈ టాప్ లిస్టులో చోటు దక్కడం విశేషం. అందులో ఒకరు మంత్రి కెటిఆర్ కాగా, మరోకరు ఎంపి రాఘవ్ చడ్డా, ఈ ఇద్దరిలోనూ మంత్రి కెటిఆరే ముందంజలో ఉన్నారు. ఐటిశాఖ మంత్రిగా తెలంగాణ ఐటి పురోభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి కెటిఆర్ సోషల్ మీడియాలోనూ చురుకుగా ఉంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఎప్పటి కప్పుడు ప్రజలో మమేకవుతూ సమస్యల పరిష్కారానికి శ్రమిస్తున్నారు. అటూ అఫిషియల్, ఇటు పర్సనల్ అకౌంట్ ఇలా రెండిటిలోనూ మంత్రి కెటిఆర్ అగ్రస్థానంలో నిలిచారు. టాప్ సోషల్ మీడియా ఇన్‌ఫ్ల్యూయెన్సర్స్ లిస్టులో మంత్రి కెటిఆర్‌కు చోటు దక్కడంపై సర్వత్రా హర్షం వ్యక్తచేస్తున్నారు. మంత్రి కెటిఆర్‌పై ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు వర్షం కురుస్తంది. ప్రస్తుతం దావోస్ పర్యటనలో ఉన్న మంత్రి కెటిఆర్‌కు ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామికవేత్తలంతా అభినందనలు తెలిపారు.

# వృద్ధుడిని ఈడ్చుకువెళ్లిన స్కూటర్‌వాలా!



**బెంగళూరు, జనవరి 17:** బెంగళూరునగరంలోని రద్దీ రోడ్డుపై పట్టపగలే 71 ఏళ్ల వ్యక్తిని ఒక స్కూటర్‌వాలా ఈడ్చుకుంటూ వెళ్లిన దృశ్యం అందరినీ కలవరపరిచింది. సాహిల్ అనే ఈ స్కూటర్ చోదకుడు 71 ఏళ్ల వ్యక్తి కారును ఢీకొట్టాడు. ముత్తప్ప వెంటనే కారుదిగి సాహిల్‌తో ఘర్షణ పడ్డాడు. ఆతని స్కూటర్‌పైనే వెళ్లాలని ప్రయత్నించాడు. ఈ సమయంలో ఈ వృద్ధుడు సాహిల్ స్కూటర్‌పైకి లంఘించి కూర్చుండ బోయాడు. 25 ఏళ్ల సాహిల్ స్కూటర్‌ను ఆపకుండా ముందుకు పోనిచ్చాడు. ముత్తప్ప స్కూటర్ వెనుకనే ఉంటూ స్కూటర్ ఈడ్చుకుని పోతున్నా స్కూటర్‌ను పట్టుకునే ఉండటం విడియోలో కనిపించింది. ఈసంఘటన అనుకోకుండా బొలేరో వాహనాన్ని స్కూటర్ టచ్‌చేయడంవల్ల జరిగిందని డిసిపి లక్ష్మన్ నిర్బార్గి తెలిపారు. బోలేరోకు కొన్ని గీతలుపడ్డాయని, స్కూటర్ యజమానిని కూడా అరెస్టుచేసినట్లు డిసిపి తెలిపారు. ఆ యువకుడు ఇలా చేసి ఉండ కూడదని ఇలాంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్ ఎంతమాత్రం పనికిరాదన్నారు. అయితే వృద్ధుడు కూడా ఈ సంఘటనపై స్పందిస్తూ మరోసారి ఎవరితోనూ ఇలా చేయకూడదనే తాను పట్టుబట్టినట్లు బొలేరో యజమాని ముత్తప్ప చెప్పాడు.

# హాస్టల్ సిబ్బందికి జిఒ 60 వర్తింపు చేయాలి

## పాఠశాల డైరెక్టరేట్ ముందు ధర్నా

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మోడల్ స్కూల్ తరహాలోనే హాస్టల్ సిబ్బందికి కూడా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అమలు చేస్తున్న జీవో నంబర్ 60 వర్తింప చేయాలని తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు హాస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్వర్యంలో హాస్టల్ సిబ్బంది మంగళవారం పాఠశాల విద్య డైరక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ధర్నాలో తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జె వెంకటేష్, మోడల్ స్కూల్ హాస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ ఎడ్ల రమేష్, నాయకులు సంతోష, సుజాత, రజిత, సునీత, సరోజన, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జె వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్ మరియు హాస్టల్స్‌లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులు అతి తక్కువ వేతనాలతో గత 9 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని తెలిపారు. మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న వారికి జీవో 60 అమలు చేస్తున్నారని .. కానీ హాస్టల్ సిబ్బందికి జీవో 60 అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. సర్వశిక్ష అభయాన్ పథకంలో ఉద్యోగులకు వర్తింప చేస్తున్న ప్రతి జీవో, సర్క్యూలర్‌లను వీరికి కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీలో అమలు చేస్తున్న జాబ్ చార్ట్, సెలవులను అమలు చేయాలని కోరారు. జీవో 60 ప్రకారం హాస్టల్ కేర్ టేకర్‌కి రూ. 22,750, ఏఎన్ఎంలకు రూ. 19,500.. వాచ్‌మెన్, హెడ్‌కుక్, అసిస్టెంట్ కుక్, స్కావెంజర్‌లకు రూ. 15,600 ఇవ్వాలన్నారు.

24 గంటల వనివిధానం రద్దు చేయాలన్నారు. జీవో నంబర్ 117 ప్రకారం 2022 ఏప్రిల్ నుంచి 2023 జనవరి వరకు 10 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఛలో హైదరాబాద్ నిర్వహింస్తామని హెచ్చరించారు.

# రూ.4వేల కోట్ల విలువైన తెలంగాణ ఆస్తులు..

# ఎపి నేతలకు ధారాదత్తం

## తోట చంద్రశేఖర్ భూములపై విచారణ జరిపించాలి

## బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రూ.4వేల కోట్ల తెలంగాణ ఆస్తులను ఒక ఆంధ్ర కాంట్రాక్టర్‌కు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కట్టబెడుతున్నారని బిజెపి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆరోపించారు. బుధవారం ఖమ్మంలో తలపెట్టిన భారీ బహిరంగ సభకు ఆర్థిక వనరులు ఎక్కడివి రఘునందన్‌రావు ప్రశ్నించారు. ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ సభకు ఆ పార్టీ ఏపీ అధ్యక్షుడిగా నియమితులైన తోట చంద్రశేఖర్ ఖర్చు పెడుతున్నారని తెలిపారు. మంగళవారం నాంపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మియాపూర్‌లోని రూ.4000కోట్ల విలువైన భూములను ఎపి బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ తోట చంద్రశేఖర్‌కు అప్పగించారని విమర్శించారు. మాజీ సిఎస్ సోమేష్‌కుమార్ కనుసన్నల్లోనే మియాపూర్ భూ స్కామ్ జరుగుతుందన్నారు. ఈ భూకుంభకోణంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పాత్ర ఉందన్నారు. సుఖేష్‌గుప్తా వ్యవహారంలో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తోట చంద్రశేఖర్ వ్యవహారంలో సుప్రీంకోర్టును ఎందుకు ఆశ్రయించలేదని ప్రశ్నించారు. వ్యాపార వేత్త సుఖేష్‌గుప్తాకు ఒక న్యాయం, తోట చంద్రశేఖర్‌కు ఒక న్యాయమా అంటూ ప్రశ్నించారు. మాజీ సిఎస్ సోమేష్‌కుమార్ కనుసన్నలలోనే ఈ భూకుంభకోణాలు జరిగాయన్నారు. కెసిఆర్‌కు బిఆర్ఎస్ ఆఫీసర్లంటే ప్రేమ ఎక్కువ అన్నారు. బిఆర్ఎస్ అంటే బీహార్ రాష్ట్ర సమితి అని ప్రశ్నించారు. ఖమ్మం సభకు ఆర్థిక వనరులు ఎక్కడి నుంచి వస్తున్నాయని నిలదీశారు. కెసిఆర్‌కు గతంలో దొంగలుగా కనిపించిన ఆంధ్రావాళ్లు, ఇప్పుడు బంధు మిత్రులుగా మారిపోయారన్నారు. తోట చంద్రశేఖర్ 40 ఎకరాలు అమ్మి నాలుగు వేల కోట్లు సంపాదించారన్నారు. భూ దందా కోసమే తోట చంద్రశేఖర్‌ను కెసిఆర్ బిఆర్ఎస్‌లో చేర్చుకుని ఏపికి అధ్యక్షుడిని చేశారన్నారు. మియాపూర్ భూములతో లాభపడిన తోట చంద్రశేఖర్ ఖమ్మం సభకు ఆర్థిక సహాయం చేశారన్నారు. ఇదంతా ముందస్తు ఒప్పందంలో భాగమేనని విమర్శించారు. మియాపూర్ భూముల అంశాన్ని సుప్రీంకోర్టుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామన్నారు.



మంగళవారం నాంపల్లిలోని బిజెపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

# తెలంగాణలో అలాక్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.750 కోట్ల పెట్టుబడి

## త్వరలో మల్టీ గిగావాట్ లిథియం క్యాథోడ్ మెటీరియల్ తయారీ కేంద్రం

## దావోస్‌లో మంత్రి కెటిఆర్ సమక్షంలో ప్రభుత్వంతో ఒప్పందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 17:** మల్టీ గిగా వాట్ లిథియం క్యాథోడ్ మెటీరియల్ తయారీ కేంద్రం తెలంగాణలో ఏర్పాటు కానుంది. బ్యాటరీల తయారీలో అంతర్జాతీయంగా ఎంతో పేరున్న అలాక్స్ అడ్వాన్స్ మెటిరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ కేంద్రాన్ని నెలకొల్పుతుంది. లిథియం ఐరన్ ఫాస్ఫేట్ యాక్టీవ్ బ్యాటరీలు ఈ తయారీ కేంద్రంలో ఉత్పత్తి అవుతాయి. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో అలాక్స్ ప్రతినిధులు తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో తొలుత రూ.210 కోట్ల పెట్టుబడితో మూడు గిగావాట్ల సామర్థ్యంతో లిథియం ఐరన్ ఫాస్పేట్ బ్యాటరీలను ఉత్పత్తి చేస్తామని అలాక్స్ తెలిపింది. ఈ సామర్థ్యాన్ని భవిష్యత్తులో పది గిగావాట్లకు పెంచుతామంది. 2030 సంవత్సరం నాటికి మొత్తంగా రూ.750 కోట్లను ఈ కేంద్రంపై పెట్టుబడిగా పెడతామని తెలిపింది. ప్రతిపాదిత తయారీ కేంద్రంతో కలిగిన నిపుణులకు ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని అలాక్స్ తెలిపింది. తెలంగాణలో తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు అలాక్స్ సంస్థ ముందుకు రావడం పట్ల మంత్రి కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఎల్లక్ట్రిక్ వాహనాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు రాష్ట్రంలో తయారీ ఈకో సిస్టంను పెంచేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని కెటిఆర్ తెలిపారు. ఎల్కక్ట్రిక్ వాహనాల తయారీ అడ్వాన్స్ కెమెస్ట్రీ సెల్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో తెలంగాణ కీలకంగా మారుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 2020 సంవత్సరంలోనే తెలంగాణ ఎలక్ట్రిక్స్ వెహికల్, ఈఎస్ఎస్ పాలసీని తీసుకొచ్చిందన్న కెటిఆర్, ఇలాంటి ప్రత్యేక పాలసీని దేశంలో తొలిసారిగా తీసుకొచ్చిన ప్రభుత్వం తమదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు నిర్ణయం తీసుకోవడానికి ప్రధాన కారణం రాష్ట్రంలోఉన్న పెట్టుబడుల అనుకూల వాతావరణమేనని అలాక్స్ మేనేజింగ్ డైరెక్టర్ మౌర్య సుంకవెల్లి స్పష్టం చేశారు.



బుధవారం న్యూజిలాండ్-భారత్ మధ్య జరిగే మ్యాచ్ కోసం ఉప్పల్ స్టేడియంలో ప్రాక్టీస్ చేస్తున్న టీమిండియా ఆటగాళ్లు

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 3

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 17:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో మూడు పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,456పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4733 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,46,731 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,319మంది కోలుకోగా (99.51శాతం)మంగళవారం నలుగురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 26కు చేరింది. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలో రెండు పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# గిరిపుత్రిక మౌనిక విద్యాభ్యాసం..

# సివిల్స్ శిక్షణకు ఖర్చు భరిస్తాం

## ఎఐబిఇఎ జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకటాచలం

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** గుడ్ గవర్నెన్స్‌డే సందర్భంగా పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో జరిగిన యూత్ పార్లమెంట్ సమావేశంలో ప్రసంగించి దేశ ప్రజలందరినీ ఆకట్టుకున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన గిరి పుత్రిక మౌనిక విద్యాభ్యాసానికి అయ్యే ఖర్చుతోపాటు.. సివిల్స్ శిక్షణకు అయ్యే ఖర్చును కూడా తమ అసోసియేషన్ భరిస్తుందని ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్(ఏఐబీఈఏ) ప్రకటించింది. హైదరాబాద్‌లోని కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లోని ఏపీ, తెలంగాణ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కార్యాలయంలో మంగళవారం జరిగిన బ్యాంకు ఉద్యోగులు సదస్సులో అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్ వెంకటాచలం జాతీయ కార్యదర్శి బి రాంబాబు గిరిపుత్రిక కేతావత్ మౌనికను ఘనంగా సత్కరించి.. అభినందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకటాచలం మాట్లాడుతూ ఒక గిరిజన అమ్మాయి చిన్నగ్రామం నుంచి పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో ప్రసంగించే స్థాయికి ఎదగడం గొప్ప విషయమన్నారు.

బాలికల విద్య యొక్క ప్రాముఖ్యతను తాము విశ్వసిస్తామని.. బాలికల విద్య ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేస్తుందని మరియు అసమానతలను తగ్గిస్తుందన్నారు. పేద బాలికల విద్యకు, చదువులో ఉన్నత స్థానానికి ఎదగడానికి ఏఐబీఈఏ దేశ వ్యాప్తంగా ఆర్థికంగా సహకరిస్తుందని అందులో భాగంగానే కేతావత్ మౌనిక విద్యాభ్యాసానికి.. అలాగే సివిల్స్ శిక్షణకు అయ్యే ఖర్చును పూర్తిగా తమ అసోసియేషన్‌నే భరిస్తుందని జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్ వెంకటాచలం స్పష్టం చేశారు.



# బుర్కినా ఫాసోలో 50 మంది మహిళల్ని కిడ్నాప్ చేసిన ఇస్లామిక్ ఉగ్రవాదులు

**డకర్, జనవరి 17:** పశ్చిమ ఆఫ్రికా దేశమైన బుర్కినా ఫాసోలో 50 మంది మహిళలను ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు అపహరించారు. ఉత్తర సహేల్ ప్రాంతంలో జరిగిన రెండు ఘటనల్లో ఈ అపహరణలు జరిగినట్లు అదికారులు తెలిపారు. లికీ అనే గ్రామంలో బాధిత మహిళలు సమీపంలోని అడవిలో పండ్లు సేకరించడానికి వెళ్లినపుడు ఉగ్రవాదులు వారిని కిడ్నాప్ చేశారు. మరో కిడ్నాప్ ఉదంతం కూడా అదే ప్రాంతంలో జరిగింది. అల్‌ఖైదా, ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదుల దాడులతో కొన్నేళ్లుగా బుర్కినాఫాసో అట్టుడుకుతోంది. ఉగ్రవాదుల దాడుల్లో ఇప్పటికే వేలమంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 20 లక్షలమంది వలస వెళ్లారు. అయితే, మహిళల్ని ఇంత పెద్ద సంఖ్యలో ఆ దేశంలో కిడ్నాప్ చేసిన ఘటనలు గతంలో లేవని పరిశీలకులు చెబుతున్నారు. నైజీరియాలో బోకోహారం ఉగ్రవాదులు గతంలో మహిళల్నీ, పాఠశాల బాలికల్నీ అపహరించిన ఘటనలున్నాయి.

# జల్లికట్టు పోటీల్లో నాలుగుకు చేరిన మృతులు

## కర్ణాటకలో ఇద్దరు, తమిళనాడులో ఇద్దరు

**చెన్నై, జనవరి 17:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించే జల్లికట్టు పోటీల్లో అపశృతులు చోటు చేసుకొని ఇప్పటివరకు నలుగురు మృతి చెందారు. ఎద్దులతో నిర్వహించే ఈ పోటీల్లో పలు చోట్ల జరిగిన దుర్ఘటనల్లో పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఆదివారం కర్నాటకలోని శివమొగ్గలో జరిగిన సంఘటనలో ఎద్దు మీదకు రావడంతో 34 ఏళ్ల ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఆయణ్ని ఆస్పత్రికి తరలించగా..చికిత్స పొందుతూ మృతి చెందారు. శనివారం షికారిపురలో జరిగిన సంఘటనలో ఎద్దుల గుంపు మీదకు రావడంతో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడి మృతి చెందారు. తమిళనాడు మదురై జిల్లాలోని పాలమేడులో సోమవారం జరిగిన జల్లికట్టులో క్రీడాకారుడు అరవింద రాజన్(24) అనే వ్యక్తిని ఎద్దు ఢీకొట్టడంతో చనిపోయారు. తిరుచ్చిలో మంగళవారం జల్లికట్టు పోటీల్ని చూస్తున్న అరవింద్ అనే 25 ఏళ్ల ప్రేక్షకుడు ఎద్దు దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందారు. పాలమేడులో జరిగిన ఘటనలో 34మంది, తిరుచ్చిలో జరిగిన ఘటనలో 10మంది గాయపడ్డారు. జల్లికట్టు పోటీల సందర్భంగా జరిగిన విషాద ఘటనల పట్ల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.3 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.




తాగుతూ.. ఏడుస్తూ..

# ఆందోళనలో ఉత్తరకొరియా అధినేత కిమ్!

**ప్యాంగ్యాంగ్, జనవరి 17:** ఉత్తరకొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్ మానసిక ఆరోగ్యం బాగోలేదని ఓ కథనం వెల్లడైంది. తీవ్ర ఆందోళనలో ఉన్న కిమ్ ఎక్కువ సమయం వైన్, ఆల్కహాల్ సేవిస్తూ కాలక్షేపం చేస్తున్నారని చెబుతున్నారు. కిమ్ ఈ వారమే 39వ యేట అడుగుపెట్టారు. తాను విన్న సమాచారం ప్రకారం కిమ్ విపరీతంగా ఆల్కహాల్ సేవించిన తర్వాత ఏడుస్తున్నారని, ఒంటరితనాన్ని, ఒత్తిడినీ అనుభవిస్తున్నారనీ సియోల్ కేంద్రంగా ఉత్తరకొరియా వ్యవహారాలను పరిశీలిస్తున్న డాక్టర్ చోయ్ జిన్‌వుక్ తెలిపారు. ఆయన తన ఆరోగ్యం పట్ల కలత చెందారని తెలుస్తోంది. వ్యాయామాలు చేయాలని ఆయన భార్య, వైద్యులు చెప్పే సూచనల్ని కిమ్ పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. తన వ్యక్తిగత జీవితాన్ని ఎంతో గోప్యంగా ఉంచే కిమ్ ఇటీవలే తన కుమార్తెను మొదటిసారి బాహ్య ప్రపంచానికి చూపారు.

# అఫ్ఘాన్ మహిళా ఎంపి హత్య



**కాబూల్, జనవరి 17:** ఆఫ్గనిస్తాన్ పార్లమెంటులో మాజీ ఎంపిగా కొనసాగిన ముర్సాల్ నబీజాదాను ఆమె ఇంటివద్దనే గుర్తుతెలియని దుండగులు కాల్చిచంపారు. నబీజాదా ఆమె గార్డును కూడా ఆగంతకులు కాల్చిచంపారని ఆమె సోదురుడికి తీవ్ర గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. రెండురోజులక్రితమే అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ సంఘటన జరిగిందని ఉదయం వరకూ తమకు సమాచారం అందలేదని పోలీసులు తెలిపారు. పోలీసులు, సెక్యూరిటీ దళాలు వెనువెంటనే అక్కడకు చేరుకుని దర్యాప్తునుచేపట్టారు. ఇప్పటివరకూ ఎవ్వరినీ అరెస్టుచేయలేదని కూడా ధృవీకరించారు. తాలిబన్ పాలన వచ్చేంతవరకూ నబీజాదా ఎంపిగా కొనసాగారు. తాలిబన్ల పాలన వచ్చాక అనేక మంది రాజకీయ నాయకులు దేశం వీడి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. మహిళలు, బాలికల హక్కులకోసం నబీజాదా ఆఫ్ఘనిస్తాన్‌లోనే నివసిస్తూ వారిహక్కులపై పోరాటంచేస్తున్నట్లు మానవ హక్కులవేదిక తాత్కాలిక ఎగ్జిక్యూటివ్ తిరానా హసన్ తెలిపారు. 2018లో ఆఫ్ఘనిస్తాన్ పార్లమెంటు దిగువసభకు ఎన్నికైన నబీజాదా కాబూల్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆమె హత్యపై దర్యాప్తుజరిపించాలని ఐక్యరాజ్యసమితి కూడా ఆదేశాలు జారీచేసింది.

# ప్రపంచ ప్రఖ్యాత హెల్త్‌కేర్ కంపెనీల అధిపతులతో మంత్రి కెటిఆర్ భేటీ




**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాత హెల్త్‌కేర్ కంపెనీల అధిపతు లతో జరిగిన సమావేశంలో మంత్రి కెటిఆర్ మాట్లాడారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు నేపథ్యంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రి కెటిఆర్ మాట్లాడారు. భారతదేశ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన స్టార్టప్ స్టేట్‌గా తెలంగాణను పరిచయం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన ప్రభుత్వ విధానాల వలన, పారిశ్రామిక విధానాల వల్ల కేవలం ఎనిమిది సంవత్సరాలలోనే సుమారు 47 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాష్ట్రంలోకి వచ్చాయని కెటిఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న టిఎస్ఐపాస్ పారిశ్రామిక విధానం అనుమతుల ప్రక్రియ గురించి ప్రత్యేకంగా కెటిఆర్ ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను, ప్రాధాన్యతను గుర్తించిన వరల్డ్ ఎకానమిక్ ఫోరం నాలుగవ పారిశ్రామిక విప్లవానికి సంబందించిన ప్రత్యేక కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోతున్నాదన్నారు. ఈ కేంద్రం ముఖ్యంగా హెల్త్ కేర్, లైఫ్ సైన్సెన్ రంగం పురోగతి కోసం పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1000కి పైగా లైఫ్ సైన్సెస్ కంపెనీలు ఉన్నాయని, ఇందులో నోవార్టిస్, మెడ్రానిక్, బేయర్, సనోఫి, రోషే, జాన్సన్ అండ్ జాన్సన్ వంటి తదితర అంతర్జాతీయ ప్రముఖ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయన్నారు. ప్రపంచంలో తయారయ్యే వ్యాక్సినేషలో 35శాతం కేవలం తెలంగాణ నుంచే తయారు అవుతున్నాయన్నారు. 200కు పైగా ఎఫ్‌డిఎ అనుమతులున్న తయారీ యూనిట్లు కలిగిన రాష్ట్రంలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్ర స్థానంలో ఉన్నదన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లైఫ్‌సైన్సెస్, ఫార్మా రంగంలో కేవలం తయారీ యూనిట్లు మాత్రమే కాకుండా పెద్ద ఎత్తున పరిశోదన, అభివృద్ధి కేంద్రాలను కూడా అనే కంపెనీలు కలిగి ఉన్నాయన్నారు. ఫార్మాలైఫ్ సైన్సెస్‌తో పాటు ఐటి, ఐటి అనుబంధం రంగంలోనూ తెలంగాణ అద్భుతమైన ప్రగతిని సాధిస్తుందన్నారు. అమెజాన్, యాపిల్, గుగుల్, మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్ వంటి కంపెనీలు తమ రెండవ అతిపెద్ద క్యాంపస్‌లను హైదరాబాద్‌లో కలిగి ఉన్న విషయాన్ని సమావేశానికి హాజరైన ప్రముఖులను కెటిఆర్ తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆధునిక టెక్నాలజీలైనా డాటా సైన్సెస్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, మెటావర్స్ వంటి అనేక సాంకేతిక పరిజ్ఞానాలను లైఫ్‌సైన్సెస్ కంపెనీలు ఉపయుక్తంగా మార్చుకున్నాయన్నారు. హైదరాబాద్ నగరంలో ఉన్న కెమిస్ట్రీ, బయోలజీ, జెనిటిక్ ఇంజనీరింగ్ వంటి రంగాల్లో అద్భుతమైన నైపుణ్యం ఉన్న మానవ వనరులు ఉన్నాయని కెటిఆర్ తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఫార్మా లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు మందుకు రావాలని ఈ సందర్భంగా కెటిఆర్ విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
అదనపు పోలీస్ డైరెక్టర్ జనరల్ వారి కార్యాలయము ఇంటలిజెన్స్ విభాగము
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్-500 004, ఇ-మెయిల్: igpintstorests@gmail.com
Ph.No.23241295. Ext.276 ఇ-టెండరు నోటిఫికేషన్
Rc.No.203/స్టోర్స్/2022-23. తేదీ: 16.01.2023
ఈ విభాగంలో సీటింగ్ సిస్టమ్స్ సరఫరా మరియు బిగింపు కోసం టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్ https://tender.eprocurement.gov.in పై 13.01.2023 నుండి గడువు తేదీ: 07.02.2023 వరకు లభ్యంగా ఉంటుంది మరియు గడువు తేదీ: 07.02.2023గా ఉంటుంది. టెండరు ఈ కార్యాలయంలో 07.02.2023న ఉ.11.30గం.లకు తెరువబడును.
సం/-.అదనపు పోలీసు డైరెక్టర్ జనరల్ తరఫున, ఇంటిలిజెన్స్ విభాగము, TS హైదరాబాద్
DIPR.No.3181-DP/CL/Advt/1/2022-23 తేదీ:17.01.2023

వార్త


కొన్ని సందర్భాల్లో మౌనమే భయంకరమైన విమర్శ అవుతుంది.

-చార్లెస్ బక్స్‌టన్

# పెరుగుతున్న పేదరికం

ధనిక, పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అందుకోసం పేదల అభ్యున్నతికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని పాలకులు పదేపదే చెప్పుకుంటున్నా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారతదేశంలోనే కాదు ఈ పరిస్థితి ప్రపంచవ్యాప్తంగా పరిశీలించినా స్పష్టమవుతున్నది. ప్రపంచంలోని ఒక్కశాతం లక్ష్మీపుత్రుల సంపాదన మిగతా జనాభా మొత్తం సంపాదన కంటే రెండింతలు ఎక్కువని హక్కుల సంఘం ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ తన వార్షిక అసమానతల నివేదికలో తాజాగా వెల్లడించింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థికవేదిక వార్షిక సదస్సులో సోమవారం ఈ నివేదికను ఆక్స్‌ఫామ్ విడుదల చేసింది. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారని, కుబేరుల ఆదాయం అంతకంతకు పెరిగిపోతున్నదని పేద,ధనికుల మధ్యవ్యత్యాసం మరింతగా ఎక్కువ అవుతున్నదని అభిప్రాయపడింది.వస్తువులు, సేవల కోసం ధనికుడి కంటే పేదలే అధికమొత్తం పన్నులు చెల్లిస్తున్నారని ఆ నివేదికలో స్పష్టం చేసింది. భారతదేశంలో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. దేశం మొత్తం సంపదలో నలభైశాతం కంటే అధిక సంపద కేవలం ఒకశాతం జనాభా ఉన్న లక్ష్మీపుత్రుల చేతుల్లో ఉంది. భారత్‌లోని అగ్రస్థానంలో ఉన్న పదిమంది కుబేరుల సంపదపై ఐదు శాతం పన్ను, లేక వందమంది కుబేరుల సంపదపై రెండువందల శాతం పన్ను విధిస్తే లభించే మొత్తంతో దేశంలోని విద్యకు దూరమైన కోట్లాది మంది పిల్లలందరిని పాఠశాలలకు పంపవచ్చునని అభిప్రాయపడింది. అంతేకాదు దేశంలోని కుబేరుల మొత్తం సంపదపై ఒక్కసారి రెండు శాతంపన్ను విధిస్తే వచ్చే మూడేళ్లపాటు దేశంలో పౌష్టికాహార లోపం లేకుండా చేయడానికి అవసరమైన నలభైవేల కోట్లకుపైగా నిధులు సమకూరుతాయని వెల్లడించింది. భారత్‌కు సంబంధించి ప్రస్తావిస్తూ 2021–22లో వసూలు అయిన మొత్తం 14.83 లక్షల కోట్ల జిఎస్టీలో ఏకంగా 62 శాతం ఆదాయసూచీలో దిగువనున్న యాభైశాతం మంది సామాన్య పౌరుల నుంచే వచ్చిందని స్పష్టం చేసింది. మొదటి పదిస్థానాల్లో ఉన్న కుబేరుల నుంచి కేవలం మూడుశాతమేనని ఆ నివేదికలో స్పష్టం చేశారు. ఇప్పటికైనా దీనిని మార్చాలని సంపద పన్ను,వారసత్వ పన్ను, తదితరాల ద్వారా సంపన్నులు కూడా తమ ఆదాయానికి తగ్గట్టుగా పన్ను చెల్లించేలా చూడాలని సలహాఇచ్చారు. ఈ లక్ష్మీపుత్రులపై మరింత పన్నులు విధించడం ద్వారానే అసమానతలు తగ్గించి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోగలరని సూచించింది. ఇప్పుడే కాదు గతంలో కూడా ఎన్నోనివేదికలు ఈవిషయంలో స్పష్టమైన అభిప్రాయాలు వెల్లడించాయి. పేదలు,ధనికుల మధ్య పెరుగుతున్న అంతరాయం సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నది.ఇటీవల కరోనా సమయంలో పేదలుపడిన అవస్థలు అన్నీఇన్నీకావు. కరోనా ప్రభావంతో ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో పరిశ్రమలు మూతపడి ఎందరో కార్మికులు బజారునపడ్డారు.వారికి ఇప్పటికీ సరైన జీవనోపాధి లేదనే చెప్పొచ్చు. దేశంలో అర్థాకలితో అల్లాడుతున్న కోట్లాది మందికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం లాంటిపథకాలు కొంత చేయూతనిస్తున్నా వారి ఆదాయం మాత్రం పూర్తిగా తగ్గిపోవడంతో కోలుకోలేకపోతున్నారు. మరొకపక్క కొందరు సంపన్నుల ఆదాయం కరోనా సమయంలో కూడా వేలాది కోట్ల రూపాయలు పెరిగింది. దీంతో ఆర్థికఅసమానత గతంలో లేనంతగా పెరిగిపోయింది.మొత్తంమీద ఈ కరోనా సమయంలో కూడా సంపన్నుల సంపద మరింత పెరిగిపోగా,పేదల సంపాదన దారుణంగా పడిపోయింది. ఆకలితో అల్లాడిపోయే పరిస్థితులు దాపురిస్తున్నాయి.2030 నాటికి ఆకలి సమస్యను అధిగమించాలని నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరడానికి మరో ఏడేళ్ల మాత్రమే మిగిలి ఉండగా యేటా ఆకలితో అలమటించేవారి సంఖ్య తగ్గడం అటుంచి పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. 2021లో ప్రపంచవ్యాప్తంగా 82.8కోట్ల మంది ఆకలిసమస్యను ఎదుర్కొన్నారు. దీనిని తీవ్రంగా పరిగణించి ఆకలి సమస్యను ప్రపంచం నుంచి తరిమివేయాలని 2015లో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్నది. కాగా ఇప్పుడు అది పద్దెనిమిదికోట్ల మంది ఎక్కువ అయ్యారు. 2019లో కరోనా వచ్చిన తర్వాత పదిహేను కోట్లమంది అధికమయ్యారు. దీనికితోడు పౌష్టికాహార లోపంతో అనారోగ్యంపాలవుతున్న వారిసంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. దక్షిణాసియా,కొన్ని ఆఫ్రికా దేశాల్లో పేదరికం ఛాయలు అధికంగానేఉన్నాయి.1990తోపోలిస్తే ఆ దేశాల్లో జనాభా ఎంత పెరిగిందో పేదలసంఖ్య కూడా అంతేస్థాయిలో పెరిగిపోతున్నది. భారతదేశానికి సంబంధించి పేదరికంపై అలుపెరగని పోరాటం చేస్తున్నా, లక్షలాది కోట్ల రూపాయలతో వివిధపథకాలు రూపొందించి అమలు చేస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. స్వల్ప వృద్ధి సాధించడమే తప్ప పేదరికాన్ని ఆశించిన స్థాయిలో నిర్మూలించలేకపోతున్నారు. పేద కుటుంబాలకు ఆకలి బాధలు లేకుండా చేయాలనేలక్ష్యంతో ఎన్నో సబ్సిడీ పథకాలు ప్రభుత్వం నిర్వహిస్తున్నది. ప్రజాపంపిణీ వ్యవస్థ ఇందులో అతి ముఖ్యమైనది. ఎన్ని పథకాలు రూపొందించినా, మరెన్ని నిధులు వెచ్చించినా పేదరికంపై పోరాటం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదనేది వాస్తవం. ఆర్థికాభివృద్ధితోపాటు సంపద పంపిణీ, వ్యవసాయరంగంలో సంస్కరణలు, వైద్యసేవల విస్తరణ, విద్య, తదితర అంశాలపై పాలకులు దృష్టి పెట్టాలి.

స్నేహితుని సంపాదించుకోవడానికి ఏకైక మార్గం స్నేహంగా ఉండడమే.



ఎమర్సన్

మార్పు అంటే ప్రపంచానికి గిట్టదు. కాని మార్పువల్లనే అభివృద్ధికి అవకాశం కలుగుతుంది.



శామ్యూల్ బట్లర్

# అవినీతిని నియంత్రించలేమా?

**అవినీతి సమాజం, సామాజిక నైతిక నిర్మాణాన్ని దిగజార్చుతుంది. ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. దోపిడీ,ప్రాథమిక హక్కుల ఉల్లంఘనకు దారితీస్తుంది. ఇది ఉద్యోగాలను సృష్టించే ప్రైవేట్ పెట్టుబడులను అడ్డుకుంటుంది. భారతదేశం నుండి మేధోవలసకు దారితీసే ఆవిష్కరణలకు ఆటంకం కలిగిస్తుంది. అధిక పన్ను, నల్లధనానికి, పన్ను ఎగవేతకు దారితీస్తుంది. అవినీతి కారణంగా దేశం భారీ నష్టాలను భరిస్తూ ఉన్నది.అవినీతి ఉత్పత్తి వ్యయాన్ని పెంచుతుంది. దీనిని అంతిమంగా వినియోగదారుడే భరించాలి. అవినీతి రహిత దేశంగా భారతదేశం ఇంకా చాలా దూరంలో ఉంది.**

**డాక్టర్ పి. సుబ్రమణ్యాచారి**

ఆధునిక నాగరికత సామాజిక దురాచారాలలో అవినీతి ఒకటి. అవినీతి అనగా తమకు ఉన్న అధికారాన్ని ప్రైవేట్ (సొంత)లాభం కోసం దుర్వినియోగం చేయడమే. అవినీతి భారతదేశంలో ఎక్కువగా చర్చించే అంశం. ఇది మురికివాడల్లో నివసించే వ్యక్తి నుండి వ్యవస్థలోని అత్యున్నత స్థాయి వ్యక్తి వరకు ప్రతి మనిషిని స్పృశించినది.కౌటిల్య మాటల్లో చెప్పాలంటే 'నాలుక కొనలో దొరికే తేనెను రుచి చూడకుండా ఉండడం ఎలా అసాధ్యమో,అలాగే ప్రభుత్వ సహాయకుడు కనీసం రాజుగారి ఆదాయాన్ని కూడా తినకుండా ఉండడం అసాధ్యమే. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ మాటల్లో అవినీతి అనేది ప్రజాస్వామ్యంపై పౌరుని విశ్వాసాన్ని తినే కేన్సరే కాక సృజనాత్మకత, ఆవిష్కరణ ప్రవృత్తిని తగ్గిస్తుంది. దేశంలో ఎక్కువైనా, తక్కువైనా అవినీతి ప్రతిరంగంలోనూ, ప్రతిస్థాయిలోనూ ఉంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలోని వ్యక్తులు వివిధరకాల పెద్ద, చిన్న పనులను పూర్తి చేయడానికి అవినీతి పద్ధతులను, అన్యాయమైన పద్ధతులను అవలంబిస్తారు. ఎందుకంటే ఎక్కువ శ్రమలేకుండా డబ్బు సంపాదించాలని కోరుకుంటారు. అవినీతి విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుంది. ఆర్థిక అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. అసమానత, పేదరికం, సామాజిక విభజన, పర్యావరణ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది. అందుకే ఐక్యరాజ్యసమితి కొనసాగించగలిగే అభివృద్ధి 16వ లక్ష్యం అవినీతిని గణనీయంగా తగ్గించడంగా నిర్ణయించినది. ఈ అవినీతి వివిధ రూపాల్లో ఉంటుంది. సప్లయ్ వైపు అవినీతి అనేది అక్రమ చెల్లింపు లేదా అనవసర ప్రయోజనాన్ని అందించే చర్యను సూచించగా, డిమాండ్‌వైపు అవినీతి అక్రమ చెల్లింపు లేదా అనవసర ప్రయోజనం, అంగీకారం లేదా అభ్యర్థనకు సంబంధించినది. సంప్రదాయ అవినీతి ప్రభుత్వ అధికారులు, ఉన్నత లేదా తక్కువ ర్యాంకింగ్‌లో ఉన్నా, ప్రజా ప్రయోజనాలను పక్కన పెట్టి, వారి సొంత వ్యక్తిగత ఉపయోగం కోసం అనధికారికంగా లాభం పొందుతున్నప్పుడు ఏర్పడుతుంది. సాంప్రదాయిక అవినీతిలో పరస్పరం ఒక అంశం ఉంది. లంచాల అభ్యర్థన, అంగీకరించడం, రెండూ సంప్రదాయ అవినీతి రూపాలుగా పరిగణించబడతాయి. సాంప్రదాయేతర అవినీతి అనేది ఒక ప్రభుత్వ అధికారి ప్రజల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకుండా వ్యవహరించే చోట, నిర్దిష్టమైన, వ్యక్తిగత ప్రయోజనాలను సాధించడమే లక్ష్యంగా ఏర్పడే అవినీతి.భారీ,చిన్న అవినీతి రెండూ సంప్రదాయ అవినీతి ఉపవర్గాలు. భారీ అవినీతిలో ఉన్నతస్థాయి ప్రభుత్వం అధికారులు,ఎన్నికైన అధికారులు ప్రభుత్వ పని ద్వారా అందించబడే అవకాశాలను ఉపయోగించుకుంటారు. ఇది చాలా తరచుగా మౌలిక సదుపాయాలు, నిర్మాణ ప్రాజెక్టుల వంటి భారీ స్థాయి ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి లంచాలు అందించే లేదా చెల్లించిన ఫలితం. చిన్న అవినీతి కొన్నిసార్లు అధికారిక అవినీతితో సమానంగా ఉంటుంది. ఇది ప్రభుత్వ అధికారులు, ఎన్నుకోబడని అధికారుల ప్రమేయాన్ని సూచిస్తుంది. అవినీతిని పబ్లిక్ లేదా ప్రైవేట్ స్వభావం ద్వారా కూడా గుర్తించవచ్చు. చట్ట విరుద్ధ చర్యలో పాల్గొనేవారు నిర్వహించే రంగాలలో తేడా ఉంటుంది. ప్రభుత్వ అవినీతి అనేది అవినీతి చర్యకు ఒక పక్షంగా ప్రభుత్వ అధికారి ఉంటారు. అయితే ప్రైవేట్ అవినీతి అనేది ప్రైవేట్ రంగంలోని వ్యక్తులను మాత్రమే కలిగి ఉంటుంది. భారతదేశంలో అవినీతికి మితిమీరిన నిబంధనలు, సంక్లిష్టమైన పన్ను, లైసెన్సింగ్ వ్యవస్థలు, అపారదర్శక బ్యూరోక్రసీ, విచక్షణ అధికారాలు కలిగిన అనేక ప్రభుత్వవిభాగాలు, కొన్ని వస్తువులు సేవలు అందించడంపై ప్రభుత్వ నియంత్రిత సంస్థల గుత్తాధిపత్యం, పారదర్శక చట్టాలు, సరైన శిక్షలు లేకపోవడం మొదలైనవి



కారణాలు. వీటిలో రాజకీయ కారణాలుగా ఎన్నికల్లో నల్లధనాన్ని ఉపయోగించడం, రాజకీయాలను నేరపూరితం చేయడం, చట్టాన్ని ఉల్లంఘించేవారు చట్టాన్ని రూపొందించేవారుగా మారడం, రాజకీయ నాయకులు,వ్యాపారవేత్తల మధ్య అపవిత్ర బంధం ఏర్పడం లాంటివి చెప్పవచ్చు. అదే విధంగా ఆర్థిక కారణాలుగా భారతదేశంలో 80శాతం కంటే ఎక్కువ మంది శ్రామిక శక్తి అసంఘటిత రంగంలో ఉండిపన్ను, కార్మిక చట్టాల పరిధిలోకి రాకపోవడం, రెడ్ టాపిజమ్ ద్వారా సులభంగా చట్టపరమైన జవాబుదారీతనం లేని వ్యాపారాన్ని చేయడం, అధిక ఆర్థిక అసమానతలు, ఆశ్రిత పెట్టుబడి విధానం లాంటివి చెప్పవచ్చు. అవినీతి సమాజం, సామాజిక నైతిక నిర్మాణాన్ని దిగజార్చుతుంది. ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. దోపిడీ,ప్రాథమిక హక్కుల ఉల్లంఘనకు దారితీస్తుంది. ఇది ఉద్యోగాలను సృష్టించే ప్రైవేట్ పెట్టుబడులను అడ్డుకుంటుంది. భారతదేశం నుండి మేధోవలసకు దారితీసే ఆవిష్కరణలకు ఆటంకం కలిగిస్తుంది. అధిక పన్ను, నల్లధనానికి, పన్ను ఎగవేతకు దారితీస్తుంది. అవినీతి కారణంగా దేశం భారీ నష్టాలను భరిస్తూ ఉన్నది.అవినీతి ఉత్పత్తి వ్యయాన్ని పెంచుతుంది. దీనిని అంతిమంగా వినియోగదారుడే భరించాలి. అవినీతి రహిత దేశంగా భారతదేశం ఇంకా చాలా దూరంలో ఉంది. బ్రిటిష్ సామ్రాజ్య హయాంలో కూడా భారతదేశం అవినీతితో నిండిపోయింది. రాజకీయ పార్టీలు అవినీతికి పేరు గాంచాయి. భారతదేశంలో ఎవరైనా రాజకీయాల్లోకి ప్రవేశించవచ్చు. రాజకీయ పార్టీని స్థాపించవచ్చు.ఒక వ్యక్తివిద్యార్హతలు, వ్యవస్థ ప్రమాణలలో భాగంకాదు. భారత రాజకీయ వ్యవస్థపై అంతగా అవగాహన లేని వారు మంత్రులు అవ్వొచ్చు. నేరానికి పాల్పడిన వారు కూడా ఉన్నారు. ఇలాంటి వ్యక్తులు ప్రభుత్వాధినేతలుగా ఉన్నప్పుడు అవినీతి తప్పదు. సుశిక్షితులైన వ్యక్తి నిస్సందేహంగా దేశాన్ని ఇతరుల కన్నా సమర్థవంతంగా నడిపించగలదు. 2005లో ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ నిర్వహించిన పరిశోధన ప్రకారం 62 శాతం మంది భారతీయులు తమ జీవితంలో ఏదో ఒక సమయంలో ప్రభుత్వ అధికారికి లంచం చెల్లించారు. 2008లో వచ్చిన మరొక నివేదిక ప్రకారం దాదాపు సగం మంది భారతీయులు ప్రభుత్వ సంస్థల నుండి సేవలను పొందడానికి లంచాలు చెల్లించడం లేదా పరిచయాలను ఉపయోగించడం వంటి అనుభవాన్ని కలిగి ఉన్నారని కనుగొన్నారు. అయినప్పటికీ 2018లో కరప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్ ప్రకారం 180 దేశాలలో దేశానికి 78వ ర్యాంక్ ఇచ్చింది. ఇది అవినీతి పట్ల ప్రజల అవగాహనలో స్థిరమైన క్షీణతను సూచిస్తుంది. 2021లో వారి కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్ దేశాన్ని180లో 85వ స్థానంలో ఉంచింది. వివిధ దర్యాప్తు సంస్థలచే అవినీతికి పాల్పడినట్లు అభియోగాలు మోపబడిన మొత్తం వ్యక్తులలో గత 15 సంవత్సరాలలో 31 శాతం మాత్రమే కోర్టు నుండి శిక్షను పొందారు. 69 శాతం మందిని కోర్టులు నిర్దోషులుగా విడుదల చేశాయి. 2021లో అత్యధికంగా 773 అవినీతి కేసులు నమోదవుతున్న రాష్ట్రంగా మహారాష్ట్ర ఉంది. దీని తర్వాత రాజస్థాన్‌లో 501 అవినీతి కేసులు నమోదయ్యాయి. దేశంలోని అత్యంత అవినీతి నగరాల జాబితాలో భారత ఐటి రాజధాని బెంగళూరు అగ్రస్థానంలో ఉంది. మొత్తం 14,582 లంచాల నివేదికలలో 1,102 లక్షల లంచాలతో 3,994కేసులు ఒక్క బెంగళూరులోనే ఉన్నాయి. ఎసిబి 2022లో రికార్డుస్థాయిలో 708 కేసులలో ప్రాసిక్యూషన్ అనుమతులు పొందింది. 2021లో 518 కేసులు, 2020లో 264 కేసుల్లో ప్రాసిక్యూషన్ అనుమతులు వచ్చాయి. విద్యావంతులు ఉన్న సమాజంలో అవినీతి తక్కువ. భారత దేశాన్ని అవినీతి నుండి విముక్తి చేయాలి. లేకుంటే మనదేశం అభివృద్ధి చెందదు. అవినీతి కార్యకలాపాలలో నిమగ్నమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి. అవినీతిని అరికట్టడానికి వివిధ పరిశ్రమలలో అవినీతిపరులను బహిర్గతం చేయడానికి మీడియా, ప్రభుత్వం కలిసి స్టింగ్ ఆపరేషన్లు నిర్వహించాలి. అవినీతిని తగ్గించడంలో సాంకేతికత కూడా తోడ్పడుతుంది. అవినీతి ఎంత లోతుగా ఉన్నప్పటికీ రాజకీయ సంకల్పం, ప్రజాజ్ఞానంతో విజయవంతంగా నిర్మూలించవచ్చు. ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కఠిన చట్టాన్ని తీసుకురావాలి. ●

# నానాటికి కుదేలవుతున్న పారిశ్రామిక రంగం

**మోటె చిరంజీవి**

రోజురోజుకు దేశంలో పారిశ్రామిక రంగం కుంటుపడుతుంటే, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఎవరు ఊహించనంతగా అభివృద్ధిపథంలో దూసుకెళ్తుంది. గడిచిన ఎనిమిదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో 3.30లక్షల కోట్ల పెట్టుబడులు వస్తే, కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పనితీరువల్ల, ప్రధానమంత్రి మోడీ హయాంలో దేశంలో ఏడు లక్షల 84వేల 841 రిజిస్టర్డ్ కంపెనీలు మూతపడినట్లు గణాంకాలు చెబుతున్నాయి. అంటే రోజుకు సగటున 270కంపెనీలకు తాళాలు పడుతున్నాయి. ఈ సమాచారాన్ని కేంద్రప్రభుత్వంలో భాగమైన పెట్టుబడులు ప్రభుత్వ ఆస్తుల నిర్వహణశాఖ నివేదిక బయటపెట్టింది. తెలంగాణకు భారీగా పెట్టుబడులు తీసుకురావడంలో ప్రభుత్వ విప్లవాత్మక విధానాలు, పారదర్శక పాలనతోపాటు ముఖ్యమంత్రి ఆలోచనలకు, అనుకూలంగా కార్యరూపం దాల్చిన టిఎస్ఐపాస్, ఐటి, ఐటిఅనుబంధ రంగాలకు చెందినవి రాష్ట్రానికి భారీ పెట్టుబడులను తీసుకువచ్చాయి. ఇవేకాకుండా మైనింగ్, రియల్ ఎస్టేట్, లాజిస్టిక్స్, ఆతిథ్యరంగాల్లో మరిన్ని పెట్టుబడులు వచ్చాయి. మరికొన్ని పెట్టుబడులు పారిశ్రామిక కంపెనీలు రాష్ట్రానికి రానున్నాయి. కరోనా సంక్షోభం నుండి బయటపడి రెండేళ్లు అవుతున్నా దేశంలో పారిశ్రామిక రంగం మాత్రం పుంజుకోవడం లేదు. 2021 అక్టోబర్‌తో పోలిస్తే 2022 అక్టోబరులో పారిశ్రామిక ఉత్పత్తి సూచి మైనస్ నాలుగు శాతంలోకి పడిపోయింది. 2011 నుండి 2020 గడచిన పదేళ్లలో ఐఐటి సూచిక ప్రకారం వార్షిక పెరుగుదల సగటున 3.2శాతం ఉంది. ఇది గత సంవత్సరాలతో పోల్చితే చాలాతక్కువ. ఇటీవలకాలంలో పారిశ్రామిక వృద్ధిరేటు చాలా కుంటుపడింది. దీనికి కారణం కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలు అని ఆర్థిక రంగ నిపుణుల అభిప్రాయం. ఒకపక్క దేశంలో పారిశ్రామిక రంగం కుదేలవుతుంటే రాష్ట్రంలో మాత్రం రాష్ట్రం ఏర్పడే నాటికి నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల పరిశ్రమల్లో స్థాపిత సామర్థ్యంలో 20శాతం మాత్రమే ఉత్పత్తులు జరిగేవి. నేడు 24గంటల విద్యుత్‌తో పుష్కలమైన కరెంటు ఉండడంతో మూడు షిఫ్టుల్లో పనులు



జరిగి వందశాతం ఉత్పత్తులు జరుగుతున్నాయి.కొత్త పరిశ్రమలు రావడమే కాకుండా పారిశ్రామిక రంగానికి కొత్త వెలుగులు తెచ్చి ఇతర దేశాలకు గడువులోగా ఎగుమతులు చేస్తూ, కార్మికులకు చేతినిండా పని దొరకడమే కాకుండా నిరుద్యోగులకు బాసటగా నిలుస్తున్నాయి. అంతేకాకుండా 3.30 లక్షలకోట్ల పెట్టుబడులతో పాటు 22.50లక్షల మందికి ప్రత్యక్షంగా ఉపాధినిస్తున్న అతి పెద్ద రాష్ట్రం కూడా తెలంగాణ రాష్ట్రమే. దేశంలో పారిశ్రామిక మందగమనానికి ఆదాయ పంపిణీలో పెరుగుతున్న అసమానత, చిన్న,మధ్యతరగతి తయారీ సంస్థల నిర్వీర్యం, ఎగుమతులు క్షీణించి, దిగుమతులు పెరగడం, పేద మధ్యతరగతి ప్రజల్లో కొనుగోలు శక్తి రోజురోజుకు క్షీణించడం ముఖ్యకారణం. కేంద్రం ఎక్కువగా దిగుమతులపై ఆధారపడుతుండడం వల్ల నిర్మాణ, ఉత్పత్తి, సేవా రంగాలు మందగించడం వల్ల ఎంతో మంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. 2020 మార్చి నాటికి కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగాల సంఖ్య సుమారు 40 లక్షలు ఉంటే అందులో ఎనిమిది లక్షల ఉద్యోగాలు ఖాళీలే. అంటే ప్రతి వెయ్యిమంది జనాభాకు 16 మంది మాత్రమే ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్రం ఎనిమిదేళ్లలో 16 కోట్ల ఉద్యోగాలకు బదులుగా 6.9 లక్షల ఖాళీలు మాత్రమే భర్తీ చేసింది. కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఒక లక్ష 32వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీచేయడమే కాకుండా 91,142 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారు. వీటిలో 80,039 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుతల వారీగా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే 61,804 పోస్టులకు ఆర్థికశాఖ అనుమతి ఇచ్చింది. వీటితోపాటు ప్రైవేట్ రంగంలో 22.50లక్షల ఉద్యోగాలు కల్పించి యువతకు చేయూతగా నిలిచింది.2016లో నోట్లరద్దు కూడా పారిశ్రామికరంగం బలహీనపడటానికి కారణం.నోట్లరద్దుతో చిన్న,మధ్యతరగతి వ్యాపారులు నష్టపోయారు.జిఎస్టీ కూడా నష్టపరిచింది. దేశంలో పారిశ్రామిక అభివృద్ధి కోసం మేకింగ్ ఇండియా అంటూ అట్టహాసంగా ప్రకటించిన కేంద్రం తన లక్ష్యాలను మాత్రం చేరుకోలేకపోయింది. కేంద్రంలోని ప్రభుత్వాన్ని నడిపించడానికి లక్షలకోట్ల రూపాయల విలువైన జాతిసంపదను కేంద్రప్రభుత్వం అమ్మేస్తూ, దేశాన్ని పేదరికంలోకి నెడుతున్నారని విశ్లేషకులు అంటున్నారు. ●

# ఎల్ఐసిని ప్రైవేట్‌పరం చేయడం అనుచితం!

**సి.హెచ్.ప్రతాప్**

నిన్నటితరం నేతలైన జవహర్‌లాల్‌నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రి, ఇందిరాగాంధీ, పివి నరసింహారావు వంటి వారు తమ పరిపాలనలో దేశంలో వందల సంఖ్యలో ప్రభుత్వ రంగ సంస్థలు నెలకొల్పి, జాతి అభివృద్ధిలో తమవంతు కృషి చేసి దేశోన్నతికి బాటలు వేశారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగానే ఆ సంస్థలు ఇప్పుడు దేశాన్ని పోషిస్తున్నాయి. అప్పట్లో దేశాభివృద్ధి కోసం 17కీలకరంగాలు ప్రభుత్వ నియంత్రణలోనే ఉండాలని నాటి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆ నిర్ణయంలో భాగంగానే దేశ వ్యాప్తంగా ఉన్న వందలాది ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలన్నింటిని కలిపేసి, కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రభుత్వరంగంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పేరుతో జీవిత బీమా సంస్థను ఏర్పాటు చేశారు. అప్పటి రోజులలో రాజ్యమేలుతున్న ప్రైవేట్‌ఇన్సూరెన్స్ కంపెనీలు తమదైన శైలిలో ప్రజాసేవను పక్కన పెట్టి, ధనార్జన, లాభాలను ఆర్జించడమే ధ్యేయంగా పనిచేస్తున్నందున, ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రభుత్వ రంగంలోనే ఒక జీవిత బీమాకంపెనీ ఉండాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్ఐసి ఈ పేరు తెలియని భారతీయులు ఉండరేమో? లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనే పేరు భారతీయులకు ఎంత సెంటిమెంటో మాటల్లో చెప్పలేం. మన సంపాదన పదో,పరకోకావచ్చు. కానీ సంపాదించే ప్రతీ రూపాయి కొంతమేర పొదుపు చేసుకునేందుకు మన భద్రత కోసం మన బీమా కోసం ఎల్ఐసి కట్టేవాళ్లు కోట్లాది మంది ఉన్నారు మనదేశంలో. దేశంలోని సామాన్యులకు సామాజిక భద్రత, జీవిత బీమాను అందిస్తూనే దేశ ఆర్థిక వ్యవస్థకు, అభివృద్ధి ప్రాజెక్టులకు క్రమం తప్పకుండా పెట్టుబడులను అందిస్తున్న బంగారు బాతు ఎల్ఐసి అని చెప్పుకోవచ్చు. అయితే ఆనాటి పాలకుల స్ఫూర్తికి విరుద్ధంగా, ప్రభుత్వరంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే నూతన నయా ఉదార విధానానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మంచి లాభాల బాటలో నడుస్తున్న ఎన్నో ప్రభుత్వరంగ సంస్థలలో ప్రభుత్వ వాటాలను చౌకగా అమ్మే ప్రక్రియ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ముఖ్య అజెండాగా మారింది. ఇందులో భాగంగా లక్షల కోట్ల విలువైన సంపదతో ప్రపంచంలోనే మూడో అతి గొప్పసంస్థగా వెలుగు వెలుగుతున్న ఎల్ఐసిలో 3.5 శాతం పబ్లిక్ వాటాగా కేంద్రప్రభుత్వం తొలుత విక్రయించింది. ఎల్ఐసిలో ప్రైవేట్ పెట్టుబడులు ప్రజల సంక్షేమానికి ప్రజల ఆకాంక్షలకు విఘాతమని ఎందరో ఆర్థికవేత్తలు, సామాజిక శాస్త్రవేత్తలు మొత్తుకున్నా కేంద్ర ప్రభుత్వం వినలేదు. ఎల్ఐసి వంటి ప్రభుత్వరంగ బంగారు బాతును ఒక్కసారిగా అమ్మేయకుండా



దశలవారీగా అమ్మేందుకు నిర్ణయం చేస్తున్నది. షేర్లు విక్రయించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీనిద్వారా సుమారు లక్ష కోట్లు వస్తాయని కేంద్రప్రభుత్వం అంచనా వేస్తోంది. పైగా ఇందుకో 20 శాతంవరకు విదేశీపెట్టుబడిదారులు కొనేందుకు కూడా అనుమతివ్వబోతోంది. ఇదేజరిగితే ఇకపై ఎల్.ఐ.సి విధి విధానాలు కార్పొరేట్ సంస్థల కనుసన్నలలో సాగుతాయన్నది నిర్వివాదాంశం. మీ సంక్షేమం మా బాధ్యత అనే నినాదంతో 65 సంవత్సరాలుగా జీవిత బీమాసంస్థ దేశ ప్రజలలో మమేకమైపోయింది. దేశంలో ప్రస్తుతం 25కోట్ల మంది పాలసీదారుల విశ్వాసంతో, వారి పెట్టుబడులతో దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తోంది ఎల్ఐసి.ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు కుప్పలుతెప్పలుగా వస్తున్నా దేశంలోని మూడింట రెండొంతుల మంది పాలసీదారులు ఇప్పటికీ ఎల్ఐసితోనే ఉన్నారంటే అతిశయోక్తికాదు. నమ్మకంతో పాలసీలు తీసుకుంటున్న ప్రజల నమ్మకాన్ని పెంచుకునే విధంగా వారి పెట్టుబడులను సురక్షితంగా వృద్ధిచేస్తూ లాభాలను పంచుతోంది. తనకువచ్చే లాభాల్లో 95 శాతాన్ని పాలసీదారులకు, ఐదు శాతాన్ని యజమాని అయిన కేంద్ర ప్రభుత్వానికి ప్రతిసంవత్సరం చెల్లిస్తున్నది.వందలప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఎల్ఐసి పెట్టుబడి పెట్టింది.ముఖ్యంగా కీలకమైన ప్రభుత్వరంగ సంస్థల్లో, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దగ్గర ఎల్ఐసి పెట్టుబడులున్నాయి. ఎక్కడి నుంచి వస్తున్న ఆదాయాన్ని అక్కడే అన్నట్లుగా ఆయా రాష్ట్రాల అభివృద్ధికి రుణాల రూపంలో ఎల్ఐసి ఇస్తోంది. ప్రభుత్వరంగంలో ఎల్ఐసి పెట్టుబడులు ప్రతి సంవత్సరం కొంతశాతం పెరుగుతున్నది అన్నది తాజా గణాంకాలు అందిస్తున్న అంశం. ఇప్పటికీ అనేక మౌలిక రంగాల్లో మన పొరుగునే ఉన్న బంగ్లాదేశ్ కంటే వెనుకబడి ఉన్న భారత్‌లో దేశాభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వరంగాన్ని తెగ నరకడం సమంజసమేనా అన్నది ఇప్పుడు భారతీయులను వేధిస్తున్నప్రశ్న. ఎల్ఐసి ద్వారా లక్ష కోట్లు సంపాదించి మూడింట రెండు వంతుల టార్గెట్ అయినా సాధించాలని కేంద్రప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకుంది. ఆ దిశగా ఇప్పుడు వడివడిగా అడుగులు పడుతున్నాయి. భారత జీవిత బీమాసంస్థ అధికారులు,ఉద్యోగులు, ఏజెంట్లు దేశవ్యాప్తంగా ఉద్యమ బాట పట్టనున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 12 లక్షల మంది ఈ మూడు కేటగిరిల సిబ్బంది చేపట్టనున్న ఉద్యమానికి హైదరాబాద్ వేదిక కానుంది. దీనికి వ్యతిరేకంగా ఎల్ఐసి అధికారులు, ఉద్యోగులు, ఏజెంట్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ దిశగా దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నారు. అందులో భాగంగానే ఈ నెల 29న హైదరాబాద్‌లో నిర్వహించనున్న దేశ వ్యాప్త ప్రతినిధుల సమావేశంలో ఎల్ఐసి ఉద్యమ కార్యాచరణను ప్రకటించనున్నారు.అయితే జీవితబీమా అన్నది లాభాపేక్ష లేకుండా కేవలం ప్రజాహితం, సమాజ శ్రేయస్సు దృష్ట్యా బీమా కంపెనీలు ఇవ్వాల్సిఉంది. ఆ బాధ్యతను ఎల్ఐసి అతి సమర్థవంతంగా నిర్వర్తిస్తున్న నేపథ్యంలో ఎల్ఐసి సంస్థ ప్రైవేటీకరణను ఆపాలని అశేష ప్రజానీకం కోరుతున్నారు. ●

# ప్రజావాక్కు

## పాల కేంద్రాల్లో తనిఖీలు చేపట్టాలి

**పాలను** ఎక్కువ కాలం నిలువ ఉంచేందుకు శవాలకు ఉపయోగించేఫార్మాల్డిహైడ్‌ను అందులోవాడుతున్నట్టు ఇటీవలే ఆహార భద్రత అధికారులు గుర్తించడం యథేచ్ఛగా జరుగుతున్న పాల దందాకునిదర్శనం.యాదాద్రిజిల్లా కొండమడుగులో అధికారుల తనిఖీల్లో బండారం బయటపడింది. ఇలాంటి కల్తీ ఘటనలు గతంలో వెలుగుచూశాయి.ఈ జిల్లాలోని పల్లెలనుంచి పట్నానికి అత్యధిక పాల సరఫరా జరుగుతుంది. ఇలా జరగడం ప్రజల ఆరోగ్యం, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుంది. రాష్ట్రంలోని ప్రతి పాలసేకరణ, శుద్ధికేంద్రాల్లో ఫుడ్‌సేఫ్టీ అధికారులు ఆకస్మికతనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలి. వాటి అనుమతులు రద్దుచేసి భారీగా జరిమానా విధించాలి. నెలలో కనీసం రెండు సార్లు చేపట్టాలి. ఒక చోట నుంచి మరోచోటికి పాలు సరఫరా చేసే వాహనాలను దారుల్లో పోలీసులు, విజిలెన్స్ అధికారులు తనిఖీ నిర్వహించాలి. ప్రజలు నేరుగా పాడి రైతుల నుంచి పాలు సమకూర్చుకొని ఆరోగ్యం కాపాడుకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

## కేంద్ర సంస్థలు దర్యాప్తు జరపాలి!

**రాష్ట్రమంత్రులు** పలువురు, వారి కుటుంబ సభ్యులు అక్రమంగా వందల ఎకరాల భూముల కొనుగోలుచేస్తున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. అసలు వారికి అంత ధనం ఎలా సమకూరింది? చట్టవిరుద్ధంగా భూ పరిమితిని మించి భూములు కొనుగోలు చేయడంపై కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఆదాయ పన్నుశాఖ పూర్తిస్థాయి విచారణ జరపాలి. ఇలాంటి చట్టవ్యతిరేక లావాదేవీలు అధికార దుర్వినియోగంగానే భావించాలి. రాష్ట్రగవర్నర్ ఇవేమీ తనకు పట్టనట్లు చోద్యం చూడటం విచిత్రంగాఉంది. ఇలాంటి అక్రమలావాదేవీలపై అన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## పదోన్నతులు, బదలీల పట్ల హర్షం

**రాష్ట్రవ్యాప్తంగా** అన్ని మేనేజ్‌మెంట్‌లలో టీచర్లకు త్వరలోనే బదలీలు, పదోన్నతులు నిర్వహిస్తామని సంక్రాంతి పండగ కానుకగా విద్యాశాఖ మంత్రి ప్రకటించడం అభినందనీయం. ఏళ్ల నిరీక్షణ ఫలించింది. తక్షణమే విధి విధానాలు ప్రకటించి షెడ్యూల్‌ని విడుదలచేయాలి. బదలీలు, పదోన్నతుల గురించి ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులు ఈసారి అయిన నిరాశానిస్పృహలకులోనుకాకుండా,సంక్రాంతి కానుకగా ప్రకటించిన బదలీలు, పదోన్నతులను వెంటనే అమలు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## వైకాపాలో భయాందోళనలు!

**జనసేన** అధినేత పవన్‌కళ్యాణ్ ప్రతిపక్షనేత చంద్రబాబుతో సమావేశమైన నాటినుంచి వైకాపా మంత్రులు దూషణల పర్వం ప్రారంభించారు. వారి ప్రేలాపనలు చూస్తుంటే వారు పూర్తిగా నిరాశనిస్పృహలకు లోనయినట్లు సామాన్యుడికి సైతం అవగతమవుతుంది. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలు చేసు కోవచ్చు.కానీ వైకాపామంత్రులు సభ్యత, సంస్కారం మరిచి వ్యక్తిగతదూషణలకు దిగడంసరికాదు.అదివారికే నష్టం కలిగిస్తుంది. అధినేత మెప్పుకోసం అనుచిత వ్యాఖ్యలు చేస్తే భవిష్యత్తు పరిణామాలు ఎలా ఉంటాయో ఒకసారి ఈ మంత్రులు సమీక్షించుకోవాలి.మరోవైపు పవన్‌తో కలిసి ఎన్నికల బరిలోకి దిగుతామంటున్న బిజెపి నేతలు పవన్‌కళ్యాణ్‌పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై స్పందించకపోవడం ఆశ్చర్యంగా ఉంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## న్యాయం జరిగేనా?

**దేశంలో** హింసావాదం పెచ్చుమీరిపోతోంది. దానితో సమాజంలో భయం, వణుకు పుట్టుకొస్తున్నాయి. బతుకులకు భద్రత కరవైపోయింది.ఎప్పుడు ఎటువంటి పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందో తెలియకుండాపోతోంది. ఒక మహిళను కారుతో ఢీకొట్టి హతమార్చి కొన్ని మీటర్ల దూరం ఈడ్చుకుపోవడం, ఒక పోలీసు అధికారిని కారుతో ఢీకొట్టి ఈడ్చుకుంటూపోయి హతమార్చడం, వేరొకరిని కారు బానెట్‌కు కట్టేసి భయభ్రాంతుల్ని చేయడం,భయంకరంగా హత్యలుచేసి ఆమృతదేహాలను ముక్కలుముక్కలుగా చేసి వివిధ చోట్లలో విసిరివేస్తూ పైశాచికంగా వ్యవహరిస్తుండడం, నేరంచేయడానికికాని, శిక్షలు అనుభవించడానికి నెరవకపోవడం ఆందోళనకలిగిస్తుంది.క్రూరమైన నేరాలు చేసే నేరగాళ్లకు నిజంగా శిక్షలు పడతాయా? బాధితులకు న్యాయం జరుగుతుందా?

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

## పెరుగుతున్న కాలుష్యనగరాలు

**ప్రపంచవ్యాప్తంగా** అత్యంత కాలుష్యనగరాలుగా పేరుపడిన మొదటి వంద నగరాలలో ఢిల్లీ, పూణె, అహ్మదాబాద్, హైదరాబాద్‌తోసహా అయిదు నగరాలుస్థానం సంపాదించుకొని బోలెడంత అప్రతిష్ఠ మూటగట్టుకున్నాయి. ఒకప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళలాడుతుండే గ్రామాలకు నేడు పరిశ్రమలే ప్రధాన కాలుష్య కారకాలుగా మారాయి. ఏళ్ల తరబడిగా పరిశ్రమలువెదజల్లే వాయు,రసాయనికకాలుష్యంతో ప్రజలకు అంతుచిక్కనివ్యాధులు పుట్టుకొస్తున్నాయి. అభివృద్ధి అనే ముసుగులో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం దీనికి తోడవుతున్నది.

-కె.శంకరయ్య, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కరోనా బాధితులు 67 కోట్లకుపైనే
## 67.32 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా,జనవరి 17:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కొత్తకొత్త వేరియంట్లు, ఉపవేరియంట్లతో ప్రజలను కలవరపెడుతున్నాయి. ఆసియాలో అతిపెద్ద దేశంగా ఉన్న చైనాలో నిత్యం పెరుగుతున్న వైరస్ మరణాలు మరోపక్క మరింత అందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మంగళవారం నాటికి మొత్తం 67.17 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.32 లక్షలమందిచనిపోయారు. మరో 45,491 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 64.31 కోట్లకుపైగా ఉంటే మరో 2.19 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.40 కోట్లమంది వైరస్‌తో బాధపడుతుంటే వారిలో 19.95 లక్షలమంది చనిపోయారు. మరో 7235 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.92 కోట్లకుపైగా నమోదుకాగా మరో 28.06 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మ ఒత్తం 12.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.88 లక్షలమందిచినపోయారు. మరో 9637 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.73 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.13 లక్షలమంది ఇప్పటికీవైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.11 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.22 లక్షలమందిచనిపోయారు. మరో 17,335 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.56 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.75 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.44 లక్షలమందిచనిపోయారు. మరో 10,313 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.53 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2.58 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.49 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.

# ౬౦యేళ్ల తర్వాత తగ్గిన చైనా జనాభా

**బీజింగ్, జనవరి 17:** చైనా జనాభాలో 2022లో క్షీణత నమోదైంది. 2021తో పోలిస్తే గత యేడాది జనాభా 8,50,000 తగ్గింది. ఇటీవలి సంవత్సరాల్లో చైనా ఇలా జనాభాలో తగ్గుదలను ప్రకటించడం ఇదే తొలిసారి. వృద్ధాప్యంలో ఉన్నవారి సంఖ్య పెరగడం, జననాల రేటు తగ్గుతున్న



నేపథ్యంలో తాజా గణాంకాలు అక్కడి ప్రభుత్వాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ మేరకు ఆ దేశ జాతీయ గణాంకాల బ్యూరో మంగళవారం వివరాలను వెల్లడించింది. జనాభాను గణించేటప్పుడు హాంకాంగ్, మకావూ ప్రజలను చైనా పరిగణనలోకి తీసుకోదు. అలాగే విదేశీయులను కూడా లెక్కించదు. కేవలం చైనా ప్రధాన భూభాగంగా పరిగణించే ప్రాంతంలోని 141. 75 కోట్ల జనాభా ఉన్నట్లు ప్రకటించింది. క్రితం యేడాది 95.6 లక్షల జననాలు, 1.04 కోట్ల మరణాలు సంభవించినట్లు తెలిపింది. ఒకే బిడ్డకు జన్మనివ్వాలన్న పాత విధానం, వారసత్వ కొనసాగింపు కోసం మగబిడ్డను మాత్రమే కనాలన్న ఆచారం వల్ల పురుష జనాభా ఇంకా మహిళల కంటే అధికంగా ఉన్నట్లు పేర్కొంది. 2016లో చైనా అధికారకంగా ఒకే బిడ్డ విధానానికి స్వస్తి పలికింది. ఇద్దరు, కావాలనుకుంటే ము గ్గురికి కూడా జన్మ నివ్వాలని ప్రోత్స హిస్తోంది. అయిన ప్పటికీ, ఇది పెద్దగా ఫలితాలివ్వడం లేదు. పోషణ భారంగా మారడంతో చైనా ప్రజలు ఇంకా వన్ చైల్డ్ పాలసీ వైపే మొగ్గు చూపు తు న్నారు. ఈ కారణం గానే గత కొన్నేళ్లుగా జనాభా వృద్ధిరేటులో భారీ క్షీణత నమోద వుతూ వస్తోంది. ప్రపం చంలో అత్య ధిక జనాభా కలిగిన దేశంగా చైనా సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోంది. త్వరలోనే భారత్ ఆ స్థానానికి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. చైనా చివరి సారి 1950 దశకం చివర్లో జనాభాలో క్షీణతను ప్రకటించింది. అప్పటి చైనా అధినేత మావో జెడాంగ్ ప్రతిపాదించిన సామూహిక సాగు, పారిశ్రామికీకరణ విధానాలు విఫలమై పెద్ద కరవు ఏర్పడింది. దీంతో కోట్లాది మంది ఆకలితో మరణించారు. 16 నుంచి 59యేళ్ల మధ్య పనిచేసే వయసు గత చైనీయుల జనాభా 87.55 కోట్లుగా ఉన్నట్లు బ్యూరో తెలిపింది. ఇది మొత్తం జనాభాలో 62శాతానికి సమానం. అయితే 65యేళ్ల అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారు మొత్తం 20.97 కోట్లుగా ఉన్నట్లు పేర్కొంది. వీరి వాటా మొత్తం జనాభాలో 14.9 శాతం. అయితే పట్టణ జనాభా కూడా పెరుగుతున్నట్లు బ్యూరో తెలిపింది. 2022లో శాశ్వతంగా పట్టణాల్లో నివసిస్తున్న వారి సంఖ్య 64.6 లక్షలు పెరిగి 92.07 కోట్లకు చేరింది. ఇది మొత్తం జనాభాలో 65.22 శాతం. అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల జనాభా 73.1 లక్షలు తగ్గింది. జనాభా పెరుగుదలపై కొవిడ్-19 ప్రభావం ఎలా ఉందనే అంశంపై మాత్రం చైనా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. చైనా ప్రభుత్వ అధికారిక లెక్కల కంటే కొవిడ్ మరణాలు ఎక్కువ సంఖ్యలో ఉంటాయనే విమర్శలు వస్తున్న విషయం విదితమే.



# వ్యవస్థలపై బిజెపి, ఆరెస్సెస్‌ల ఒత్తిడి

### ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ

**హోషియార్‌పూర్(పంజాబ్), జనవరి 17:** దేశంలోని సంస్థలన్నింటినీ బిజెపి,ఆర్ఎస్ఎస్‌లు తమ గుప్పెట్లో పెట్టుకోవాలనిచూస్తున్నాయని ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థపైనా ఒత్తిడిని పెంచుతున్నాయని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. తన మెడపై కత్తి ఉంచినా తాను ఎప్పటికీ ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని సందర్శించబోనని రాహుల్‌పేర్కొన్నారు. బిజెపి ఎంపి వరుణ్‌గాంధీచేసిన వ్యాఖ్యలపై ఆయన మాట్లాడుతూ మా సిద్ధాంతాలు ఎప్పటికీ ఒక్కటిగా ఉండవన్నారు. ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి ఎప్పటికీ వెళ్లనని, నాకంఠం కోసినాసరే నేను వెళ్లేదిలేదన్నారు. నా కుటుంబానికి ఒక సిద్ధాంతం ఉందని, ఒక ఆలోచనా వ్యవస్థ ఉందని ఆయన మీడియాతోమాట్లాడుతూ చెప్పారు. భారత్‌జోడోయాత్రలోభాగంగా రాహుల్ హోషియార్‌పూర్‌లో విలేకరులతోమాట్లాడారు. ఆతనితో మాట్లాడ తాను, కలుసుకుంటాను, ఆలింగనంచేసుకుంటా కానీ ఆ సిద్ధాంతాలను మాత్రం ఆమోదించబోనని అది ఎంత మాత్రం సాధ్యమపడదని రాహుల్ అన్నారు. ప్రభుత్వ పరిధిలోని సంస్థలను నియంత్రించడం, శాసించేస్థాయికి ఆర్ఎస్ఎస్, బిజెపిలు వెళుతున్నాయని ఆందోళనకరమని ఆయన అననఅనరు. అన్ని సంస్థలపైనే ఈ రెండింటి ఒత్తిడి భారీగా ఉందని, పత్రికాస్వేచ్ఛపై ఒత్తిడి ఉందని, అధికార యంత్రాంగంపైనా ఉందని, ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థపైనా ఒత్తిడి తీసుకువస్తోందని అన్నారు. మాపోరాటం రెండురాజకీయపార్టీలమధ్య జరుగుతున్న పోరాటం కాదని ప్రతిపక్షంపైనా జరుపుతున్న దాడులు, రాజ్యాంగపరిధిలోని సంస్థలపై పెరుగుతున్న ఒత్తిళ్లు వంటి వాటిపైనే తమ పోరాటమని వీటిలో ఒకటి ఎలక్ట్రానిక్ ఓటింగ్‌మెషిన్లని అన్నారు. ఇవిఎంలద్వారా సహజసిద్ధమైన ప్రజాస్వామ్య విధానాన్ని మనం మిస్ అవుతున్నామన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుతల,ఆర్థిక అస్థిరత వంటివి బిజెపికి ఈసారి గుణపాఠం చెపుతాయన్నారు. వరుణగాంధీ బిజెపి వ్యక్తి అని ఆయన పాదయాత్రలో పాల్గొంటే పార్టీ అభ్యంతరాలు తెలుపుతుందని ఆయన అన్నారు. పంజాబ్‌లో కొనసాగుతున్న పాదయాత్రలో రాహుల్ అధికార ఆమ్ ఆద్మీపార్టీపైనా విమర్శలు గుప్పించారు. ఇక్కడిపాలన స్థానికంగా జరగడంలేదని ఢిల్లీనుంచి పాలన కొనసాగుతోందని అన్నారు. ఢిల్లీనుంచి పాలన కొనసాగితే పంజాబ్‌ప్రజలు ఎంతమాత్రం ఆమోదించదరని ఆయన గుర్తుచేసారు. రిమోట్‌కంట్రోల్ ప్రభుత్వంగా సిఎం నడపకూడదని సిఎంతోపాటుగానే ఇపుడు ఢిల్లీకనుసన్నల్లో కొనసాగుతున్నారన్నారు. 1984 సిక్కు దాడులపట్ల రాహుల్‌క్షమాపణలుచెప్పాలని శిరోమణి అకాలిదళ్ డిమాండ్‌చేస్తోన్న అంశంపై మాట్లాడుతూ ఇప్పటికే మాజీ ప్రధాని ఇదేవిషయమై స్పష్టత ఇచ్చారని, ఆయనతోపాటే తాను కూడా స్పష్టంగా ఉన్నట్లు తెలిపారు. కన్యాకుమారినుంచి కాశ్మీర్‌వరకూ నిర్వహిస్తున్న భారత్‌జోడోయాత్ర ఈనెల 30వ తేదీ శ్రీనగర్‌లో ముగుస్తుంది. ఇప్పటివరకూ తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మహార్ట్రాష్ట, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హార్యానా రాష్ట్రాలను రాహుల్ తన జోడోయాత్రలో కవర్‌చేసినట్లుపార్టీ ప్రకటించింది.




## లాటరీలో ౧౦ వేల కోట్ల గెలుపు
### వాయిదా పద్ధతిలో తీసుకునేందుకు అంగీకారం

**వాషింగ్టన్, జనవరి17:** ఓ సామాన్యుడికి ఏ లాటరీ రూపంలోనో కోట్ల రూపాయలు వచ్చి పడ్డాయనుకోండి, అదృష్టం అంటే అతడితే. జాక్‌పాట్ కొట్టేసాడు అంటారు. సరిగ్గా అదే జరిగింది. ఓ సామాన్య వ్యక్తి ఏకంగా 10వేల కోట్ల రూపాయలు లాటరీలో గెలుచుకున్నాడు. దురదృష్టవంతుడిని బాగు చేసేవాడు లేదు. అదృష్టవంతుడిని పాడు చేసేవాడు లేదు అంటారు పెద్దలు. అంతేకాదు లక్ గురించి చెప్పాల్సి వస్తే ఏలినాటి అదృష్టం గురించి తెలుసా. అదృష్టం ధనం మూలం ఇదమ్ జగత్ అన్నారు. ఏ పనిచేయాలన్నా ముందు డబ్బు కావాలి. ఎంతో కష్టపడితే కానీ ఆ ధనం సమకూరదు. ఇక సామాన్యుల పరిస్థితి చెప్పనక్కరలేదు. అయితే ఓ సామాన్యుడికి ఏ లాటరీ రూపంలోనో కోట్ల రూపాయలు వచ్చి పడ్డాయనుకోండి. అదృష్టం అంటే వాడిదే అంటాం. ఓ సామాన్యమైన వ్యక్తి ఏకంగా 10వేల కోట్ల రూపాయలు లాటరీలో గెలుచుకున్నాడు. ఆ ధనాన్ని అతను వాయిదాల పద్ధతిలో పొందనున్నాడు. అమెరికాలోని మైన రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి మెగా మిలియన్స్ జాక్‌పాట్‌లో 10,973 కోట్లు గెలుచుకున్నాడు. సాధారణంగా విదేశాల్లో నెలలో ఎప్పుడైనా 13వ తేదీ శుక్రవారాన్ని అన్‌లక్కీగా భావిస్తారు. ఆ అన్‌లక్కీడేనే అతని పాలిట లక్కీడేగా మారింది. అదే రోజు అతడికి ఈ భారీ జాక్‌పాట్ తగిలింది. జనవరి 13న మెగా మిలియన్స్ జాక్‌పాట్ తీసిన డ్రాలో విన్నింగ్ టికెట్ నెంబర్‌తో అతడి నంబర్లు సరిపోలాయి. దీంతో అతడిని విజేతగా ప్రకటించింది మెగా మిలియన్స్ జాక్‌పాట్. అతడు గెలుచుకున్న మొత్తం సొమ్మును లాటరీ నిర్వాహకులు 29 ఏళ్లపాటు వాయిదాల పద్ధతిలో చెల్లిస్తారు. ఒకవేళ విన్నర్ మొత్తం ఒకేసారి కావాలంటే 7 వేల కోట్లు మాత్రమే ఇస్తారు. కానీ చాలా మంది వాయిదాల పద్ధతిలో కాకుండా ఒకేసారి తీసుకుంటటారు. 2018లో దక్షిణ కరోలినాకు చెందిన ఓ వ్యక్తి కూడా ఇలాగే 12,436 కోట్లు గెలుచుకున్నాడు.

# ప్రధాని మోడీని కీర్తించిన పాకిస్థాన్ మీడియా

**న్యూఢిల్లీ, జనవరి 17:** భారత ప్రధాని నరేంద్రమోడీని పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఎన్నో సందర్భాల్లో ప్రశంసించడం గుర్తుండే ఉంటుంది. ప్రధాని పదవిలో ఉన్నప్పుడు, పదవీచ్యుతుడు అయిన తర్వాత కూడా ఆయన బహిరంగ సభల్లో నరేంద్రమోడీ విదేశాంగ విధానాన్ని మెచ్చుకున్నారు. పాశ్చాత్య దేశాల ఒత్తిడికి తలొగ్గకుండా ధైర్యంగా రష్యా నుంచి చౌకగా చమురు కొనుగోలు చేసి ప్రజలకు అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పుడు పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ పత్రిక ద ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ కూడా మోడీ పల్లవి ఎత్తుకుని ఆశ్చర్యపరిచింది. ఇతరులను ప్రభావితం చేసే స్థాయికి భారత్‌ను నిలబెట్టారని ప్రధాని నరేంద్రమోడీని ఎక్స్‌ప్రెస్



ట్రిబ్యూన్ ఓ కాలమ్ రూపంలో ప్రశంసించింది. ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్ అంతర్జాతీయంగా విస్తరిస్తున్న తీరును కాలమ్‌లో ప్రస్తావించింది."ప్రధాన మంత్రి మోడీ సారథ్యంలో భారత విదేశాంగ విధానం ఎంతో నైపుణ్యవంతంగా ఉంది. భారత్ జీడిపి మూడు లక్షల కోట్ల డాలర్లకు చేరింది" అని పేర్కొంది. దీన్ని చిరస్మరణీయ అభివృద్ధిగా, రాజకీ, భద్రత, రక్షణ రంగ విశ్లేషకుడు అయిన షాజాద్ చౌదరి ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ కాలమ్‌లో పేర్కొన్నారు. ఇన్వెస్టర్లకు భారత్ ప్రాధాన్య పెట్టుబడుల క్షేత్రంగా మారినట్లు చెప్పారు. విదేశాంగ విధానంలో భారత్ తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకుందన్నారు. వ్యవసాయంలో ఎకరా దిగుబడి ప్రపంచంలోనే అత్యుత్తమైన వాటిల్లో ఒకటిగా చౌదరి పేర్కొన్నారు. భారత దేశ పాలనా వ్యవస్థ కాల పరీక్షలను తట్టుకుని నిలబడినట్లు చెప్పుకొచ్చారు. దృఢమైన ప్రజాస్వామ్యానికి కావాల్సిన కనీస పునాదులు ఎంత బలంగా ఉన్నాయో నిరూపించుకున్నట్లు తెలిపారు. బ్రాండ్ ఇండియాకు ఇంతకుముందు మరెవరూ చేయలేని విధంగా మోడీ కృషి చేసినట్లు ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ కాలమ్‌లో చౌదరి రాశారు.

# జరిగిన 3 యుద్ధాలతో గుణపాఠం నేర్చుకున్నాం
## భారత్‌తో శాంతి కోరుకుంటున్నాం
### పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

**ఇస్లామాబాద్, జనవరి 17:** తన దేశం ఆర్థిక సంక్షోభంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నవేళ పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతి వచనాలు పలికారు. భారత్ తమకు పొరుగు



దేశమని, ఇప్పటికే ఇరు దేశాల మధ్య జరిగిన మూడు యుద్ధాల నుంచి గుణపాఠం నేర్చుకున్నామని షెహబాజ్ అన్నారు. పొరుగు దేశంతో తాము శాంతినే కోరుకుంటున్నామని ఆయన అన్నారు. కాశ్మీర్‌సహా ఇరు దేశాల మధ్య నెలకొన్న వివాదాలపై నిజాయితీగా చర్చలు జరగాలని భారత ప్రధాని మోడీకి ఆయన పిలుపునిచ్చారు. ʻʻభారత నాయకత్వం, ప్రధాని మోడీకి నా సందేశం ఏంటంటే..ఇరు దేశాల మధ్య ఎంతో కాలంగా నడుస్తోన్న కాశ్మీర్‌వంటి వివాదాలపై నిజాయితీగా నిబద్ధతతో చర్చలు జరుపుదాం. శాంతియుతంగా జీవనం సాగిస్తూ అభివృద్ధి సాధించడం లేదా ఒకరితో ఒకరు తగువులాడుతూ సమయం, వనరులు వృథా చేయడం అనేది మన చేతుల్లోనే ఉంద్ధి అని భారత్‌ను ఉద్దేశిస్తూ షెహబాజ్ వ్యాఖ్యానించారు. దుబాయ్ కేంద్రంగా పని చేసే అల్ అరేబియా న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో షెహబాజ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ʻʻభారత్‌తో మేం మూడు యుద్ధాలు చేశాం. వాటితో ప్రజలకు చివరకు మిగిలింది పేదరికం, బాధలు, నిరుద్యోగం మాత్రమే. మేం గుణపాఠం నేర్చుకున్నాం. భారత్‌తో శాంతిని కోరుకుంటున్నాం. దాంతో, మా దేశంలో నెలకొన్న అసలు సమస్యలను పరిష్కరించుకునేందుకు వీలు కలుగుతుంద్ధి అని షెహబాజ్ అన్నారు. రెండు దేశాల్లో ఇంజినీర్లు, డాక్టర్లు, నైపుణ్యం కలిగిన కార్మికులున్నారు. దక్షిణాసియా కోసం ఈ వనరులను వినియోగించి ఇక్కడ శాంతిని నెలకొలపాలని కోరుకుంటున్నామని పాక్ ప్రధాని అన్నారు. బాంబులు, మందుగుండు సామగ్రిపై వనరులను వృథా చేసుకోకుండా రెండు దేశాలు అభివృద్ధి సాధించవచ్చునని షెహబాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# బుడగాం వద్ద ఇద్దరు మిలిటెంట్ల హతం

శ్రీనగర్, జనవరి 17: జమ్ముకాశ్మీర్‌లోని బుడగాం జిల్లాలోని సరిహద్దు ప్రాంతంలో లష్కరేతాయిబాకు చెందిన ఇద్దరుగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి. ముగ్గురు ఎల్ఇటి ఉగ్రవాదులు గడచిన మేనెలలో రాహుల్‌భట్ అనే కాశ్మీరీపండిట్‌ను కాల్చివేసారని, వారిలో లతీఫ్ రాథర్ కూడా ఉన్నాడని, వారిని ఇపుడు పట్టుకున్నట్లు సిబ్బంది తెలిపారు. ఇప్పటివరకూ ఇద్దరు ఉగ్రవాదులు చనిపోయారని, ఆపరేషన్ ఇప్పటికీ కొనసాగుతోందని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. ఖానాసాహిబ్‌ప్రాంతంలో మిలిటెంట్స్ జాడ ఉన్నట్లు ఖచ్చితమైన సమాచారం రావడంతో ఆప్రాంతంలో గాలింపు చర్యలు ముమ్మరంచేసారు. నక్కిన మిలిటెంట్లు సెక్యూరిటీ సిబ్బందిపై కాల్పులుజరపడంతో ఎదురుకాల్పులు జరిపారని, ఈకాల్పుల్లోనే ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారని అదనపు డిజిపి కాశ్మీర్‌జోన్ విజయ్‌కుమార్ తెలిపారు. కాశ్మీరీ పండిట్ రాహుల్‌భట్‌కు ప్రత్యేక వలస ఉపాధి ప్యాకేజి కింద గుమస్తా ఉద్యో గం లభించింది. తహసీల్ కార్యాలయంలో ఉండగానేచాదూరా పట్టణంలో ఉగ్రవాదులు ఆతడిని కాల్చి చంపేసారు. కొన్నిరోజుల తర్వాత టివి కళాకారులు అమ్రీన్‌భట్‌ను కూడా ఎల్ఇటి ఉగ్రవాదులు ఆమె ఇంట్లోనే కాల్చిచంపారు.

# భారత సంతతి వైద్యుడికి యూఎస్ సిడిసిలో కీలక పదవి



**వాషింగ్టన్, జనవరి 17:** కొవిడ్ 19 మహమ్మారి సమయంలో కీలక సేవలు అందించడంతో పాటు వైరస్ వ్యాప్తిని అడ్డుకోవడంలో ఎంతో కృషి చేసిన భారతీయ అమెరికన్ డాక్టర్ నీరవ్ డి.షా యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్‌లో ప్రిన్సిపల్ డిప్యూటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం మైనే సిడిసిలో డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఆయన మార్చిలో తన నూతన బాధ్యతలు స్వీకరించనున్నారు. సిడిసి డైరెక్టర్ రోచెల్ వాలెన్స్కీకి ఆయన రిపోర్ట్ చేయనున్నారు. దీనిపై షా మాట్లాడుతూ ఇంతకాలం నాకెంతో సహకరించిన మైనే ప్రజలకు నా ధన్యవాదాలు, వారితో ప్రయాణం మరిచిపోలేనిదని పేర్కొన్నారు. ఏజెన్సీ, రాష్ట్ర ప్రజారోగ్య మౌలిక సదుపాయాలను పునర్నిర్మించే లక్ష్యంతో షా 2019లో మైనే సిడిసిలో బాధ్యతలు చేపట్టారు. మైనే గవర్నర్ జానెట్ మిల్స్ తన ట్వీట్‌లో డాక్టర్ షా నాకు నమ్మకమైన సలహాదారు మాత్రమే కాదు మైనే సిడిసిలో అసాధారణ నాయకుడు కూడా. ముఖ్యంగా కొవిడ్ విజృంభిస్తున్న సమయంలో ప్రజలకు ఆయన అందించిన సేవలు మరిచిపోలేనివని కొనియాడారు. భారత్ నుంచి వలస వెళ్లిన షా తల్లిదండ్రులు అమెరికాలో స్థిరపడ్డారు. షా విస్కాన్సిన్‌లో పెరిగాడు. లూయిస్‌విల్లే యూనివర్సిటీలో మనస్తత్వ శాస్త్రం, జీవశాస్త్రంలో ఆయన పట్టా పొందారు. అనంతరం ఆయన ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రాన్ని అభ్యసించారు.

# అమెరికాలో కాల్పుల కలకలం
## ఆరునెలల చిన్నారితో పాటు ఆరుగురి మృతి

**వాషింగ్టన్, జనవరి 17:** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం రేపాయి. గుర్తు తెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో ఆరు నెలల శిశువుతో సహా ఆరుగురు మరణించారు. ఈ ఘటన కాలిఫోర్నియాలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. సెంట్రల్ కాలిఫోర్నియాలోని విసాలియా నగరంలో ఓ ఇంట్లోకి చొరబడిన దుండగులు కుటుంబసభ్యులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఆరు నెలల చిన్నారి, ఆమె తల్లితో పాటు ఆరుగురు మృత్యువాత పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. ఇద్దరు వ్యక్తులు కాల్పులకు తెగబడినట్లు అను మానిస్తున్నారు. నిందితుల కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. విసాలియాకు తూర్పున ఉన్న ఇన్‌కార్పొరేటెడ్ గోషెన్‌లో నివాసముంటున్న కుటుంబంపై ఉదయం 3.30 గంటలకు ఇద్దరు వ్యక్తులు అనేకసార్లు కాల్పులు జరిపినట్లు తమకు సమాచారం అందిందని తులారే కౌంటీ షెరీఫ్ కార్యాలయ అధికారులు తెలిపారు. ఇద్దరిని వీధిలో, మరో వ్యక్తి ఇంటి గుమ్మం వద్ద కాల్చి చంపినట్లు గుర్తించినట్లు పోలీసులు పేర్కొన్నారు. మరో ముగ్గురు బాధితులు ఇంటి




లోపల విగతజీవులుగా కనిపించారని తెలిపారు. వారిలో ఒకరు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా, ఆసుపత్రిలో చేర్చి వైద్యం అందిస్తుండగా, మరణించారని పేర్కొన్నారు. ఈ దారుణానికి పాల్పడిన ఇద్దరు అనుమానితుల కోసం గాలిస్తున్నామని వెల్లడించారు. అయితే ఈ హత్యలకు ముఠాలతో సంబంధం ఉన్నట్లు భావిస్తున్నట్లు, ఈ కాల్పులు యాధృచ్ఛికంగా జరిపినవి కాదని, కుటుంబాన్ని టార్గెట్ చేసి పక్కా ప్లాన్ ప్రకారం హత్యచేసి ఉండొచ్చని పోలీసులు తెలిపారు. అయితే మాదర ద్రవ్యాలు నిల్వ ఉన్న అనుమానంతో గతవారం క్రితం ఆ నివాసంలో షెరీఫ్ అధికారులు నార్కోటిక్స్ సంబంధిత తనిఖీలు చేశారు. తనిఖీలు జరిపిన వారం రోజుల తర్వాత ఆ ఇంటిపై గుర్తుతెలియని ముఠా సభ్యులు దాడి చేశారు. కాల్పుల సమయంలో మరో ఇద్దరు వారికంటపడకుండా జాగ్రత్తపడడంతో ప్రాణాలతో బయటపడ్డారు.

# జూన్ తర్వాత మాంద్యం అంటూ నోరు జారిన కేంద్రమంత్రి
## ప్రధాని ఎందుకు దాస్తున్నారని కాంగ్రెస్ ఎదురుదాడి

**న్యూఢిల్లీ, జనవరి 17:** ప్రపంచంలోని చాలా దేశాల్లో ఈ యేడాది మాంద్యం పరిస్థితులు తలెత్తబోతున్నాయంటూ ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్‌వంటి సంస్థలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో భారత్‌లోనూ ప్రభావం ఉంటుందా..? అన్న అంశంపై చర్చ జరుగుతుండగా..కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల(ఎంఎస్ఎంఇ) మంత్రి నారాయణరాణె చేసిన వ్యాఖ్యలు మోడీ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా ఉన్నాయి. ఓవేళ మాంద్యం తలెత్తితే..ఈ యేడాది జూన్ తర్వాత ఆ అవకాశం ఉంటుందని, మాంద్యం ప్రభావం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాణె అన్నారు. సోమవారం పుణెలో రాణె ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రిగా తనకు కొంత సమాచారం ఉందని కూడా ఆయన అన్నారు. ఇప్పటికే పెద్దపెద్ద దేశాలు మాంద్యం పరిస్థితిని చూస్తున్నాయన్నారు. భారత్‌పై ఆ ప్రభావం పడకుండా మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాణె అన్నారు. రాణె వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ ఘాటుగా స్పందించారు. రాబోయే ఆరు నెలల్లో మాంద్యం తలెత్తనున్నట్లు స్వయంగా ఎంఎస్ఎంఇశాఖ మంత్రే అన్నారని జైరామ్ రమేశ్ గుర్తు చేశారు. ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ఈ విషయాన్ని ఇంకా ఎందుకు దాస్తున్నారని ఆయన ప్రశ్నించారు. 2014 నుంచి ఎంఎస్ఎంఇ విధ్వంసానికి గురైందని విమర్శించారు.

# వైవాహిక అత్యాచారంపై స్పందన తెలపాలని కేంద్రాన్ని ఆదేశించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జనవరి 17:** వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై ఫిబ్రవరి 15లోగా స్పందన తెలపాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. దాంతోపాటు మేజర్ అయిన భార్యపై బలవంతంగా శృంగారానికి పాల్పడిన భర్తకు రక్షన కల్పించే ఐపిసి సెక్షన్ 375ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపైనా అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. వీటిపై మార్చి 21 నుంచి విచారణ చేపడ్తామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ జెబి పర్ధివాలా ధర్మాసనం తెలిపింది. ఈ పిటిషన్లపై విచారణకు నోడల్ న్యాయవాదులుగా పూజాధర్, జైకృతి జడేజాలను సుప్రీంకోర్టు నియమించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 79
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,81,233

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 79కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,80,936కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,47,983మంది కోలుకోగా 2227 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,726కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,945కి చేరగా,79,88,392 మంది వరకు కోలుకున్నారు.1,48,419మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,249కి చేరింది.అందులో 67,56,379మంది కోలుకున్నారు.71,570మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,536 చేరింది.అందులో 40,32,105మంది కోలుకున్నారు.40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,573కి చేరింది.అందులో 35,56,466 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



# ఆ ఫైల్‌ను ఆపడానికి
## గవర్నర్ ఎవరు?: కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, జనవరి 17:** ఢిల్లీ ఉపాధ్యాయులకు ఫిన్‌లాండ్‌లో శిక్షణా ప్రతిపాదిత పర్యటనకు సంబంధించిన ఫైల్‌ను పదే పదే వెనక్కి పంపడానికి లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఎవరు అని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ అసెంబ్లీలో సంచనల వ్యాఖ్యలు చేశారు. ఎల్జీ తన హోం వర్క్‌ను తనిఖీ చేసినంతగా నేను విద్యార్థిగా ఉన్న సమయంలో తన ఉపాధ్యాయులు కూడా తనిఖీ చేసి ఉండరని ఉన్నారు. మంగళవారం ఢిల్లీ అసెంబ్లీలో మాట్లాడిన కేజ్రీవాల్ ఉపాధ్యాయుల ఫిన్‌లాండ్ పర్యటన ఫైల్‌ను గవర్నర్ వెనక్కి పంపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా యేళ్ల క్రితం పేదలకు మంచి విద్య అందకూడదనే ఫ్యూడల్ స్వభావం దేశంలో ఉండేదని ఇప్పుడు గవర్నర్ వైఖరి చూస్తుంటే అలానే ఉందన్నారు. ఎల్జీ పిల్లలకు మంచి విద్య అందాలి కానీ పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందకూడదా? అని ప్రశ్నించారు. ఢిల్లీ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఫిన్‌లాండ్‌లో శిక్షణా పర్యటనపై ఢిల్లీ ప్రభుత్వం మరియు లెఫ్టినెంట్ గవర్నర్ మంగళవారం అసెంబ్లీలో మాట్లాడుతూ అరవింద్ కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# మిలిటెంట్లను అప్పగిస్తేనే నాటోలో చేరనిస్తాం - స్వీడన్, ఫిన్‌లాండ్లకు టర్కీ అధ్యక్షుడు అల్టిమేటమ్

**అంకారా, జనవరి 17:** స్వీడన్,ఫిన్లాండ్ దేశాలు నాటోకూటమిలో చేరాలంటే తమ దేశంలో ఆశ్రయం పొందుతున్న 130 మంది ఉగ్రవాదులను తమ దేశానికి అప్పగించా ల్సిం దేనని, నేరస్తుల అప్పగింత ఒప్పందాలను గౌరవించాల్సిందేనని ఇటలీ అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డొగాన్ పేర్కొన్నారు.



ఈ రెండు నార్డిక్ దేశాలు కూడా నాటోకూటమిలో చేరేందుకు దరఖాస్తుచేసాయి. వీటి చేరికను నాటోలోని 30 దేశాలు ఆమోదించాల్సి ఉంది. ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ప్రారంభించిన తర్వాత స్వీడన్, ఫిన్‌లాండ్‌దేశాలు నాటోలోచేరతామని ముందుకువచ్చాయి. అయితే వీటి చేరికను టర్కీ, హంగరీ దేశాలు అభ్యంతరాలుపెడుతున్నాయి. ముందు స్వీడన్ తన వైఖరిని స్పష్టంచేయాలని, కుర్దిష్ మిలిటెంట్లను తమ దేశంలో అనుమతిస్తోందని, 2016 తిరుగుబాటుకు కుర్దిష్ మిలిటెంట్లు కీలకమని తెలిపారు. మీ ఉగ్రవాదులను మీరు మాకు అప్పగించకపోతే నాటో దరఖాస్తును మేం ఆమోదించబోమని పార్లమెంటూమోదం ఎట్టిపరిస్థితుల్లోను ఉండదని ఎర్డొగాన్ స్పష్టంచేసారు. నాటో తీర్మానం ఆమోదించాలంటే ముందు మివద్ద ఉన్న 100మందికిపైగా ఉగ్రవాదులను మాకు అప్పగించాల్సి ఉంటుందని ఎర్డొగాన్ ఆంక్షలు విధించారు. అయితే ఫిన్‌లాండ్ రాజకీయనేతలు మాత్రం ఎర్డొగాన్ డిమాండ్‌ను వ్యతిరేకించారు. ఇందుకు విరుద్ధంగా స్టాక్‌హోం వీధుల్లో తీవ్ర నిరసనను వ్యక్తంచేసారు.

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్
జగిత్యాల కార్యాలయం

టెండర్ ప్రకటన నం.DB3/13/DPRE-J/2022-23, తేది: 10.01.2023. పనుల సంఖ్య (11) దిగువ సంతకందారునిచే జగిత్యాల జిల్లాలో పొలస (గ్రా)లో పొలస్తీశ్వర స్వామి దేవాలయానికి ప్రహరీ గోడ నిర్మాణం. మొత్తం ECV: రూ.82.21 లక్షలు. బిడ్ ముగింపు తేది: 19.01.2023. తదుపరి వివరాలు జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్, జగిత్యాల నుండి పొందవచ్చును. ఇ-మెయిల్ ID: prjgl@yahoo.com.

సం/- జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్,
జగిత్యాల జిల్లా

DIPR.No.3184-DP/CL/Advt/1/2022-23, తేది: 17.01.2023

## రోడ్లపై చైనా మాంజాతో పాదచారుల ఇక్కట్లు!

ఖైరతాబాద్, జనవరి 17 ప్రభాతవార్త: ఎక్కడ చూసినా రోడ్లపై పాదచారులు నడవలేనివిధంగా చైనా మాంజాలు పలు ఇబ్బందులు కలిగిస్తున్నాయని కొందరు పాదచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా ఉపయోగించిన మాంజాలు ఎక్కడపడితే అక్కడ పడి వేయడంతో కాళ్లచెప్పులకు తట్టుకుంటూ నడవడానికి వీలులేకుండా చేస్తున్నాయని ఇంకొందరు మహిళలు వాపోతున్నారు. అధికశాతం చైనా మాంజాలే కనబడుతున్నాయని, ఇవి కాళ్లకు తట్టుకోవడంతో తీయలేని పరిస్థితి నెలకొంటుందంటున్నారు.

## మౌలిక వసతులు కల్పనే లక్ష్యం

**ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



కాలనీ వాసులతో ఎమ్మెల్యే

అల్వాల్, జనవరి 17 ప్రభాతవార్త: ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడం తన ధ్యేయమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. మంగళవారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని దినకర్ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్‌తో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వసతులను కల్పించాలని కాలనీ వాసులు ఎమ్మెల్యేను కోరారు. అభివృద్ధిని ప్రణాళికాబద్దంగా ముందుకు తీసుకుని వెళుతున్నామని మైనంపల్లి వివరించారు. దీర్ఘకాలికంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరించగలిగామని తెలిపారు. ప్రజలు సహకారంతో మరింత అభివృద్ధిని సాధిస్తామని స్పష్టం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఇ రాజు డిఇఇ కార్తీక్ ఎఇ అరుణ్ బిఆర్‌ఎస్ నేతలు అనీల్ కిషోర్ సూర్యకిరణ్ నర్సింహ ఇతరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి : కొంతం దీపిక



మోండాలోని శివాజీ నగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట, జనవరి 17 ప్రభాతవార్త: జిహెచ్‌ఎంసి, జలమండలి వంటి వివిధ విభాగాల అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక దృష్టిపెట్టాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. మంగళవారం ఆమె శివాజీ నగర్ డొక్కలమ్మ దేవాలయం పరిసర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఏఈ రవిందర్, జలమండలి ఏఈ సంధ్య, సిబ్బంది అనీల్, శాంతి కుమార్, నాగరాజు, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

### కంటోన్మెంట్‌లో ఘనంగా ఒడియ వేడుకలు : రష్మి రంజన్

కంటోన్మెంట్, జనవరి 17 ప్రభాతవార్త: మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఒడియ పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 7వ వార్డు జయలక్ష్మి గార్డెన్‌లో బంధు మిలన్‌వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఒడియ కమ్యూనిటీకి చెందిన పలువురు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఒడియ పీపుల్స్ వెల్ఫేర్ అధ్యక్షుడు రష్మిరంజన్ మహాపాత్ర నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

దుండిగల్, జనవరి 17 ప్రభాతవార్త : విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడంలో భాగంగా సూరారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలుప్రాంతాలలో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సురేందర్‌రెడ్డి ఒ ప్రకటనలో తెలిపారు. ఆర్‌జికె 11/కెవి ఫీడర్ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప సముదాయం అంతటా ఉదయం 10గంల నుండి మధ్యాహ్నం 2గంల వరకు, సూరారం 11/కెవి ఫీడర్ పరిధిలోని సూరారం గ్రామం అంతటా మధ్యాహ్నం 2గంల నుండి సాయంత్రం 5గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. సమస్యను గుర్తించి వినియోగదారులు తమతో సహకరించాల్సిందిగా ఏఈ కోరారు.

## చిలుకలగూడ చింతబావి బస్తీలో సమస్యల పరిష్కారానికి కృషి

**కార్పోరేటర్ రాసూరి సునిత**



స్థానికులతో సమస్యలు తెలుసుకుంటున్న కార్పోరేటర్ రాసూరి సునిత

మెట్టుగూడ, జనవరి 17 ప్రభాతవార్త: చిలుకలగూడ చింతబావి బస్తీలో సమస్యల తెలుసుకునేందుకు మంగళవారం నాయకులతో కలిసి కార్పోరేటర్ రాసూరి సునిత పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ పైపులైన్ సమస్య, రోడ్ల సమస్య, వీది దీపాలు వెలగడంలేదని ఆమెకు ఫిర్యాదు చేశారు. దీంతో కార్పోరేటర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. డివిజన్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొని రావాలని స్థానికులను ఆమె సూచించారు.

### ఒయూ పిఎస్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



తార్నాక, జనవరి 17 ప్రభాతవార్త: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై రాజేంద్రన్ కథనం ప్రకారం. మాణికేశ్వరీ నగర్ బస్తీ కమాన్ సమీపంలో ఉన్న చెత్తకుప్ప వద్ద సుమారు (34) వయసు గల వ్యక్తి కింద పడి ఉన్నాడని స్థానికులు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి పోలీసులు వెళ్లి చూడగా అతను అప్పటికే మృతి చెంది కనిపించాడు. దీంతో పోలీసులు అతని మృత దేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆచూకి తెలిసిన వారు ఒ.యూ పిఎస్‌లో సంప్రదించాలని ఎస్సై కోరారు.

## రోహిత్ వేముల త్యాగం వృధా కాదు

**వడ్లమూరి కృష్ణస్వరూప్**



ప్రదర్శన చేస్తున్న డిబిపి కార్యకర్తలు

సైఫాబాద్, జనవరి 17 ప్రభాతవార్త: డా.బి.ఆర్.అంబేద్కర్ పోరాట వారసుడు, దళిత బహుజన ఉద్యమ ధ్రువతార హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటి రిసెర్చ్ స్కాలర్ రోహిత్ వేముల అని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్డమూరి కృష్ణ స్వరూప్ కొనియాడారు. మంగళవారం ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద రోహిత్ వేముల 8వ వర్థంతి సమావేశంలో ఆయన ప్రసంగించారు. తొలుత రోహిత్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆనేక మంది కార్యకర్తలు ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వడ్లమూరి మాట్లాడుతూ విశ్వవి ద్యాలయాల్లో అంబేద్కర్ ఆలోచనా విధానం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కోరకు ప్రజాతంత్ర, లౌకిక, సోషలిస్టు ప్రజాస్వామిక వాతావరణ కాపాడుకోవడం కోసం ప్రదానంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటిలో పేరుకుపోయిన కుల దురహంకారం, వివక్షత, అణిచివేత, హిందూ కాషాయ మతోన్మాదానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున గళం విప్పి పోరాటం చేయడమే కాకుండా శాస్త్రీయ విద్య కోసం దళిత బహుజన విద్యార్థుల రాజ్యాంగ హక్కుల అమలు కోసం రోహిత్ వేముల పోరాటం చేసినందుకే సిఎం కెసిఆర్, పిఎం నరేంద్రమోదీ ప్రభుత్వాలు తీవ్రంగా అణిచివేశా యని ఆరోపించారు. ఈ ప్రదర్శనలో పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కార్యనిర్వాహక చిప్పరి సుబ్బారావు, డిబిఎస్‌ఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్, మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు జోన్నలగడ్డ భాస్కర్‌రావు, పార్టీ నాయకులు అర్షలరాజు, గుంటి పండు, సి.హెచ్. కరుణాకర్ పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో టీటిడి కల్యాణ మండపం ఏర్పాటు చేయాలి : జంపప్రతాప్



బోయిన్‌పల్లిలో టీటిడి కల్యాణ మండపం నిర్మించాలని ఏపి సిఎం జగన్‌మోహన్ రెడ్డికి లేఖ పంపిన జంపనప్రతాప్

కంటోన్మెంట్,జనవరి 17 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ఎస్సీ నియోజకవర్గంలో టీటిడి ఆధ్వర్యంలో కల్యాణ మండపం నిర్వహించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ ఏపి ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి, టీటిడి ఈఓ ధర్మారెడ్డి,చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిలకు లేఖను పంపినట్లు తెలిపారు. మంగళవారం బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోయిన్‌పల్లి ఓల్డ్ ఏయిర్‌పోర్ట్‌లోని బంగ్లానెం 170లో 7.5 ఎకరాల స్థలంలో టీటిడి వేదాంతవర్ధిని కళాశాల కొనసాగుతుం దన్నారు. అందులో ఖాళీగా ఉన్న 3 ఎకరాల స్థలంలో టీటిడి కళ్యాణ మండపం నిర్మించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

## మురకంజా అంత్యక్రియలు అధికారికంగా నిర్వహించరాదు

**సిపిఐ నేత ఇ.టి.నర్సింహా డిమాండ్**

సైఫాబాద్, జనవరి 17 ప్రభాతవార్త: మూడు రోజుల క్రితం టర్కిలో మృతి చెందిన 8వ నిజాం ముకరం ఝా అంత్యక్రియలు అధికారికంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం తెలంగాణ ప్రజలను, సాయధపోరాటాన్ని అవమానించడమేనని సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఇ.టి.నర్సింహా చెప్పారు. కనీస పౌరహక్కులు లేకుండా ఆనాడు నిజాం పాలకులు హైదరాబాద్ రాష్ట్రంలో పరిపాలన చేశారని, ప్రజల నిరంకుశానికి వెట్టి చాకిరి, డోపిడీ, పిడనలకు వ్యతిరేకంగా రాచరికాన్ని రద్దు చేయాలని పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోరాటాలపై తీవ్రమైన అణిచివేత కొనసాగించారని, నిజాం పాలకుడు ఆ పోరాటంలో వేలాది మంది ప్రజలు తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలపై అణిచివేత కొనసాగించి వేలాది రూపాయలు ప్రజల ధనాన్ని దోచుకున్న పాలకుల వారసలకు లాంచనంగా అంత్యక్రియలు అధికారికంగా నిర్వహించడం ప్రభుత్వం మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ద్విచక్ర వాహనం పైనుంచి పడి మృతి

బేగంపేట జనవరి 17,ప్రభాతవార్త : తన ద్విచక్ర వాహనంపైన ప్రయాణిస్తున్న వ్యక్తి ప్రమాద వశాత్తు బారికేడ్లను ఢీకొట్టి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. అతనిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కధనం మేరకు వివరాలిలా ఉన్నాయి.ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజ్‌కుమార్ పాండే ఓల్డ్ బోయిన్ పల్లిలోని మల్లిఖార్జున కాలనీలో నివాస ం ఉంటున్నాడు.5 రోజుల క్రితం అతని భార్య కు మగబిడ్డ జన్మించాడు.15వ తేదీన అతని స్నేహితుడు రాజ బాబును చూసేందుకు వచ్చాడు.అదే రోజు రాత్రి గం 10.30నిలకు రాజ తిరిగి వెళ్లేందుకు బయలు దేరగా రాజ్‌కుమార్ పాండే సోదరుడు మనోజ్ కుమార్ పాండే(29) అతన్ని తన ద్విచక్ర వాహనం పై దించి వచ్చేందుకు వెళ్లాడు.వీరు ప్రయాణిస్తున్న బైక్ అదుపు తప్పి బాలంరాయి సమీపంలోని స్కోడా షోరూం వద్ద బారికేడ్లను ఢీకొంది.ఈ ప్రమాదంలో కిందపడిపోయిన మనోజ్ కుమార్ పాండే(29) కు తీవ్ర గాయాలయ్యాయి.దీంతో అతన్ని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న అతని పరిస్థితి విషమించడంతో సోమవారం రాత్రి మృతి చెందాడు.ఈ మేరకు సబ్‌ఇన్స్‌పెక్టర్ ఆర్.జయచంద్ర కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో ఎదగాలి

**విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**




సమావేశంలో మాట్లాడుతున్న సబితా ఇంద్రారెడ్డి, కార్పొరేటర్ సంగీతాయాదవ్ తదితరులు

హైదరాబాద్, జనవరి 17,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో ఎదగాలని అందుకు తెలంగాణ ప్రభుత్వం తగిన శిక్షణ ఇస్తుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. ముఖ్య మంత్రి కెసిఆర్ ఆధ్వ ర్యంలో మహిళలకు విద్యా, ఆర్థికంగా అనేక సంక్షేమ పథకాలు కల్పిస్తూ ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈమేరకు మంగళవారం మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారతీయ విద్యాభవన్‌లో ఏర్పాటు చేసిన స్కాలర్‌షిప్ చెక్కుల పంపిణీకి ఆమె ముఖ్యఅతిధిగా హాజరై విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాలికల చదువు కోసం 1907 మంది విద్యార్థినీలకు ఒక్కో విద్యార్థికి 8నుంచి 10వేలు చొప్పున ఒకకోటి ఆరవై లక్షలు స్కాలర్‌షిప్‌లు అందజేయడం అభినందనీయమన్నారు. గతంలో బాలిక చదువు పట్ల తల్లిదండ్రులు విముఖత చూపేవారని.. కానీ నేటి సమాజంలో బాలురుతో సమానంగా బాలికలు రాణిస్తున్నారన్నారు. స్కాలర్‌షిప్‌పొందిన ప్రతి విద్యార్థి దానికి వినియోగించుకుని ఉన్నత చదువులు పూర్తి చేసి తోటివారికి సహాయం చేసేవిధంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వెనుక బడిన వర్గాల యువతీ, యువకులకు చేయూత

బేగంపేట జనవరి 17,ప్రభాతవార్త : వెనుక బడిన వర్గాలకు చెందిన యువతీ,యువకులకు స్వయం శక్తిగా ఎదిగేందుకు,వారికి ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు భారతీయయువశక్తి ట్రస్ట్ పనిచేస్తుందని ట్రస్ట్ ఛైర్మన్ లక్ష్మి అన్నారు.మంగళవారం భారతీయ యువశక్తి ట్రస్ట్ త్రైమాసిక సదస్సు సికింద్రాబాద్ పార్క్‌లేన్ హోటల్‌లో జరిగింది.భారతీయ యువశక్తి ట్రస్ట్ (బివైఎస్‌టి) ఒక లాభాపేక్ష లేని సంస్థ,ప్రధానంగా భారతదేశంలో వెనుక బడిన యువతీ,యువకులకు వ్యాపార ఆలోచనలను మార్గ నిర్దేశం చేయడంతో పాటు తమ మద్దతుతో ఆచరణీయ సంస్థలుగా అభివృద్ధి చేయడంలో సహాయపడుతుందన్నారు.1992లో స్థాపించబడి 30సంవత్సరాలుగా దేశంలోని యువతకు తమ వ్యాపార ఆలోచనలను లాభదాయక సంస్థలుగా మార్చడానికి ఒక వేదికగా పనిచేస్తుందన్నారు.యువత శక్తిని ఆర్థికాభివృద్ధి వైపు మళ్లించే లక్ష్యంతో బివైఎస్‌టి పనిచేస్తుందన్నారు.దేశ వ్యాప్తంగా 18 ప్రాంతాల్లో ఈ సదస్సు జరిగింది.ట్రస్ట్ ఛైర్మన్ లక్ష్మి ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.గడచిన 30సంవత్సరాలలో వేలాది మందియువతను నిరుద్యోగ స్థాయి నుంచి విజయవంతమైన వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దామన్నారు.18 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన నిరుపేద యువతీ, యువకులకు సలహాలు,సూచనల ద్వారా మార్గనిర్దేశకం చేసి విజయ వంతమైన సంస్థలను ప్రారంభించడానికి సహాయ పడుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా రీజినల్ బ్రాంచ్ సికింద్రాబాద్ ఏజిఎమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ యువట్రస్ట్ ఆధ ర్యంలో నిరుద్యోగ యువతకు మద్దతుగా నిలుస్తూ వారికి శిక్షణ ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి మంచి వ్యాపార వేత్తలను తయారు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు,చిన్న,మధ్య తరహా వ్యాపార రంగంలో అభివృద్ధి చెందిన వారు పలువురు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణ చేస్తే కేంద్రమంత్రులను అడ్డుకుంటాం

**పార్లమెంట్‌లో బిసి బిల్లుపెట్టాలని ఫిబ్రవరి 8,9 తేదీల్లో ఛలోఢిల్లీ.. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య**



ఛలోఢిల్లీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య,గుజ్జకృష్ణ, రాజ్‌కుమార్

హైదరాబాద్, జనవరి 17,ప్రభాతవార్త: ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తే కేంద్రమంత్రులను అడ్డుకుంటామని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు.అసెంబ్లీ, పార్లమెంట్‌లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఫిబ్రవరి 8.9 తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించి పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన జరుపుతామన్నారు. ఈమేరకు మంగళవారం కాచిగూడలో బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, యువజన సంఘం కన్వీనర్ రాజ్‌కుమార్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. దీనికి ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ఛలోఢిల్లీ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి బిసిలకు 50శాతం రిజర్వేషన్లు పెట్టాలని అలాగే బిసిల ఉద్యోగ రిజర్వేషన్లను 25శాతం నుంచి 50శాతానికి పెంచాలన్నారు. అలాగే త్వరలో జరగబోయే జనగణనలో బిసిల కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల అడగకపోయినా అగ్రకులాకు 10శాతం రిజర్వేషన్లు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని మండిపడ్డారు. కేంద్రప్రభుత్వం బిసిల డిమాండ్లకు స్పందించకపోతే శ్రీలంక తరహాలు తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో విద్యార్థి సంఘం అధ్యక్షులు జిల్లపల్లి అంజి, బిసి ఉద్యోగుల సంఘం సెక్రటరీ బి.శ్రీనివాస్. మొట్టు చంద్రశేఖర్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో మేయర్ సమీక్షా సమావేశం



అధికారులతో చర్చిస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట్, జనవరి 17 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి మంగళవారం ఉన్నతాధికారులతో కంటి వెలుగు కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమం, ఎస్ఎన్‌డిపి పనులు, రోడ్డు అభి వృద్ధి పనులు, డ్రైనేజీ పనులు, వైకుంఠ ధామం, డంపింగ్‌యార్డు, పట్టణ అభివృద్ధి పనులపై సుధీర్ఘంగా చర్చించారు. అభివృ ద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, ఇంఛార్జి కమిషనర్ రామకృష్ణారావు, టౌన్‌ప్లానింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, శానిటేషన్ అధికారులు ఎన్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం



ఆర్థిక సహాయన్ని అందజేస్తున్న కాశీనాథ్‌యాదవ్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 17, ప్రభాతవార్త : 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని రాజీవ్ గాంధీనగర్‌కు చెందిన ఎం.రమేష్ (32) అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న 124 డివిజన్ వార్డు సభ్యుడు కాశినాథ్‌యాదవ్ మంగళవారం ముందుకు వచ్చి అంత్యక్రియల కోసం 5వేల రూపాయలను తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కాశినాథ్‌యాదవ్ మాట్లాడుతూ ఒక యాదవుడి అంత్యక్రియల కోసం నావంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. కష్టాల్లో ఉన్న యాదవుడు ఎవరైనా సరే నావంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## మల్లికార్జున్‌పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి

**ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్**



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

చిక్కడపల్లి, జనవరి 17 ప్రభాతవార్త: నిజామాబాద్ జిల్లా కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై కొందరు బిజెపి, విహెచ్‌పి, భజరంగ్ దళ్ కార్యకర్తలపై చేసిన దౌర్జన్యాన్ని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్పీసీ) నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం తీవ్రంగా ఖండించింది. నిందితులను కఠినంగా శిక్షించాలని, ఉపాధ్యాయునిపై పెట్టిన రివర్స్ కేసును ఎత్తివేయాలని, పాఠశాలల్లో ఉపాధ్యాయులను స్వేచ్ఛగా పాఠాలు బోధించనివ్వాలని మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మల్లికార్జున్‌పై మతోన్మాదుల దాడిని ఖండిస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ నర్సి రెడ్డి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళి, సిపిఎం నేతలు డీజీ నరసింహారావు, ఎస్.వెంకటేశ్వరరావు, ఎన్.డి.చలపతిరావు, వీక్షణం వేణుగోపాల్, ప్రొఫెసర్ కాశీలం, వినయబాబు, టిజేఏసీ చైర్మన్ కోల జనార్ధన్ పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయాలి



జోనల్ కమిషనర్ మమతకు వినతి పత్రం అందజేస్తున్న సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, జనవరి17 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి మంగళవారం జోనల్ కమిషనర్ మమతకు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో పార్కుల ఏర్పాటుకు కేటాయించిన స్థలాలు కబ్జాకు గురువుతున్నాయని, వాటిని తొలగించి పార్కుల చుట్టూ కాంపౌండ్ గోడలు నిర్మించి పార్కులను కాపాడాలని జోనల్ కమిషనర్‌కు విన్నవించారు. వెంటనే స్పందించిన జోనల్ కమిషనర్ పార్కు స్థలంలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ యూత్ అధ్యక్షుడు జహంగీర్, శ్రీను, బస్తీ ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## శ్మశాన వాటికలో వసతులు ఏర్పాటు చేయాలి



స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డికి వినతిపత్రం అందజేత

తార్నాక, జనవరి 17 ప్రభాతవార్త: లలితాభాగ్‌లో ఉన్న హిందు స్మశాన వాటిక కమిటీ సభ్యులు నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి,బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మోతె శోభన్‌రెడ్డిని కలిసి స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. స్మశాన వాటికలో రోడ్డు, వాష్‌రూం, దహణ సంస్కారాల మండపం, స్టోర్ రూం వసతులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కమిటీ ప్రతినిధులు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్మశాన వాటికి కమిటీ చైర్మన్ శ్రీనివాస్, అధ్యక్షులు నర్సింగ్‌రావు, చీఫ్ అడ్వైజర్ సత్యనారాయణ, శివకుమార్, అశోక్ తధితరులు పాల్గొన్నారు.

**కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి..** లాలాపేట్ ప్రొ. జయశంకర్ స్టేడియం, నాగార్జునగర్ తదితర ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న ఈ శిభిరంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కళ్ల అద్దాలు మందులతో పాటు అవసరమైన వారికి శస్త్రచికిత్స చేయించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి



రహమతాబాద్ దర్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న హాబీబ్ ఫాతిమానగర్ ఫేస్ 2కు చెందిన బిఆర్‌ఎస్ నాయకులు

యూసుఫ్ గూడ, జనవరి 17, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రజలందరికి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న స్థానిక శాసన సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షులు మాగంటిగోపినాథ్‌కు మంత్రి పదవిలో అవకాశం కల్పించాలంటూ రహమత్‌నగర్ డివిజన్ హాబీబ్ ఫాతిమా నగర్ ఫేస్ 2 బిఆర్‌ఎస్ అధ్యక్షులు అబ్దుల్ గని ఆధ్వర్యంలో రహమతాబాద్ దర్గాలో ప్రార్థనలు నిర్వహించారు. తొందరలో జరిగే మంత్రి వర్గం విస్తరణలో స్థానం కల్పించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో రఫీభాయ్, రవూఫ్, ఇస్మాయేల్, కరీమ్, అంజద్, జబ్బర్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధికి అర్థం తెలియని బిఆర్‌ఎస్ నాయకులు కూడా తమ స్థాయిని మరచి మాట్లాడడం సిగ్గుచేటు

చిక్కడపల్లి, జనవరి 17 ప్రభాతవార్త: అభివృద్ధికి అర్థం తెలియని బిఆర్‌ఎస్ నాయకులు కూడా తమ స్థాయిని మరచి మాట్లాడడం సిగ్గుచేటని గాంధీనగర్ డివిజన్ బిజెపి నేతలు తీవ్రస్థాయిలో విమర్శించారు.నిజంగా డివిజన్ అభివృద్ధికి కృషి చేసి ఉంటే గడచిన 10 సంవత్సరాలలో కార్పొరేటర్‌గా ఉన్న ముఠాపద్మా నరేశ్, మూడున్నర సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యేగా ముఠాగోపాల్ డివిజన్‌ను ఏ విధంగా అభివృద్ధి చేశారో, ఏమి వెలగబెట్టారో ప్రజల ముందు ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని మంగళవారం గాంధీనగర్‌లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ సీనియర్‌నేతలు శ్రీకాంత్, మంగమ్మ, డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి ఆకుల సురేందర్, ఓబీసీ మోర్చ నేతలు నవీన్, సాయికుమార్, బిజెవైఎం నేతలు ఆనంద్‌రావు, అరుణ్‌కుమార్ మాట్లాడారు. గాంధీనగర్‌డివిజన్ కార్పొరేటర్‌గా ఎ.పావనీ వినయ్‌కుమార్ గెలిచిన రెండు సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి ఏమిటో నిరూపిస్తామని, మీరు చేసిన అభివృద్ధి ఏమిటో చూపిస్తారా అని సవాల్ విసిరారు.

హ్యాపీ బర్త్‌డే



ఎస్. ఎలినా రాజు
తలిదండ్రులు : అంజలిరాజ్, రాజ్‌కుమార్
రాంనగర్

# కంటి వెలుగును విజయవంతం చేయాలి : మంత్రి తలసాని

అడ్డగుట్ట, జనవరి 17 ప్రభాతవార్త: కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్పోరేటర్లు, వైద్య అధికారులు, బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన కార్పోరేటర్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ ఈ నెల 19 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. 100 రోజుల పాటు జరిగే కంటి వెలుగు కార్యక్రమం కోసం నగరంలో 115 టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. 250 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కంటి చూపు వైద్యపరీక్షలు చేసుకోవాలన్నారు. కంటి వెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తాగునీరు, టాయిలెట్స్, కుర్చీలు, టెంట్‌లు వంటి సౌకర్యాలు మెరుగుపర్చాలని అధికారులను ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా డి.ఎం.అండ్ హెచ్‌ఓ. డాక్టర్ వెంకటీ, ఎస్.పి.హెచ్.ఓ.రాజశ్రీ, కార్పోరేటర్లు మహేశ్వరి, కొలను లక్ష్మి, మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి అరుణగౌడ్, తరుణి, బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.


కంటి వెలుగు కార్యక్రమంపై మెడికల్ అధికారులు, కార్పోరేటర్లతో సమావేశమైన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**కులవృత్తులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది : మంత్రి తలసాని**

**కంటోన్మెంట్..** వివిధ రంగాల అభివృద్ధికి పెట్టుబడులు పెట్టేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుకూలంగా ఉందని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సూర్య బెజవాడ ఆధ్వర్యంలో ఇండో కెనడా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మంత్రిని కలిసి వారు చేపడుతున్న కార్యక్రమాలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులపై ఆధారపడిన వారికి ప్రభుత్వం చేయూతనిస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గొర్రెల యూనిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. అదే విధంగా మత్స్యకారులకు ఉచితంగా చేపల పిల్లలను పంపిణీ చేస్తున్నామన్నారు. మంత్రిని కలిసిన వారిలో ఇండో కెనడా కో-ఆర్డినేటర్ త్రిభవన్ ఆనంద్, వికాస్ గుప్త, జోషి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరావు పేట్ బస్తీలో కార్పొరేటర్ పాదయాత్ర


పాదయాత్రలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

అల్వాల్, జనవరి 17 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను ప్రణాళికబద్ధంగా పరిష్కరిస్తున్నామని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం డివిజన్ పరిధిలోని వెంకటరావు పేట్ బస్తీలో కార్పొరేటర్ అధికార యంత్రాంగంతో కలిసి పాదయాత్ర చేశారు. రోడ్లు డ్రైనేజీ వీధి దీపాలు కమ్యూనిటీ హాల్ నిర్మాణం తదితర సమస్యలను ప్రజలు వివరించారు. సమస్యలు అన్నింటికి త్వరలోనే పరిష్కారం చూపుతామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఇఇ ప్రశాంతి ఎలక్ట్రికల్ ఎఇ స్వాతి బిఆర్ఎస్ నేతలు బబిత పట్టాభి విశాల్ కవిత అరవింద్ ఇతరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ కోసం విజయపురి కాలనీలో ప్రత్యేక నిఘాపెట్టిన పోలీసులు

మెట్టుగూడ, జనవరి 17 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగకు ప్రజలు గ్రామాలకు వెళ్లడంతో ముందుగానే సమాచారం తెలుసుకున్న లాలాగూడ పోలీసులు ప్రత్యేక నిఘాపెట్టారు. విజయపురి కాలనీలో పోలీసులు ప్రత్యేక చెక్‌పోస్టును ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘాపెట్టడంతో స్థానికులు పోలీసుల తీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోలేదు. గత వారం రోజుల క్రితం విజయపురి కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధులతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ పెద్దన్న రాజేష్‌గౌడ్ నార్త్‌జోన్ డీసీపీ చందనాదీప్తికి విజయపురి కాలనీలో తాత్కాలిక ప్రత్యేక చెక్‌పోస్టును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో డీసీపీ ఆదేశాల మేరకు లాలాగూడ ఇన్స్‌పెక్టర్ మధులత కాలనీలో 24 గంటల పాటు పోలీసులు ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. దీంతో పోలీసులు పనితీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.


విజయపురికాలనీలో పోలీస్ చెక్‌పోస్టు వద్ద లాలాగూడ పోలీసులు

# 22ను చేగువేరా వారసుల సంఘీభావ సభను విజయవంతం చేయాలి


చేగువేరా వారసుల ఆహ్వాన కటౌట్‌ను ఆవిష్కరిస్తున్న వి.ఎస్.బోస్, ఇ.టి. నర్సింహా

సైఫాబాద్, జవనరి 17 ప్రభాతవార్త: క్యూబాపై అమెరికా యొక్క ఆంక్షలు, చట్టవిరుద్ధమైన, అవమానీయ దిగ్బంధనానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, ఇ.టి.నర్సింహపిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో జరగనున్న క్యూబా సంఘీభావ సభకు ముఖ్యఅతిథులుగా విచ్చేస్తున్న విప్లవ యోధుడు చేగువేరా కుమార్తె డా.అలైద గువేరా, మనుమరాలు ప్రొఫెసర్ ఎస్థిఫినా గువేరాల స్వాగత కటౌట్లను మంగళవారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ ఎదుట వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వి.ఎస్.బోస్ మాట్లాడుతూ అమెరికా క్యూబాకు వ్యతిరేకంగా ప్రచారాలు చేయడం, అంతర్గత విధ్వంసం సృష్టించడం దారుణమన్నారు. సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులను సమర్థవంతంగా ఎదుర్కొంటు భవిష్యత్తు తరాలకు సోషలిస్ట్ వారసత్వాన్ని అందించేందుకు కృషి చేస్తున్న క్యూబాను ఆయన అభినందించారు. ఇ.టి.నర్సింహా మాట్లాడుతూ సామ్యవాద ప్రజాస్వామ్య ప్రగతిశీల శక్తులు రాజకీయ పార్టీలు ఏకమై ఈ నెల 22న నగరంలోని రవీంద్రభారతిలో క్యూబా సంఘీభావ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభకు ప్రముఖ విప్లవ కారుడు చేగువేరా వారసులు ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారని చెప్పారు. ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, నగర నాయకులు ఎస్.ఛాయాదేవి, స్టాలిన్, నేర్లకంటి శ్రీకాంత్, బోడ్డుపల్లి కిషన్, కంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి నిరంతరం కృషి


5వ వార్డు కాకగూడలో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న బోర్డు సభ్యుడు రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్, జనవరి 17 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. బిజెపి బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం 5వ వార్డులోని బాలాజీ కాలనీ, కాకగూడ ప్రాంతాల్లో పర్యటించి లక్షలాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజల మన్నలను పొందాలి

హైదరాబాద్, జనవరి 17 ప్రభాతవార్త: సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజల మన్నలను పొందాలని జలమండలి అధికారులకు విజయనగర్ నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం డివిజన్‌లోని ఈడెన్ గార్డెన్ ప్రక్కనే ఉన్న లైన్‌లో జలమండలి అధికారులు చేపట్టిన పైప్‌లైన్ పనులను ఆమె పర్యవేక్షించి మాట్లాడారు. సకాలంలో మంచినీటి పైప్‌లైన్ పనులు పూరైతే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అధికారులను ప్రజలు అభిమానాలతో ముంచెత్తుతారని ఆమె చెప్పారు. పనులు అలస్యంగా జరిగితే ప్రజల నుంచి విమర్శలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ సందర్బంగా ఆమె పనులు ఎన్నిరోజుల్లోగా పూర్తి చేస్తారని కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు సన్యాసిరావు, మహేందర్‌రెడ్డి, బిజెపి నాయకులు మహేష్, జైస్వాల్, మల్లేష్, హితేష్, కాలనీవాసులు డాక్టర్ ఆర్.ఎం. సాంబు, రామనివాస్, నర్సింగ్‌లాల్, సుమేష్, చావ్లా తదితరులు పాల్గొన్నారు.


జలమండలి అధికారులతో మాట్లాడుతున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

## హోంమంత్రి మహమూద్ అలీని కలిసిన బెంగాలీ సమితి ప్రతినిధులు



చార్మినార్, జనవరి 17 ప్రభాతవార్త : పాతబస్తీ ఘాన్సీ బజార్ డివిజన్‌కు చెందిన తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్ ఆధ్వర్యంలో పలువురు మంగళవారం రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీని కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బెంగాలీ సమితికి చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్ల పంపిణీ

చిక్కడపల్లి, జనవరి 17 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్, రామ్‌నగర్, బోలక్‌పూర్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో నాయిని ఫౌండేషన్ అధినేత వి.శ్రీనివాస్ రెడ్డి, విఎస్ఎస్ యువసేన, బిఆర్ఎస్ నేతలు రేషంమల్లేష్, సిరిగిరి శ్యామ్, సిరిగిరి కిరణ్, పున్న సత్యనారాయణ ఆధ్వర్యంలో పేదలకు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

## శరద్ యాదవ్ మరణం బిసి వర్గాలకు తీరని లోటు

**ఫ్రొఫెసర్ కంచె ఐలయ్య**

హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త: ఓబిసి, మహిళా రిజర్వేషన్లకు శరద్ యాదవ్ చేసిన పోరాటానికి దేశంలోని బిసి వర్గాలకు ఎప్పటికీ గుర్తుంటాయని ఆయన మరణం బిసి వర్గాలకు తీరని లోటని ప్రొఫెసర్ కంచె ఐలయ్య అన్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శరద్‌యాదవ్ సంస్మరణ సభ నిర్వహించారు. కంచె ఐలయ్య అధ్యక్షతన జరిగిన ఈసభకు మాజీ ఎంపి అజీజ్‌పాషా, విహెచ్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ రామ్ సింగ్ శరత్ యాదవ్, మూలాయంసింగ్ యాదవ్‌లు గొప్ప సామాజిక పోరాట యోధులు అన్నారు. శరత్ యాదవ్ లాంటి వ్యక్తి ప్రెసిడెంట్ అయ్యింటే దేశ ముఖచిత్రం మ ఆరేదన్నారు. ఆయనకు సొంతిళ్లు కానీ, సొంత ఆస్తులు కానీ లేవన్నారు. బతికినన్ని రోజులు అంబేడ్కర్, జ్యోతిరావు పూలే సిద్దాంతాలతో బ్రతికిన గొప్ప సామాజిక యోధుడు శరద్ పవార్ అన్నారు. దేశంలోని బిసి లీడర్లందరూ ఆయన స్ఫూర్తితో సామజిక ఉద్యమాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.


సమావేశంలో మాట్లాడుతున్న కంచె ఐలయ్య తదితరులు

# పంజాగుట్ట చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహం పెట్టాల్సిందే

**పలు రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాల తీర్మాణం**


సమావేశంలో మాట్లాడుతున్న గద్దర్, విహెచ్, మల్లురవి తదితరులు

హైదరాబాద్, జనవరి 17,ప్రభాతవార్త: పంజాగుట్ట చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహాన్ని పెట్టాల్సిందేనని పలు రాజకీయ,ప్రజా, దళిత సంఘాలు తీర్మాణం చేశాయి. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో దళిత సంఘాల జేఏసీ చైర్మన్ ఎస్.రాజు వస్తాద్ అధ్యక్షతన అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. దీనికి ప్రజాగాయకుడు గద్దర్, కాంగ్రెస్ నేతలు విహెచ్. మల్లురవి, సంపత్, రాములు నాయక్ లతో పలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గద్దర్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల ఆరు నెలలకుపైగా అంబేడ్కర్ విగ్రహం విగ్రహం నెలకొల్పాలని పోరాటం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమ న్నారు. ఇప్పటికైనా జైబీమ్ కార్యకర్తల పోరాటానికి గౌరవమిచ్చి వెంటనే అంబేడ్కర్ విగ్రహాన్ని నెలకొల్పాలన్నారు. వి.హనుమం తరావు మాట్లాడుతూ కోర్టు తీర్పు మేరకు ప్రభుత్వం విగ్రహ ఏర్పాటుకు సన్నదం కావాలని అందుకు సిఎస్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు.జెబి రాజు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుంచి ఉద్యమం జరుగుతున్నా ప్రభుత్వం స్పదించ కపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ నేత మల్లురవి మాట్లాడుతూ పంజాగుట్టలో అంబేడ్కర్ విగ్రహం పెట్టేవరకు జరిగే ఉద్యమాలకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందన్నారు. ఈసందర్భంగా విగ్రహ ఏర్పాటుకు దళిత సంఘాల నేత జెబి రాజు తీర్మాణం ప్రవేశపెట్టగా అన్ని పక్షాల నేతలు మద్దతు తెలిపారు. ఈసమావేశంలో కాంగ్రెస్ నేతలు సంపత్, కోదండరెడ్డి, దళిత సంఘాల నేతలు మహేష్‌రాజ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మనువాదానికి మధ్య జరుగుతున్న సంఘర్షణలో ఎంతో మంది అమరులయాయరు

**రోహిత్ వేముల 7వ వర్ధంతి సభ**


ప్రసంగిస్తున్న అఖిలభారత దళితసేన అధ్యక్షుడు జెబి.రాజు

చిక్కడపల్లి, జనవరి 17 ప్రభాతవార్త: మనువాదానికి మధ్య జరుగుతున్న సంఘర్ణణలో ఎంతో మందిది అమరులయ్యా రని, అందులో ఒకరు రోహిత్ వేముల అని అన్నారు. 2016 జనవరి 17న రోహిల్ వేములను హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో వ్యవస్థీకృత హత్యకు గురిచేశారని, అంబేద్కర్ ఐడియాల జీని కేంద్రంగా చేసుకుని పనిచేస్తున్న అంబేద్కర్ స్టూడెంట్ అసొసియేషన్‌కు మనువాద ఐడియాలజీ కోసం ఎంతో పనిచేస్తున్న ఏబీవీపీకి మధ్య జరిగిన ఘర్షణలో రోహిత్ అమరుడయ్యాడని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రోహిత్ వేములను స్మరించుకుందాం, తెలంగాణలో అంబేద్కర్‌వాదులు, హేతువాదులు, నాస్తికవాదులపై దాడులను ఖండిద్దాం పేరుతో కుల అసమా నతల నిర్మూలనా పోరాట సమితి ఆధ్వర్యంలో రోహిత్ వేముల 7వ వర్ధంతి సభ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గురిమిళ్ళ రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో అఖిలభారత దళితసేన అధ్యక్షుడు జెబి.రాజు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కెవై.రత్న, సావిత్రిభాయ్ పూలే మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గన్నారపు సృజన, తెలంగాణ సామాజిక ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్రన్న కోకన్వీనర్ తలారి నరేశ్, టియుసిఐ రాష్ట్ర నాయకులు గడ్డం సదానందం, కెఎన్‌పిఎస్ ఆలిండియా కన్వీనర్ బందారు లక్ష్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.చక్రవర్తి, అంబ్కేదర్ సంఘం నేత గౌరిగల్ల కృష్ణ, కులనిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి.వాహీద్ పాల్గొన్నారు.

## పాతబస్తీ ఐటిఐని సందర్శించిన డిజిటి తలోజిత్ శెట్టి


పాతబస్తీ ఐటిఐను డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ మినిస్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్‌ను సందర్శించిన తలోజిత్ శెట్టి

చార్మినార్, జనవరి 17 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ రంనాస్‌పురలో ఉన్న ఓల్డ్ సిటీ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ)ను మంగళవారం డైరెక్టర్ జనరల ఆఫ్ ట్రైనింగ్ మినిస్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ తలోజిత్ శెట్టి ఎపి,తెలంగాణ స్కిల్ డెవలప్ మెంట్ రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావుతో కలిసి సందర్శించారు.పాతబస్తీ ప్రభుత్వ ఐటిఐలో ఉన్న అన్ని ట్రేడ్స్‌లను పరిశీలించిన అనంతరం ఆమె విద్యార్థులను కలిసి వారు నేర్చుకున్న శిక్షణ గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా డిజిటి తలోజిత్ శెట్టి మాట్లాడుతూ బిడిఎల్ తరుపున సిఎస్ఆర్ నిధులతో ఐటిఐ అభివృద్ధికి అన్ని విధాల సహాయం పడుతున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.భవిష్యత్తులో కూడ మరిన్ని సిఎస్ఆర్ నిధులు ఇచ్చి పాతబస్తీ ఐటిఐ అభివృద్ధికి బిడిఎల్ సహకరిం చాలని ఆమె కోరారు.బిడిఎల్ అసిస్టెంట్ మేనేజర్,ఐటిఐ ఐఎంసి కమిటి చైర్మన్ చిన్న మాట్లాడుతూ డిజిటి కోరిన విధంగా బిడిఎల్ యాజయాన్యంతో మాట్లాడి ఐటిఐకు సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయటానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్‌డిపార్టుమెంట్ ఎస్వీకె నగేష్,జెడి ఎస్.రాజా,డిడి నర్సయ్య,ఆర్‌డిడి చంద్రశేర్,ఐటిఐ ప్రిన్సిపాల్ ఎస్.రేణుక, పలువురు పాల్గొన్నారు.

## కంటి వెలుగు ప్రారంభోత్సవంలో పాల్గొనాలి

హైదరాబాద్, జనవరి 17 ప్రభాత వార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభోత్సవంలో పాల్గొనాలని రిజినల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ వేల్ఫేర్ ట్రైనింగ్ సెంటర్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (కోఠి) మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం పలికారు. ఈ మేరకు మంగళవారం ఆయన అంబర్‌పేట నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పోరేటర్ ఉమారాణిని కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ నెల 19వ తేదీన విక్రమ్‌నగర్ కమ్యూనిటిహాల్‌లో కంటి వెలుగు ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## భార్యను కొట్టడం, సంఘంలో ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తికి 5 రోజుల జైలు

చిక్కడపల్లి, జనవరి 17 ప్రభాతవార్త: కట్టుకున్న భార్యను విపరీతంగా కొట్టడం, సంఘంలో అందరిని ఇబ్బందులకు గురిచేస్తున్న ఓ వ్యక్తిని చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. స్థానిక ఎస్ఐ సందీప్‌రెడ్డి తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బాగ్‌లింగంలపల్లి పాలమూరు బస్తీకి చెందిన మహ్మద్ సాజిద్ అన్వర్(30) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అతడిపై సెక్షన్ 70(బి), 323 ఐపీసీ సీపీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా న్యాయమూర్తి కె.మహేందర్ వాదనలు విన్న అనంతరం మహ్మద్ సాజిద్‌కు 5 రోజుల పాటు సాధారణ జైలుశిక్షకుతీర్పును ఇచ్చారు. స్థానిక ఇన్‌స్పెక్టర్ ఎన్.సంజయ్‌కుమార్ పర్యవేక్షణలో పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు జరిపారు. ఈ సందర్భంగా సిఐ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో ఎవరైనా చిన్న నేరాలతో పాటు ఎటువంటి నేరాలకు పాల్పడినా సహించేది లేదని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అతిక్రమిస్తే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

# ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య



ధర్నాచౌక్, జనవరి 17, ప్రభాతవార్త: ప్రేమ విఫలమై, మద్యానికి బానిసైన యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం కవాడిగూడ రోటరీ కాలనీకి చెందిన జయసూర్య (25) ప్రైవేట్ కంపెనీలో పనిచేసేవాడు. పదిహేను రోజుల క్రితం జయసూర్య కుటుంబం గాజుల రామారంలో ఇల్లు తీసుకుని అక్కడకు వెళ్లిపోయారు. శనివారం జయసూర్య తన పాత స్నేహితులను కలిసి వస్తానని చెప్పి కవాడిగూడలోని పాత ఇంటికి వచ్చాడు. సోమవారం రాత్రి అయినా జయసూర్య తిరిగి ఇంటికి రాకపోవటం, ఫోన్ చేసినా ఎత్తకపోవటంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు మంగళవారం ఉదయం కవాడిగూడ ఇంటికి వచ్చారు. ఇంటి తలుపులు వేసి ఉండటంతో, ఎంత పిలిచినా జయసూర్య తలుపుతీయలేదు. స్థానికుల సాయంతో తలుపు పగులకొట్టి చూడగా జయసూర్య సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. మూడు సంవత్సరాల క్రితం ప్రేమ విఫలం అవటంతో అప్పటి నుండి మద్యానికి బానిసయ్యాడని, ఇటీవల ప్రేమించిన ఆమెకు వేరే వారితో పెళ్లి అవటంతో మనస్థాపానికి గురై, జయసూర్య ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చునని కుటుంబసభ్యులు భావిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ తెలిపారు.






**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
**మూసాపేట సర్కిల్-23**

**32/GHMC/MPT-23/EE/2022-23,** **తేది: 17.01.2023**

క్రింది ఐటమ్‌లకు కొటేషనులు కోరబడుతున్నవి:- 1) పిల్లల క్రీడా సామగ్రిలు: టవర్ MAPS డక్ MGR, సిట్టింగ్ MGR SEE-SAW సింగిల్, SEE-SAW డబుల్, హార్స్ SEE-SAW, డొనాల్డ్ డక్ రైడర్, మేజిక్ రైన్‌బో, క్రాలింగ్ టన్నల్, రాక్ అండ్ నెట్ క్లైంబర్, బ్యాలన్సింగ్ బ్రిడ్జి, మల్టీ క్లైంబర్, రివాల్వింగ్ సపోర్ట్ ప్లాట్‌ఫాం MGR స్పైరల్ టన్నల్ స్లైడ్, స్పైడర్ నెట్, ఫ్రగిత్ నెట్, టార్జన్ స్వింగర్, హారిజాంటల్ ల్యాడర్, ట్విస్టెడ్ క్లైంబర్, మంకీబార్, డబుల్ స్లైడ్, డబుల్ కర్వ్‌స్లైడ్, స్పైరల్ స్లైడ్, డబుల్ వేవ్ స్లైడ్. 2) ఓపెన్ జిమ్ సామగ్రిలు: స్కై వాకర్, ఎలిప్టికల్ మెషీన్, చెస్ట్ ప్రెసర్, లెగ్‌ప్రెస్, డబుల్ క్రాస్ వాకర్, షోల్డర్ ప్రెస్, చెస్ట్ ప్రెస్, లెగ్ కర్ల్, షోల్డర్ ప్రై సింబల్, AB బోర్డ్ డయస్, లెగ్ ఎక్స్‌టెన్షన్, బాటమ్ చెస్ట్ పుల్, స్టీటింగ్ ట్విస్టర్ మరియు SBR టైల్ ఫ్లోరింగ్. 3) స్టేషనరీ ఐటమ్‌లు: ఫుల్ స్కేప్ పేపర్, A4 సైజ్ పేపర్, ఫైల్ బోర్డ్‌లు, ఫైల్ ట్యాగ్‌లు, స్టాప్లర్ (పెద్దసైజు) స్టాప్లర్ (మీడియం సైజ్) స్టాప్లర్ పిన్స్, పెద్దసైజ్, స్టాప్లర్ పిన్స్ చిన్నసైజ్, పేపర్ ఫ్లాగ్స్, బ్లూపెన్స్, రెడ్‌పెన్స్, పెన్సిల్స్ & ఇరేసర్‌లు, హైలైటర్, గమ్ బ్యాటిల్, ఫెవిస్టిక్స్, సెల్లోటేప్. గమనిక: i) 23.01.2023 మ.03.00 గం.ముందుగా, పై ఐటమ్‌లకు సంబంధించిన నిర్దేశిత వివరాలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సర్కిల్-23) జనతానగర్, మూసాపేట-500018 నుండి కార్యాలయ పనివేళలలో సేకరించుకొనవలెను. ii) కోట్ చేసిన ఐటమ్‌ల పూర్తి నిర్దిష్టతలను సంస్థ/ఏజెన్సీల లెటర్‌హెడ్‌పై GHMC, సర్కిల్-23, మూసాపేట, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయానికి 24.01.2023న మ.03.00 గం.వరకు లేదా ముందుగా. వివరమైన స్పెసిఫికేషన్ ప్రకారం సీల్డు కొటేషనులు దాఖలు చేయవలెను. iii) కోట్ చేసిన రేట్ పై GST 18% అదనంగా ఉంటుంది. iv) లెటర్ ప్యాడ్‌పై GST నంబర్ తప్పక పేర్కొనవలెను.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మూసాపేట సర్కిల్-23, GHMC

DIPR.No.11500-PP/CL/Advt/1/2022-23, తేది: 17.01.2023

**జిల్లా కోర్టు ప్రాంగణంలో గల పాత పాడైపోయిన వాహనములు**

21.01.2023 తేదీన క్రింద పేర్కొన్న ఆస్తులు, ప్రజా వేలం నిమిత్తం ఉంచబడినట్లు ఈ ప్రకటన తెలియచేస్తోంది. కేసులలో జప్తు చేయబడిన ఈ ఆస్తులు చాలా కాలం నుంచి ఏ వ్యక్తీ క్లెయిమ్ చేయలేదు. ఆ జాబితా ఈ క్రింది విధంగా ఉంది.

| క్ర. సం. | వాహనం నం. | నమూనా | వాహన రకం | రంగు | RTO రిపోర్టు | క్రైమ్ సం. | ఫైనాన్స్ వివరాలు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | AP 11 TA 0199 | | ఆటో రిక్షా | ఎల్లో | | లేదు | |
| 2 | AP 28 AF 4634 | | క్వాలీస్ | వైట్ | | లేదు | |
| 3 | AP 10 6885 | | బజాజ్ స్కూటర్ | బ్లూ | | 168/11 | |
| 4 | AP 09 AN 8977 | | హీరో హోండా ప్యాషన్ | బ్లాక్ | | | |
| 5 | AP 28 BE 1202 | | బజాజ్ డిస్కవర్ | బ్లూ | | దుండిగల్ PS | |
| 6 | AP 03691 | | బజాజ్ స్కూటర్ | గ్రీన్ | | | |
| 7 | AP 29 BN 8303 | | ప్యాషన్ ప్రో | బ్లూ | | 305/14 | |
| 8 | AP 09 CG 1284 | | పల్సర్ | రెడ్ | | | |
| 9 | CG 04 ZK 8726 | | రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ | సిల్వర్ | | | |
| 10 | AP 22 S 1026 | | సుజికి స్ప్రింగ్ | బ్లాక్ | | 310/15 | |
| 11 | AP 12 M 6048 | | బజాజ్ డిస్కవర్ | బ్లూ | | | |

అందువలన, రంగారెడ్డి కోర్టు కాంప్లెక్స్ ప్రాంగణంలో 21.01.2023న సా.5.00 గం. నుండి నిర్వహిస్తున్న బహిరంగ వేలంలో పాల్గొనవలసినదిగా ప్రజలను లేదా ఆస్తుల యజమానులకు ఇందుమూలముగా తెలియచేయడమైనది.

సంప్రదించవలసిన నం: 9490231530, సీనియర్ సూపరింటెండెంట్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కార్యాలయం, రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్ వద్ద

**పాత పాడైన ఫర్నీచర్ (స్క్రాప్)**

21.01.2023 తేదీన క్రింద పేర్కొన్న ఆస్తులు, ప్రజా వేలం నిమిత్తం ఉంచబడినట్లు ఈ ప్రకటన తెలియచేస్తోంది. కేసులలో జప్తు చేయబడిన ఈ ఆస్తులు చాలా కాలం నుంచి ఏ వ్యక్తీ క్లెయిమ్ చేయలేదు. ఆ జాబితా ఈ క్రింది విధంగా ఉంది.

| వ.నెం. | ఐటమ్స్ | మొత్తం సం. |
|---|---|---|
| 1 | ప్లాస్టిక్ చైర్స్ | 61 |
| 2 | S టైప్ చైర్స్ | 110 |
| 3 | ఐరన్ టేబుల్స్ | 08 |
| 4 | కూలర్స్ | 04 |
| 5 | S టైప్ కుషన్ చైర్స్ | 25 |
| 6 | 4 సీటర్ ఐరన్ చైర్స్ | 13 |
| 7 | ఐరన్ అల్మారా డోర్స్ | 02 |
| 8 | ఐరన్ బాక్సెస్ | 03 |
| 9 | యూజ్డ్ మి స్టాండ్ | 01 |
| 10 | ఐరన్ బకెట్స్ | 03 |
| 11 | ఐరన్ ట్రేస్ | 04 |
| 12 | ఐరన్ జాలీ | 03 |
| 13 | పాత టేప్ రికార్డర్ | 01 |
| 14 | UPS | 03 |
| 15 | పాత TV | 01 |
| 16 | టేబుల్ ఫ్యాన్ | 01 |
| 17 | టైప్ మిషన్ | 11 |
| 18 | సీవింగ్ మిషన్ | 01 |
| 19 | వాటర్ స్టీల్ బిందెలు | 02 |

అందువలన, రంగారెడ్డి కోర్టు కాంప్లెక్స్ ప్రాంగణంలో 21.01.2023న సా.5.00 గం. నుండి నిర్వహిస్తున్న బహిరంగ వేలంలో పాల్గొనవలసినదిగా ప్రజలను లేదా ఆస్తుల యజమానులకు ఇందుమూలముగా తెలియచేయడమైనది.

సంప్రదించవలసిన నం: 9490231530, సీనియర్ సూపరింటెండెంట్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కార్యాలయం, రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్ వద్ద

**BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC) RANGA REDDY REGION:: HYDERABAD.**

**Case no. 895/MSEFC/2020**

**Dispute Between:**

**M/s. Sri Balaji Maxmail Pvt Ltd, D No.1-8-515/1/2, Water tank lane, Vijayalakshmi Residency, Prakash Nagar, Begumpet, Hyderabad-16. ....CLAIMANT**

**Vs**

**M/s. Unique Inflatables Ltd, No 489, Road No 12, Banjara Hills, Hyderabad-500034. ....RESPONDENT**

**NOTICE**

The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Arbitration as per MSMED Act of 2006. Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-34, Second Floor, Integrated District Offices Complex (IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District-Pin code-501510 on 21-01-2023 at 12.30 PM. In case of non-compliance, the said claim will be decided on merits by Council.

**// BY ORDER OF THE CHAIRMAN MSEFC: RANGA REDDY //**

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD – II, 1st Floor Triveni Complex, Abids, Hyderabad-500001.**

**Case No OA 811 OF 2022**

Summons under subsection (4) of section 19 of the Act, read with sub rule (2A)of rule 5 of the debt recovery tribunal (procedure) rules 1993

**BETWEEN;**
**Union Bank of India**
Balanagar Branch ...APPLICANT
**AND**
**Sri Ramanna Lukka** and another ...DEFENDANTS

To
**1. Sri Ramanna Lukka**, S/o. L. Srinivasa Rao,
**2. Smt. Nagalakshmi,** W/o. Sri. Ramanna Lukka, Both R/o. **a.** H.No. 5-5-35/290/A, Mytri Nagar, Behind Metro Shopping Mall, Kukatpally, Hyderabad-500072. **b.** Flat No. 402( Fourth Floor) Swapna Sree Residency, H.No. 5-35-322, On Plot No. 90, Sai Baba Colony, Phase-I, Mytrinagar, Kukatpally, Hyderabad-500072.

**SUMMONS /SUB SITUATED SERVICE BY WAY OF PAPER PUBLICATION**

**SUMMONS**

WHEREAS OA 811 / 2022 was listed before Hon'ble Presiding officer/Registrar on 12-01-2023.

Whereas, this Hon'ble Tribunal is pleased to issue Summons / Notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs. 24,65,832.32ps ( Rupees Twenty Four Lakhs Sixty Five Thousand Eight Hundred Thirty Two and Thirty Two Paise Only).**

In accordance with sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under: -
(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of your business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Registrar, on **28-02-2023** at 10:30 A.M. failing which the application shall be heard and decided in your absence.

**GIVEN UNDER MY HAND AND SEAL OF THIS TRIBUNAL ON THIS THE 17th DAY OF JANUARY, 2023.**

**Signature of the authorized officer to issue summons**

**M/s. SANGEETA JAISWAL,** Advocate, # 12-8-170, Mettuguda, Secunderabad.

# బాలాపూర్ పెద్ద చెరువును సుందరీకరించి ఆహ్లాదకరంగా తయారు చేస్తాం : సబితారెడ్డి



బాలాపూర్ పెద్ద చెరువును పరిశీలిస్తున్న మంత్రి సబితారెడ్డి

**సరూర్‌నగర్, జనవరి 17 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ పెద్ద చెరువును సుందరీకరించి ఆహ్లాదకరంగా తయారు చేస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. సుందరీకరణ పనులు ప్రారంభమైన నేపథ్యంలో మంగళవారం ఆమె బాలాపూర్ గ్రామానికి చెందిన బడంగ్‌పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కో-ఆప్షన్ సభ్యుడు గుండోజు రఘునందనచారి, నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, కళ్ళెం ఎల్లారెడ్డి, జూకంటి సురేష్‌గౌడ్, కొప్పుల రాజు, తిమ్మని గిరీష్, అత్తాపురం శ్రీనివాస్‌రెడ్డి, వెంకటాపూర్ పాత గ్రామ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ బొర్ర జగన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పోరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులతో కలిసి బాలాపూర్ పెద్ద చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా కట్ట వెడల్పు అభివృద్ధి పనులు, బతుకమ్మ, గణేష్ నిమజ్జన ఘాట్ తదితర పనులను పర్యవేక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాలాపూర్ పెద్ద చెరువును ఎవ్వరూ ఊహించని రీతిలో సుందరంగా తయారు చేస్తామన్నారు. వాకింగ్ ట్రాక్, విద్యుత్ దీపాలు, పచ్చదనంతో తీర్చిదిద్దుతామని మంత్రి వివరించారు. సదరు పనులను దశలవారీగా చేయించి ప్రజలకు చెరువును అందుబాటులోకి తెస్తామని సబితారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, పెద్దబావి ఆనంద్‌రెడ్డి, సూర్ణగంటి అర్జున్, యాతం పవన్ యాదవ్, పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, బొర్ర మాధవరెడ్డి, అరవింద్‌గౌడ్, హరిగౌడ్, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు ఆఫీసుపై అధనపు అంతస్థు నిర్మాణం : బన్నాల గీత



చిలుకానగర్ వార్డు కార్యాలయం పైఅంతస్తు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, జనవరి 17 ప్రభాతవార్త :** చిల్కుకానగర్ వార్డు కార్యాలయం అధనపు అంతస్తు పనులను మంగళవారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పాటించాలని, త్వరలోనే పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని సూచించారు. డివిజన్ సమస్యలు తెలియజేసేందుకు వార్డుకార్యాలయం ఎంతో అవసరమన్నారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ నిఖిల్‌రెడ్డి, ఎఇ రాజ్‌కుమార్, బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, కె.జగన్, రామానుజం, బింగి శ్రీనివాస్, అశోక్‌చారి, సంతోష్, బాలు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిస్ట్ క్లిక్ ది ప్రీ స్కూల్లో సంక్రాంతి సంబరాలు



సంక్రాంతి సంబరాల్లో చిన్నారులు

**ఎల్.బి.నగర్, జనవరి 17 ప్రభాతవార్త :** ఆర్టిస్ట్ క్లిక్ ది ప్రీ స్కూల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తపేటలోని ఆర్టిస్ట్ క్లిక్ ది ప్రీ స్కూల్లో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి సంబరాల్లో పాల్గొన్నారు. పాఠశాల ఫౌండర్, ప్రిన్సిపాల్ ఎం.నీలిమ, కో-ఫౌండర్ చక్రీజాక్సన్‌ల ఆధ్వర్యంలో భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల ఔన్నత్యాన్ని చాటుతూ పెద్ద ఎత్తున అలంకరణ చేశారు. అనంతరం చిన్నారులను భోగి పండ్లతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గాలిపటం ఎగుర వేస్తూ భవనంపై నుండి పడి మృతి



మృతుడు నాగార్జున

**సరూర్‌నగర్, జనవరి 17 ప్రభాతవార్త:** గాలి పటం ఎగరవేస్తూ ప్రమాదవశాత్తు ఓ లేబర్ భవనం పై నుండి కింద పడి మృతి చెందిన మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్‌పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డి కథనం ప్రకారం హస్తినాపురం విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కాలనీకి చెందిన ప్రకాశం జిల్లా వాసి అయిన లేబర్ పనిచేసే కట్టి నాగార్జున (33) సోమవారం నిర్మాణంలో ఉన్న ఆరంతస్తులభవనం పైన పిల్లలతో కలిసి పతంగులు ఎగురవేస్తూ ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. దీంతో తీవ్ర గాయాలపాలైన నాగార్జున అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న మీర్‌పేట్ పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని పంచనామా చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



చైతన్యపురి డివిజన్ రజక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను చైతన్యపురి మాజీకార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నిరంజన్, పోచిరెడ్డి, అంజయ్య, గోపాల్, శ్రీను, నాగరాజు, యాకన్న పాల్గొన్నారు.
(ఎల్.బి.నగర్, ప్రభాతవార్త)

## ఎస్సీ స్టడీ సర్కిల్‌లో పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

**మలక్‌పేట, జనవరి 17 ప్రభాతవార్త:** నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు సన్నదమవుతున్నవారికి రంగా రెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీసర్కిల్లో గ్రూప్-2,3,4 తదితర పోటీ పరీక్షలకు మూడు నెలలపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకోసం ఉద్యోగాలకు సిద్ధమవుతున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఎస్సీ యువత నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జె.రామారావు, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా.కె.సుచరిత రాయ్ వివరాలు వెల్లడించారు. ఆసక్తిగలవారు www.tsstudycircle.co.In ద్వారా ఈ నెల 17 నుంచి 31లోగా దరఖాస్తు చేయనుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 6న శిక్షణ ప్రారంభించి 3నెలల వరకు తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. శిక్షణార్థులకు మెటీరియల్ అందజేస్తామని వెల్లడించారు. వివరాలకు 9390351016, 9000919109, tsscstudycirclerrdist@gmail.comలో సంప్రదించాలని కోరారు.

## కలుషిత మంచినీటి సరఫరాను అరికట్టండి: ధీరజ్‌రెడ్డి



సమస్యను పరిశీలిస్తున్న ధీరజ్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జనవరి 17 ప్రభాతవార్త:** మంచినీటిలో కలుషితం ఏర్పడి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని మహేశ్వరం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వీరన్నగారి ధీరజ్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌కెపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ ఫేస్-2లో డ్రైనేజీలైన్ మురికినీరు మంచినీటి పైప్‌లైన్లో కలుస్తున్నాయని స్థానికులు ధీరజ్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అందుకు స్పందించిన ధీరజ్‌రెడ్డి మంగళవారం సమస్య గురించి జలమండలి అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ధీరజ్‌రెడ్డి మాట్లాడుతూ కాలనీల్లో ప్రతిరోజు డ్రైనేజీ లైన్ లీకేజీ సమస్యతో బాధపడుతున్నారని మంచినీటి పైపు లీకేజీ జరగడంతో మంచినీటిలో డ్రైనేజీ కలువడంతో కాలనీవాసులు నిరంతరం వ్యాధులు సోకుతున్నాయని తెలిపారు. పరిస్థితిని సమీక్షించి వెంటనే నూతన పైప్‌లైన్ నిర్మాణం పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు రాములుయాదవ్, నాయకులు సతీష్, నర్సింహా, కృష్ణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సందీప్‌రెడ్డి అంతిమ యాత్రలో పాల్గొన్న ఎంపీ కోమటిరెడ్డి



అంత్యక్రియల్లో పాల్గొన్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, శాయిజన్ శేఖర్ తదితరులు

**తార్నాక, జనవరి 17 ప్రభాతవార్త:** కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముసలి సందీప్‌రెడ్డి అకాల మరణం తమను తీవ్రంగా కలచివేసిందని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాచారంకు చెందిన సందీప్‌రెడ్డి అంత్యక్రియలు మంగళవారం నిర్వహించారు. సందీప్‌రెడ్డి అంతిమ యాత్రలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు, బీఎల్ఆర్ చారిటబూల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్‌తో పాటు పులువురు ప్రముఖులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతిని తెలిపారు. అదేవిదంగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, కార్పోరేటర్ శాంతి సాయి జన్ శేఖర్, మల్లాపూర్ కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు అంత్యక్రియలో పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ల పంపిణీ



క్యాలెండర్ల పంపిణీ చేస్తున్న రవికుమార్ తదితరులు

**మలక్‌పేట, జనవరి 17 ప్రభాతవార్త:** మలక్‌పేట శ్రీ పోచమ్మ దేవాలయంవద్ద ఉత్సవ కమిటీ ఛైర్మన్ చౌకి రవికుమార్, బిజెపి గ్రేటర్ కార్యదర్శి చీపురు రాజారావుగౌడ్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్లను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని శ్రీ పోచమ్మ అమ్మవారిని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రేవంత్‌రెడ్డిని యువసేన అధ్యక్షుడు తమ్మి గొండ రాజు, డాక్టర్ లక్ష్మణ్, యాదగిరి, సాయిలుగౌడ్, దుర్గప్ప, రాజేష్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకృతి ఆధ్వర్యంలో వైభవంగా ఎల్‌వి ప్రసాద్ పురస్కార ప్రధానోత్సవం



పురస్కారాన్ని అందుకుంటున్న నందమూరి బాలకృష్ణ

**వనస్థలిపురం, జనవరి 17 ప్రభాతవార్త:** ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో బంజారాహిల్స్ ప్రసాద్ లాబ్స్‌లో ఎల్‌వి ప్రసాద్ 116 వ జయంతి సందర్భంగా ఆకృతి సంస్థ ఎల్‌వి ప్రసాద్ పురస్కార ప్రధానోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ పురస్కారం స్వీకరించి భావోద్వేగంతో ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డా. కె.వి.రమణ పురస్కారం ప్రధానం చేసి మాట్లాడుతూ ఎల్వీ ప్రసాద్ సంపాదించిన ప్రతి పైసా తిరిగి సినిమాకే ఖర్చు పెట్టారని అన్నారు. ఎల్‌వి ప్రసాద్ స్థాపించిన కంటి ఆస్పత్రి ప్రపంచంలోనే అత్యుత్తమ ఆస్పత్రిగా పేరు పొందిదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి. సి. కమిషన్ ఛైర్మన్ డా. వకులాభరణం కృష్ణ మోహన్‌రావు, సీల్ వెల్ కార్పొరేషన్ చైర్మన్ బండారు సుబ్బారావు, ఎల్‌వి రమేష్ ప్రసాద్, ఆకృతి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో కంటి వెలుగు ఏర్పాట్లపై అధికారుల సమీక్ష



ఉప్పల్‌లో కంటి వెలుగు ఏర్పాట్లు పరిశీలిస్తున్న డిసి అరుణకుమారి, ఇతర అధికారులు

**ఉప్పల్, జనవరి 17 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్‌లో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేసేందుకు అధికారులు కృషిచేయాలని డిసి అరుణకుమారి సూచించారు. ఈ మేరకు మంగళవారం కంటి వెలుగు నిర్వహించే కేంద్రాలను వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిసి అరుణకుమారి, మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. సౌందర్యలత, బోగ ప్రకాష్, డిఇ నిఖిల్‌రెడ్డి పలువురు వైద్య సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 19వ తేది నుంచి జూన్ 30వ తేదివరకు వంద రోజులపాటు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని, ప్రతి శని, ఆదివారం, ప్రభుత్వ సెలవు దినాలలో కేంద్రాలు పనిచేయవని తెలిపారు. బస్తీలలో నివసించే ప్రజలు విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని, పరీక్షల అనంతరం అర్హులైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందజేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని రావాలని తెలిపారు. చిలుకానగర్ ఎస్సీ కమ్యూనిటిహాల్, బ్యాంక్ కాలనీ కమ్యూనిటిహాల్, హబ్సిగూడ జెఎస్ఎన్‌కాలనీ కమ్యూనిటిహాల్, పాత రామంతాపూర్ వార్డు కార్యాలయం, ఉప్పల్ ఇందిరానగర్ కమ్యూనిటిహాల్ కేంద్రాలలో ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో అన్ని విధాలుగా రాష్ట్రాభివృద్ధి : హోంమంత్రి



హోంమంత్రికి పుష్పగుచ్ఛాలను అందజేస్తున్న స్వప్న, శివయాదవ్

**మలక్‌పేట, జనవరి 17 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సిఎం కెసిఆర్ అభివృద్ధి చేస్తున్నారని హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. తెలంగాణ సేవాదళం ఉపాధ్యక్షుడు శివయాదవ్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్రాధ్యక్షుడు రవి, మహిళాధ్యక్షురాలు స్వప్న తదితరులు హోం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రాష్ట్ర ప్రజల సంక్షేమంకోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్‌కుమార్, కిరణ్ కుమార్, గణేష్, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి వధువులకు ఉప్పల ఫౌండేషన్ అండ



కానుకలు అందజేస్తున్న ఉప్పల స్వప్నశ్రీనివాస్‌గుప్తా

**ఎల్.బి.నగర్, జనవరి 17 ప్రభాతవార్త:** పేదింటి వధువులకు ఉప్పల ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు. ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు అమ్మాయిల పెళ్లిళ్లకు అవసరమైన మంగళసూత్రం, మెట్టెలు, చీరె, గాజులను మంగళవారం కానుకగా అందజేశారు. సిద్దిపేట జిల్లా మరపడగ గ్రామానికి చెందిన జక్కుల కవిత కూతురు, మేడ్చల్ జిల్లా అల్వాల్‌కి చెందిన మౌనిక వివాహానికి ఉప్పల శ్రీనివాస్‌గుప్త క్యాంప్‌కార్యాలయంలో ఉప్పల శ్రీనివాస్‌గుప్త, ఉప్పల స్వప్న చేతుల మీదుగా విరాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ నాయకులు నరేష్, నర్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు



ఉప్పల్ మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, జనవరి 17 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజు గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసులు, బుడబుక్కల జంగమదేవరుల పాటలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. మంగలవారం యంపీ దియేటర్ లో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నటరాజ నృత్యదామం, గురు శ్రీపేరిణి శ్రీనివాస్ శిష్య బృందం చే ఆంధ్ర నాట్య ప్రదర్శన నిర్వహించారు. అలరింపు, వినాయక కౌతం, శివకైవారం, అగణిత, అధ్యాత్మ రామాయణ కీర్తన, తిల్లాన తదితర అంశాలను సందర్శకులను ఆలరించాయి. సంక్రాంతి సందర్భంగా ప్రతి రోజు వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

## శరవేగంగా నాగోల్ మాడల్ కారిడార్ నిర్మాణ పనులు..! వాకింగ్, సైకిల్ ట్రాక్‌ల ఏర్పాటు : అధికారుల తనిఖీలు



శిల్పారామం, నాగోల్ రహదారిలో సర్వంగా సుందరంగా ముస్తాబు అవుతున్న మాడల్ కారిడార్ దృశ్యం.

**ఉప్పల్, జనవరి 17 ప్రభాతవార్త :** హబ్సిగూడ నుంచి ఎల్‌బినగర్ వరకు ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్ ఆదేశాల మేరకు హబ్సిగూడ నుంచి ఎల్‌బినగర్ చౌరస్తాకు ఇరువైపులా మాడల్ కారిడార్ నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొంది పనులు చేపట్టారు. ఇందులో భాగంగా మాడల్ కారిడార్ నిర్మించతలపెట్టిన హబ్సిగూడ నుంచి ఎల్‌బినగర్ వరకు ఉన్న రహదారిని కొద్ది రోజుల క్రితం చీఫ్ ఇంజనీర్ జియావుద్దీన్, ఎస్ఇ అశోక్‌రెడ్డి, ఉప్పల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, హయత్‌నగర్ ఇంజనీర్ రమేష్‌బాబు, ఎల్‌బినగర్ ఇంజనీర్ కోటేశ్వర్‌రావు పలువురు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పనులు తనిఖీ చేశారు. కొత్తగా నిర్మిస్తున్న కారిడార్ రహదారిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చీఫ్ఇంజనీర్ జియావుద్దీన్ మాట్లాతుతూ హబ్సిగూడ జంక్షన్ నుంచి ఎల్‌బినగర్ చౌరస్తా వరు రోడ్డుకు ఇరువైపులా మాడల్ కారిడార్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మాడల్ కారిడార్ పనులు ప్రారంభించి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామన్నారు. మాడల్ కారిడార్ అభివృద్ధిలో భాగంగా పాదచారులు నడిచేందుకు ప్రత్యేకంగా ఫుట్‌పాత్‌లు నిర్మిస్తామని, తద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా ఉదయం, సాయంత్రం నడక వ్యాయామంకోసం వాకర్స్‌కు ఉపయోగించుకునే విధంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. పచ్చదనంతోపాటు, సంతోషకరమైన వాతావరణాన్ని సృష్టించడం, ప్రయాణికులకు పచ్చదనం పెరిగి కాలుష్యం తగ్గుతుందన్నారు. ప్రత్యేక రహదారి పక్కనే సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామని, ఒక నిర్దిష్ట భాగంలో సైకిలిస్టులు, ఆటోమోబైల్ వాహనాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో సైక్లింగ్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని ఉప్పల్ మున్సిపల్ ఇంజనీర్ నాగేందర్ తెలిపారు. చిన్న వాహనాల రాకపోకలకు సర్వీసు రోడ్డు ఉపయోగపడుతుందని, భారీ వాహనాలకు ప్రధాన రహదారులు ఉపయోగిస్తారని, దీని వల్ల ట్రాఫిక్ సాఫీగా సాగడంతోపాటు, ప్రమాదాలు నివారించేందుకు వీలు అవుతుందన్నారు. ప్రధాన రహదారులపై ప్రమాదాలు తగ్గించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ నిఖిల్‌రెడ్డి, నాగమణి, ఎఇ రాజ్‌కుమార్, వసంత, శ్వేతశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సైదాబాద్‌లో కంటి వెలుగు అవగాహన ర్యాలీ




ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

**సైదాబాద్, జనవరి 17 ప్రభాతవార్త:** కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. హెల్త్ సెంటర్ సిబ్బంది శంకేశ్వర్ బజార్‌లో నిర్వహించిన కంటి వెలుగు అవగాహన ర్యాలీలో పాల్గొన్న అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సైదాబాద్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేరి, ఆషా, అరుణ, చంద్రయ్య, అశోక్‌గౌడ్, నర్సింహా, కురుమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హయత్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో 19న కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభోత్సవం

**హయత్‌నగర్, జనవరి 17 ప్రభాతవార్త:** ఈనెల 18 నుంచి జూన్ 28వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని హయత్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పెద్దఅంబర్ పేట మున్సిపాలిటీ కమిషనర్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కంటి పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి మందులు, శస్త్రచికిత్సలను చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 19న ఉదయం 9 గంటలకు ఒకటవ వార్డులోని రాజీవ్ గృహకల్ప ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్ పర్సన్, స్థానిక కౌన్సిలర్‌తో కలిసి మున్సిపాలిటీలో కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు కమిషనర్ వివరించారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలను అవమానిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం : గంగిశెట్టి రాజేష్

**సైదాబాద్, జనవరి 17 ప్రభాతవార్త:** నిజాం రాజు ముఖరంజా అంత్యక్రియలను ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించడం తెలంగాణా ప్రజలను అవమానించడమేనని బిజెపి ఓబిసి మోర్చా మలక్‌పేట అసెంబ్లీ కన్వీనర్ గంగిశెట్టి రాజేష్ అన్నారు. హైద్రాబాద్ రాష్ట్ర విమోచన 75 సంవత్సరాలను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం వేడుకలు నిర్వహిస్తున్న సమయంలో నిజాం రాజు అంత్యక్రియలను రాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించడం సరికాదన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో పాల్గొన్న వారి త్యాగాలను బిఆర్ఎస్ ప్రభుత్వం అవమానిస్తుందని ఆయన విమర్శించారు. నాటి హైద్రాబాద్ సంస్థానంలో హిందువులకు వ్యతిరేకంగా రజాకార్లు చేసిన ఆకృత్యాలను ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని అన్నారు. ముఖరంజా అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉప్పల్ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీల నియామకం



మహిళా కాంగ్రెస్ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేస్తున్న ఎం.పరమేశ్వర్‌రెడ్డి, గోగుల సరిత తదితరులు

**ఉప్పల్, జనవరి 17 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ పరిధిలోని వివిధ డివిజన్‌ల మహిళా కమిటిలను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు జిల్లా కమిటి అధ్యక్షురాలు గోగుల సరిత, ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎం.పరమేశ్వర్‌రెడ్డిలు కొత్త డివిజన్ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ఏ బ్లాక్‌లోని అన్ని డివిజన్‌లకు మహిళా కాంగ్రెస్ డివిజన్ కమిటిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఉప్పల్ ఎ బ్లాక్ అధ్యక్షురాలిగా అమరేశ్వరి, ఉప్పల్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రేణుక, చిలుకానగర్ డివిజన్ అధ్యక్షురాలిగా తాడి సుశీల, రామంతాపూర్ డివిజన్ అధ్యక్షురాలిగా ఆకుల సంధ్య, నాచారం డివిజన్ అధ్యక్షురాలిగా టి.ఉమను ఎన్నుకున్నట్లు తెలిపారు. మహిళా కమిటిల నియామకంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు మహిళలు తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తవిడబోయిన గిరిబాబు, డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, కొంపల్లి బాలరాజు, ఎం.డి.రఫీక్, నాయకులు లింగంపల్లి రామకృష్ణ, బిక్షపతిచారి తదితరులు పాల్గొన్నారు.

## అనాధ మానసిక వికలాంగునికి మాతృదేవోభవ అంత్యక్రియలు



అనాధకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న గట్టు గిరి

**సరూర్‌నగర్, జనవరి 17 ప్రభాతవార్త:** తీవ్ర అస్వస్థతతో మృతి చెందిన మానసిక వికలాంగుడైన అనాథకు నాదర్‌గుల్ మాతృదేవోభవ ఆశ్రమం దహన సంస్కారాలు నిర్వహించింది. మానసిక వికలాంగుడైన వెంకటేశ్ దుర్భరమైన స్థితిలో దిల్‌సుఖ్‌నగర్‌లో సంచరిస్తుండడంతో ఇటీవల స్థానికులు ఇచ్చినసమాచారం మేరకు నాదర్‌గుల్ మాతృదేవోభవ ఆశ్రమ వ్యవస్థాపకుడు గట్టు గిరి ఆశ్రమానికి చేర్చాడు. అయితే వెంకటేశ్ ఆరోగ్యం క్షీణించడంతో సోమవారం మృతి చెందాడు. ఈ మేరకు గట్టు గిరి సాంప్రదాయబద్ధంగా వెంకటేశ్‌కు అంత్యక్రియలు చేసి మానవత్వం చాటుకున్నాడు.

# నిద్రే.. ఆరోగ్యం

ఆరోగ్యవంతమైన జీవనశైలిని అనుసరిస్తున్నా ఎందుకిలా అనిపిస్తోందా? అయితే సరిగా నిద్రపోతున్నారా.. చెక్ చేసుకోండి.

- ఈ తరం అమ్మాయిలు పగలంతా కష్టపడినా రాత్రుళ్లు చాటింగ్, వెబ్ సిరీస్‌లంటూ గడిపేస్తారు. దీంతో నిద్ర సరిపోదు. ఫలితమే అనారోగ్యాలు, ఒత్తిడి, పనిపై సరిగా దృష్టిపెట్టలేక పోవడం వగైరా. నిద్ర మనకు



విశ్రాంతి సమయమే కాదు. శరీరం తిరిగి పుంజుకోవడానికీ, లోపలి మలినాలను శుభ్రం చేసుకోవడానికీ సాయపడే ప్రక్రియ. కాబట్టి, దీనికీ వేళల్ని తప్పక పాటించాల్సిందే.

- పడుకోవడానికి కనీసం అరగంట ముందు టివి, ఫోన్లను పక్కన పెట్టేయండి. సూర్యాస్తమయం అవ్వగానే శరీరంలో నిద్రకు సాయపడే మెలటోనిన్ హార్మోను విడుదలవుతుంది. టివి, మొబైళ్ల నుంచి వచ్చే కృత్రిమ కాంతి దీని విడుదలను అడ్డుకుని నిద్రను దరి చేరనివ్వదు. కాబట్టి, పడుకునే సమయంలో ఎలక్ట్రానిక్ వస్తువులకు దూరంగా ఉండాలనే నియమాన్ని పెట్టుకోండి.
- . పడుకోగానే నిద్ర పట్టదు చాలా మంది చెప్పే కారణమిది. బుర్రంతా ఆలోచనలతో నిండిపోతే నిద్ర త్వరగా రాదు పడుకొని దీర్ఘశ్వాస తీసుకుంటూ దానిపైనే దృష్టి నిలపండి. ఆక్సిజన్ సరఫరా బాగా జరిగి ఒత్తిడి దూరమవుతుంది. మనసు ప్రశాంతంగా మారి కునుకు దరి చేరుతుంది.
- గ్లాసు గోరువెచ్చని నీటిలో చిటికెడు జాజికాయ పొడి కలిపిగానీ, చామంతి టీని కానీ పడుకోబోయే ముందు తీసుకోండి. ఇవి నరాలను శాంత పరిచి, నిద్రపట్టేలా చేస్తాయి.
- తినడానికీ పడుకోవడానికీ మధ్య కనీసం రెండు గంటల వ్యవధి ఉండాలి. లేదంటే కడుపులో యాసిడ్‌లు తయారై నిద్ర పట్టకుండా చేస్తాయి. కాబట్టి, త్వరగా భోజనం చేసి, అరగంటపాటు నడిస్తే ప్రశాంతంగా నిద్ర పడుతుంది.
- రోజూ ఒకే సమయానికి నిద్రపోండి. కొన్ని రోజులకు అదో అలవాటులా మారుతుంది. వేడుకలు, స్నేహితులతో పార్టీలు ఉండి, నిద్ర ఆలస్యమైనా ఆ ప్రభావం శరీరంపై పడదు. శరీర ఆరోగ్యానికి నిద్ర ప్రధానం కాబట్టి దానిపై దృష్టిపెట్టండి. అప్పుడు హార్మోనుల్లో అసమతుల్యత, ఇన్‌ఫ్లమేషన్, ఒత్తిడి వంటి సమస్య లుండవు. త్వరగా వృద్ధాప్య ఛాయలూ దరిచేరవు.

## నిద్రపుచ్చే దుప్పట్లు !

కొంతమందికి ఎంత ప్రయత్నించినా మంచి నిద్రపట్టదు. పట్టినా కలత నిద్రే. కొన్ని సార్లు ఒత్తిడి కారణంగానూ ఇలా జరుగు తుంది. ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికి వచ్చినవే వెయిటెడ్ బ్లాంకెట్లు. ఇవి కాస్త బరువుగా ఉండి. శరీరంపై ఒక రకమైన ఒత్తిడి కలిగిస్తాయి. ఫలితంగా మనలో ఆందోళన తగ్గుతుంది. మంచి నిద్రపడుతుంది. ఈ దుప్పట్లు ఆటిజం, వయసుతో పాటు వచ్చే మతిమరుపు సమస్యలు ఎదుర్కొంటున్న వారికి కూడా మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. ❑



# విశ్వసుందరిగా అమెరికా అమ్మాయి



దాదాపు 90 మంది పోటీదారులు. కిరీటం ఎవరికి దక్కుతుందో అనే ఉత్కంఠ. ఇదంతా 71వ మిస్ యూనివర్స్ పోటీల గురించే.. ఈ ఉత్కంఠకు తెరదించుతూ విశ్వ సుందరి 2022 కిరీటాన్ని అమెరికా భామ ఆర్ బోనీ గాబ్రియేల్ అందుకుంది. మాజీ విశ్వసుందరి హర్నాజ్ సంధు చేతుల మీదుగా ఆమె స్వీకరించింది. వెనెజువెలాకి చెందిన అమండ దుడమేల్ మొదటి రన్నరప్‌గా నిలవగా.. డొమినికన్ రిపబ్లిక్‌కు చెందిన ఆండ్రినా మార్టినెజ్ రెండో రన్నరప్‌గా నిలిచింది.

**హాలీబాల్ ప్లేయర్.. ఫ్యాషన్ డిజైనర్....**

విశ్వసుందరి గాబ్రియేల్ ఫిలిప్పినా-అమెరికన్‌కు చెందిన యువతి. యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్‌లో ఆమె డిగ్రీ పట్టా పొందింది. హైస్కూల్లో వాలీబాల్ ప్లేయర్. ఫ్యాషన్ డిజైనర్‌గా, మోడల్‌గా తర్వాత కాలంలో ఎదిగింది. పోటీల్లో అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానం ఇస్తూ.. 'ఇతర వాటిలో పెట్టుడులు పెట్టడం కన్నా.. మనకు నచ్చిన అభిరుచిలోనే పెట్టుబడులు పెట్టి ప్రతిభను చాటుకోవాలి. మనందరిలో ప్రత్యేకత ఒకటి ఉంటుంది. ఇతరులకు దాన్ని పంచితే.. అది మార్పునకు వాహకంగా మారుతుంది. మానవ అక్రమ రవాణా, గృహహింస నుంచి తప్పించుకున్న మహిళలకు దుస్తులు కుట్టడంలో శిక్షణ ఇస్తున్నాను' అని తెలిపింది.

**ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు...**

నాకిప్పుడు 28 ఏళ్లు. ఈ ఏడాది గెలవక పోతే.. వచ్చే ఏడాది అందాల పోటీల్లో పాల్గొనే అవకాశం ఉండేది కాదు. అలాగని గెలవకపోతే ఎలా అని ఎప్పుడూ భయపడలేదు. నాకు ప్రస్తుతమే ముఖ్యం. 'ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు?' నా సూత్రమిది! ఇప్పుడు, ఈ రోజు ఏం చేస్తున్నానన్నదే నాకు ప్రధానం. 2020 'మిస్ కీమా' పోటీల్లో మొదటిసారి పాల్గొన్నా. టాప్ 5 వరకూ చేరా. 2021 మిస్ టెక్సాస్ యూఎస్ఏ పోటీల్లో రెండో స్థానంలో నిలిచా. 2022లో కిరీటాన్ని దక్కించుకున్నా. ఓటమిని మాత్రమే పట్టించుకున్నా, అసలు ఈ స్థానానికి వెళ్లగలనా అని సందేహించినా అక్కడే ఆగిపోయే దాన్ని. ప్రత్యేకంగా నిలవాలని ఆలోచిస్తా కాబట్టే. మిస్ యూఎస్ఏ, మిస్ యూనివర్స్‌గా నిలిచిన తొలి ఫిలిప్పినా-అమెరికన్‌ని అయ్యా. అమ్మ అమెరికన్, నాన్నది ఫిలిప్పీన్స్. ఆశావహ ధోరణితో ముందుకెళ్లా కాబట్టే ఈ స్థానంలో నిలిచా. ఇదే కాదు. నేనో వాలీబాల్ క్రీడాకారిణిని. 15 ఏళ్ల వయసులో ఆసక్తి వస్త్రాలపైకి మళ్లింది. అలా ఫ్యాషన్ డిజైనర్‌నయ్యా. నలుగురికీ సాయపడాలంటే సమాజ సేవలోకే వెళ్లనక్కర్లేదు. నచ్చిన పనిని పదిమందికీ ఉపయోగపడేలా తీర్చిదిద్దితే చాలు. కాలుష్యాన్ని పెంచే వాటిల్లో ఫ్యాషన్ రంగమూ ఒకటి. దాన్ని తగ్గించేలా వృథా వాటితో వస్త్రాలను తీర్చిదిద్దుతున్నా. నా గళాన్ని వినిపించడానికి మోడల్‌నయ్యా. గృహహింస, మానవ అక్రమ రవాణా నుంచి తప్పించుకున్న మహిళలకు దుస్తులు కుట్టడంలో శిక్షణనిస్తున్నా. అమ్మాయిలూ. నా సలహా ఒక్కటే! కుదురుతుందా? చేయగలనా? అనేవాళ్లను పక్కన పెట్టండి. మిమ్మల్ని ప్రత్యేకంగా నిలిపే అంశాలపై దృష్టిపెట్టండి. మీరెంత దృఢమైన వ్యక్తులో అది పరిచయం చేస్తుంది. దేనికోసమూ నచ్చినదాన్ని పక్కనపెట్టొద్దు. నచ్చింది చేస్తూనే ఇతరులు కోరుకునే ఫలితాలను ఎలా సాధించవచ్చో ప్రయత్నించండి. ముఖ్యంగా ఈ క్షణంలో బతకండి ప్రతి నిమిషాన్నీ ఆస్వాదించండి. ❑

# పిల్లలతో గడుపుతున్నారా ?



పొద్దున లేచింది మొదలు.. ఎవరి హడావిడిలో వాళ్లుంటాం. ఒకే ఇంట్లో ఉంటున్నా ఒకరితో మరొకరం మాట్లాడుకునే టైమే ఉండదు ఒక్కోసారి. ఈ హడావిడిలో పిల్లలతో గడిపే సమయం కూడా ఉండదు. అయితే ఇలాగే ఉంటే పిల్లలకు, పేరెంట్స్‌కి మధ్య దూరం పెరిగిపోతుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ప్రతి రోజూ ఓ నియమం పెట్టుకున్నట్లుగా పిల్లల కోసం సమయం కేటాయించాలని సూచిస్తున్నారు.

- ఉందయం లేవగానే హడావిడిలో పడిపోకుండా పిల్లలు, తల్లిదండ్రులు.. ఒకరికొకరు గుడ్‌మార్నింగ్ చెప్పుకోవడం, ఈ క్రమంలో పెద్దలు పిల్లలకు ఓ ముద్దూ ఓ హగ్గూ ఇవ్వడం, రాత్రిపడుకునే ముందు గుడ్‌నైట్ చెప్పుకోవడం.. వంటి రోజువారీ అలవాట్లుగా మార్చుకోవాలంటున్నారు నిపుణులు.
- ఇంటి పనులు, వంట పనులు, ఇల్లు శుభ్రం చేయడం.. వంటి పనుల్లో మీతోపాటు మీ పిల్లల్నీ భాగం చేయడం వల్ల ఇద్దరూ కలిసి మరింత ఎక్కువ సమయం గడపచ్చు.
- మీరు వ్యాయామం చేసేటప్పుడు, వాకింగ్/జాగింగ్‌కి బయటికి వెళ్లేటప్పుడు మీ పిల్లల్నీ మీతో పాటు కలుపుకోండి. తద్వారా వారి శరీరానికి వ్యాయామం అందుతుంది. ఒకరికొకరు మరింత దగ్గరవ్వచ్చు.
- పేరెంట్స్ పిల్లల మధ్య అనుబంధాన్ని పెంచడంలో ఆటలూ కీలకపాత్ర పోషిస్తాయంటున్నారు నిపుణులు. అందుకే 'పిల్లలతో ఆటలా..?' అనుకోకుండా వీలు చిక్కినప్పుడల్లా వారితో సరదాగా ఆడుకోవడం/వారిని ఆడించడంలో తప్పు లేదు.
- పిల్లలకెందుకు ఈ పనులు అనుకోకుండా గార్డెనింగ్.. మొదలైన వాటిలో పిల్లలనూ భాగం చేయడం వల్ల వారికి మంచి అలవాట్లు అలవడడంతోపాటు ఇద్దరూ కలిసి కాసేపు సమయం గడిపినట్లూ ఉంటుంది. ఇలా ఆలోచిస్తే పేరెంట్స్-పిల్లలు కలిసి చేసే పనులు, అనుబంధాన్ని దగ్గర చేసుకునే మార్గాలు బోలెడుంటాయి. మరి పాటిస్తారు కదూ ! ❑

## వేప, పసుపుతో...

**కావాల్సినవి :** వేపాకులు- పిడికెడు, పసుపు- 3 టీ స్పూన్స్

**తయారీ...** ముందుగా పిడికెడు వేపాకుల్ని తీసుకుని మెత్తగా ముద్ద చేసుకోవాలి. అందులో 3 టీస్పూన్స్ పసుపు కలిపి ఆ మిశ్రమాన్ని పాదాలకు పట్టించి అరగంట పాటు ఉంచాలి. తర్వాత గోరువెచ్చని నీటితో పాదాలను శుభ్రం చేసుకుని, పొడిగా అయ్యాక మాయిశ్చరైజర్ రాసుకోవాలి.



# మడమలు పగులుతున్నాయా!

## నిమ్మరసం, రోజ్‌వాటర్‌తో...

**కావాల్సినవి :** నిమ్మరసం-1 టీస్పూన్, ఉప్పు-1 టీస్పూన్, గ్లిజిన్-1 టీస్పూన్, రోజ్‌వాటర్-1 టీస్పూన్.

**తయారీ :** ముందుగా ఒక టబ్లో కొద్దిగా గోరువెచ్చని నీళ్ల తీసుకుని అందులో పైన చెప్పినవన్నీ వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఆ నీటిలో పాదాలను 10 నుంచి 15 నిమిషాలు నాననివ్వాలి. తర్వాత స్క్రబ్ చేసి మృతకణాలను తొలగించుకోవాలి. ఇప్పుడు కాస్త గ్లిజరిన్‌లో ఒక్కో టీస్పూన్ చొప్పున నిమ్మరసం. రోజ్‌వాటర్ కలిపి పాదాలకు మాస్క్‌లా వేయాలి. అలా 15 నుంచి 30 నిమిషాలు ఉంచిన తర్వాత గోరువెచ్చని నీటితో



పాదాలను శుభ్రం చేసుకోవాలి. టవల్‌తో శుభ్రంగా తుడుచుకుని పొడిగా అయిన తర్వాత మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ఇలా రోజూ చేస్తే పగుళ్ల క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ❑



# ఫోన్ శుభ్రం చేద్దాం..

మనకు నిత్యం హస్తాభరణంలా మారిన ఫోన్‌లో చేరే వైరస్‌లు దాని పనితీరును ఎలా ప్రభావితం చేస్తాయో, ఫోన్‌పై పేరుకొనే బ్యాక్టీరియాలు మనకి పలు అనారోగ్యాలనూ.. తెచ్చి పెడతాయంటున్నారు నిపుణులు. పిల్ల చేతికీ అందే ఫోన్‌ను రెండు రోజులకొకసారి శుభ్రపరిచి అనారోగ్యాలను దరిచేరకుండా చేయాలని సూచిస్తున్నారు హ్యాండ్‌బ్యాగుకు ఆకర్షణీయంగా, అలాగే ఫోన్‌ను శుభ్రపరచడంలో ఉపయోగపడే పలు ట్యూల్స్ గురించి తెలుసుకుందాం.

**కీచెయిన్..** క్లీనింగ్ వైప్స్ ఉండే స్క్రీన్ క్లీనర్ కీచెయిన్‌ను హ్యాండ్‌బ్యాగుకు లేదా ఫోన్‌కు తగిలించుకొనే సౌకర్యం ఉంటుంది. వీలైనప్పుడల్లా ఈ వైప్స్‌తో ఫోన్‌ను శుభ్రపరుకోవచ్చు. ఈ కీచెయిన్ బ్యాగుకు అదనపు అలంకరణగానూ మారుతుంది.

. స్క్రీన్ క్లీనర్ కిట్ ఐగ్లాస్ వాష్ కీచెయిన్ హ్యాండుబ్యాగు లేదా వాహనతాళానికి తేలికగా అటాచ్ చేసుకోవచ్చు. ఇందులో మృదువుగా పఫ్‌లా ఉండే టూల్‌తో సమయం ఉన్నప్పుడు ఫోన్‌పై మురికిని తొలగించుకోవచ్చు. అలాగే మొబైల్ స్టాండు స్క్రీన్ క్లీనర్ కలిసి ఉండే ప్రత్యేక కీచెయిన్ హ్యాండు బ్యాగుకు తగిలించుకోవచ్చు. దీంతో ఎప్పటికప్పుడు ఫోన్‌ను శుభ్రం చేసుకోవచ్చు.

**క్లీనింగ్ కిట్..** చిప్, ఛార్జింగ్ వైర్‌ను ఇన్సెర్ట్ చేసే ప్రాంతాలను శుభ్ర పరచడానికి ఇయిర్‌బడ్స్‌లాంటి మినీ ఫోం టిప్డ్ క్లీనింగ్ స్వాబ్స్, స్టిక్స్ ఈ క్లీనింగ్ కిట్‌లో ఉంటాయి. వీటితోపాటు ఫోన్ స్క్రీన్‌ను శుభ్రపరచ డానికి డస్ట్ క్లీనింగ్ క్లాత్ కూడా ఉంటుంది. వారానికి రెండు లేదా మూడుసార్లు ఈ కిట్‌ను వినియోగించి బ్యాక్టీరియాను దూరం చేయడం మంచిది.

**క్వీ బటన్..** మైక్రోఫైబర్ సెల్‌ఫోన్ స్క్రీన్ క్లీనర్‌లో ఉండే మృదువైన గ్వీబటన్‌తో ఫోన్‌ను సునాయసంగా శుభ్రం చేయొచ్చు. కంటికి కనిపించని మురికిని ఇది పూర్తిగా పీల్చడమే కాకుండా ఫోన్‌ను మెరిసేలా మారుస్తుంది.

అలాగే ఐ రోలర్‌తో ఫోన్ స్క్రీన్‌పై మృదువుగా రోల్‌చేస్తే చాలు. ఇందులోని ద్రావణం ఫోన్‌పై మురికిని క్షణాల్లో మటుమాయం చేస్తుంది. దీంతో ఫోన్‌పై పేరుకున్న బాక్టీరియా తొలగి పోతుంది. ❑

# చెలి చిట్కా

పాలలో మీగడ ఎక్కువగా రావాలంటే కాయడానికి ముందు పాలగిన్నెను చల్లటి నీటిలో ఉంచండి.



# కురులకు కోవాష్..

అందమైన, ఆరోగ్యకరమైన కురుల కోసం ఎన్నెన్నో చేస్తాం! నూనె, షాంపూ, కండిషనర్.. కుదిరినప్పుడ గల్లా హెయిర్ ప్యాక్‌లు. ఇన్ని చేసినా.. చాలామందికి అసంతృప్తే! మాటిమాటికీ షాంపూ చేస్తోంటే కురులేమో నిర్జీవంగా తయారవుతాయి. దీనికి పరిష్కారమే.. 'కో వాష్'. తారలు మెచ్చుతోన్న ఈ విధానమేంటి?

- షాంపూ చేశాక కండిషనర్ రాయడం తెలుసు. కో వాషింగ్‌లో షాంపూ ఊసే ఉండదు. జుట్టు చిక్కుల్లేకుండా చేసి, నీటితో తడిపి, కుదుళ్ల నుంచి వెంట్రుక కొనల వరకు కండిషనర్ పట్టించాలి. అయిదు నిమిషాలు తలంతా మర్దనా చేసి, గోరు వెచ్చని లేదా చల్లటి నీటితో కడిగేయాలంతే! షాంపూ చేసినపుడు దానిలోని రసాయనాలు తల మీది నూనెగ్రంథులపై ప్రభావం చూపడమే కాదు వెంట్రుకలు పొడి బారేలానూ చేస్తాయి. కండిషనర్ తలను శుభ్రం చేయడమే కాదు సీబమ్‌ను కోల్పోకుండా చూస్తుంది. దీంతో జుట్టు పట్టుకుచ్చులా, మెరుస్తూ కనిపిస్తుంది.
- తేలికైన ప్రక్రియే కదూ! అయితే మీ కండిషనర్‌లో ఆల్కహాల్, సిలికాన్స్, సల్ఫేట్స్, పెట్రోలియం, మినరల్స్ లేకుండా చూసుకుంటేనే ప్రయోజనకరం. అలాగే కోవాషింగ్‌కి హెవీ ఆయిల్స్ లేనివి ఎంచుకోవాలి. దీన్ని అన్నిరకాల కురుల వాళ్లూ ప్రయత్నిస్తున్నా.. కర్లీ, సెన్సిటివ్ జుట్టుకి ఎక్కువ అనుకూలం. త్వరగా జిడ్డుగా మారే వెంట్రుకలైతే దీన్ని ప్రయత్నించొద్దు.
- అయితే షాంపూ అవసరం ఒక లేదన్న మాట.. అనుకుంటున్నారా? మీరు పొరబడ్డట్టే! కండిషనర్ షాంపూకి పూర్తిగా ప్రత్యామ్నాయం కాదు. దాని వాడకాన్ని తగ్గించడమే. రోజూ ముఖాన్ని శుభ్రం చేస్తున్నా.. స్క్రబ్ రూపంలో లోతైన శుభ్రం చేస్తుంటాం కదా! అలా షాంపూ లోతైన శుభ్రతకు తప్పనిసరి. ప్రతి రెండుసార్ల కోవాష్‌కు ఓ సారి తప్పక షాంపూ చేసుకుంటే సరిపోతుంది. ❑

# చాక్లెట్ సమోసా !

**కావాల్సినవి:**

బయటి పిండి కోసం.. మైదా-కిలో, నెయ్యి-35 గ్రా, యాలకులు-ఐదు

**ఫిల్లింగ్ కోసం..** చాక్లెట్-500గ్రా, బాదం జీడిపప్పు-250 గ్రా. చొప్పున, పిస్తా-100గ్రా, పంచదార కెజి, నూనె -వేయించ దానికి సరిపడా.



**తయారీ :** మైదాలో నెయ్యి, యాలకుల పొడి వేసి నెయ్యి పిండికి పట్టేలా బాగా కలపాలి. నెమ్మదిగా కొన్ని కొన్ని నీళ్ల పోస్తూ పిండిని తడపాలి. ఆ తర్వాత ఇరవై నిమిషాలు నానబెట్టాలి. సమోసా లోపల పెట్టడానికి చాక్లెట్‌ని డబుల్ బాయలర్. అంటే చాక్లెట్‌ని గిన్నెలో ఉంచి దాన్ని మరుగుతున్న నీళ్లున్న మరో గిన్నెలో ఉంచి, చాక్లెట్‌ని కరిగించుకోవాలి. దీనికి పంచదార జత చేయాలి తీపి ఎక్కువగా ఉండే చాక్లెట్ వాడితే చక్కెర తక్కువగా వాడుకోవాలి. కరిగిన చాక్లెట్‌లో సన్నగా తరిగిన బాదం, జీడిపప్పు, పిస్తా కలపాలి.



తడిపిన పిండిని చిన్న ఉండల్లా చేసుకుని గుండ్రంగా ఒత్తుకోవాలి. ఇలా చేసిన గుండ్రటి చపాతీని రెండుగా కోసుకోవాలి. ప్రతి సగం ముక్కను కోన్ ఆకారంలో మడుచుకోవాలి. రెండు అంచులను నీళ్లతో అతికించుకుని కోన్ తయారుచేసుకోవాలి. ఈ కోన్‌లో చాక్లెట్ మిశ్రమాన్ని వేసి అంచులను నీళ్లతో అతికించుకోవాలి. యాలకులను పొడ ఇచేయకుండా విత్తనాలను సమోసా పిండిలో కూడా కలపొచ్చు. సమోసాకీ ప్రత్యేకమైన రుచి వస్తుంది. వీటిని నూనెలో గోల్డెడన్ బ్రౌన్ రంగు వచ్చేవరకు ఫ్రై చేసుకోవాలి. ముందు మంటను మధ్యస్థంగా పెట్టి తర్వాత పెద్ద మంట మీద వేయించుకుంటే సమోసా క్రిస్పీగా వస్తుంది. చివరగా టిష్యూపేపర్‌పై ఫ్రై చేసిన సమోసాలను వేసి సర్వ్ చేసుకుంటే సరి. ❑

ఆధ్యాత్మికం

# జ్ఞానజ్యోతుల సత్సంగం



జనన మరణాలనే సంసార చక్రం నుంచి జీవిని దూరంచేసి మోక్షాన్ని ప్రసాదించే మార్గాల్లో సత్సంగం ఒకటి. సాధూనాం దర్శనం పుణ్యం స్పర్శనం పాపనాశనం, సంభాషణం కోటి తీర్థం వందనం మోక్షసాధనం అంటోంది శాస్త్రం. అందుకు నిదర్శనమీ పురాణ కథ. ఒకసారి నారద మహర్షి సత్సంగం దొప్పతనమేంటని విష్ణుమూర్తి అడిగాడు. అది తెలియాలంటే దండకారణ్యం వెళ్లి అప్పుడే గుడ్డు నుంచి రాబోతున్న పక్షినడుగు' అన్నాడు. నారదుణ్ణి వెళ్లి దాన్ని అడిగేలోపు అది తేరిపార చూసి గిలగిల కొట్టుకుని చనిపోయింది. జరిగింది చెప్పగా'ఆశ్రమంలో ఆవు ఈనబోతోంది. ఆ లేగదూరనడుగు' అన్నాడు విష్ణుమూర్తి. దేవర్షి అడగబోతే అది కూడా ప్రాణం విడిచింది. ఈసారి 'మహారాజుకు కొడుకు పుట్ట బోతున్నాడు. ఆ బాలుణ్ణి అడుగు అన్నాడు. అయ్యో రాకుమారుడు కూడా చనిపోతాడేమోనని షభయం కలిగినా వెళ్లి అడిగాడు. 'మహర్షీ! ఈ ప్రశ్న రెండుసార్లడగావు. పక్ష పిల్ల, దూడ రూపాల్లో ప్రాణాలు వదిలాను. మీ సంభాషణ వల్ల నాకు మరో జన్మలేదని అర్థమైంది. సతసంగమేంటే సత్యం, శాశ్వతం, పరిపూర్ణం. ది అంతటా వెలుగులు నింపుతుంది' అంటూ నారద మహర్షికి నమస్కరించాడు. ❑

# జి-20 వర్కింగ్ గ్రూపు సమావేశాలు సజావుగా సాగాలి



జి-20 వర్కింగ్ గ్రూపు సమావేశాల భద్రతపై జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో పాల్గొన్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో పలువురు సీనియర్ పోలీసు అధికారులున్నారు.

● భద్రతపై ఉన్నతస్థాయి సమావేశంలో డిజిపి అంజనీకుమార్

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో జనవరి 28 నుంచి జూన్ 17వ తేదీ మధ్యలో జరగనున్న జి-20 వర్కింగ్ గ్రూపు సమావేశాల భద్రతపై డిజిపి అంజనీకుమార్ మంగళవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ పోలీసు ఉన్నతాధికారులతోపాటు పౌర విమానయాన సంస్థ, ప్రాంతీయ పాస్‌పోర్టు విభాగం, ఎన్‌డిఆర్‌ఎస్, ఎస్‌ఆర్‌డిఎస్, సిఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎస్‌జి తదితర విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రపంచంలో మూడింట రెండో వంతు జనాభాను కలిగివుండి, 85 శాతం జిడిపి, 75 శాతం గ్లోబల్ వాణిజ్యం కలిగివున్న 29 దేశాలు సభ్యులుగా వున్న జి 20 దేశాల అధినేతలు సమావేశమయ్యే అత్యున్నత సమావేశం వచ్చే సెప్టెంబర్‌లో ప్రధాని నేతృత్వంలో జరగనుందని వెల్లడించారు. ఈ సమావేశానికి ముందస్తుగా దేశంలోని 56 నగరాలలో 215 వర్కింగ్ గ్రూపు సమావేశాలు నిర్వహిస్తున్నారని, ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆరు సమావేశాలు జరగనున్నాయని ఆయన తెలిపారు.

జనవరి 28న మొదటి సమావేశం జరగనుండగా మార్చి ఆరు, ఏడు, ఏప్రిల్ 26, 27, 28, జూన్ 7, 8, 9, 15, 16, 17లలో తదుపరి సమావేశాలు జరగనున్నాయని ఆయన తెలిపారు. వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో ఈ సమావేశాలు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. ఈ సమావేశాలు సజావుగా సాగేందుకు భద్రతా పరంగా అవాంతరాలు లేకుండా చూసేందుకు పోలీసు, పౌర, ఇతర విభాగాల మధ్య సమన్వ యం ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఈ సమావేశాలకు హాజరయ్యే ఉన్నతస్థాయి ప్రతినిధులు నగరంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించే వీలుందని, ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల లో భద్రతను కట్టుదిట్టంగా చేబట్టాలని డిజిపి కోరారు. ఇందుకోసం అంతర్గత వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చిపుచ్చుకోవాలని డిజిపి తెలిపారు. ఈ సమావేశాలకు హాజరయ్యే ప్రతీ ఒక్కరి వ్యక్తిగత వివరాలను పూర్తిగా పరిశీలించాలని డిజిపి సూచించారు.

ముఖ్యంగా విమానాశ్రయం, ప్రతినిధులు బస చేసే హోటళ్లు, సమావేశాలు జరిగే ప్రాంతాలలో పటిష్ట బం దోబస్తు చేబట్టాలని హైదరాబాద్, సైబరాబాద్ కమిషనర్లను డిజిపి ఆదేశించారు. విమానాశ్రయంతో పాటు నగరంలో ఇందుకోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూంలను ఏర్పాటు చేయాలని డిజిపి కోరారు. ఈ సమావేశంలో అదనపు డిజిలు అభిలాష్ బిస్త్, సంజయ్ కుమార్ జైన్, స్వాతి లక్రా, విజయ్ కుమార్, నాగిరె డ్డి, సైబరాబాద్ కొత్వాల్ స్టీఫెన్ రవీంద్ర, సిటీ అదనపు సిపి (శాంతి భద్రతలు) విక్రం సింగ్ మాన్, డిఐ జి తఫ్సీ ర్ ఇక్బాల్, సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్ బాబుతో పాటు కేంద్ర హోం శాఖ ఉన్నతాధికారి సంబల్ దేవ్, శంషాబాద్ విమానాశ్రయ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ భారత్ కందార్, పాస్‌పోర్టు విభా గం డిప్యూటీ అధికారి ఇందు భూషణ్, ఎస్‌ఎస్‌జి కల్నల్ అలోక్ బిస్త్, జిఎడి ప్రోటోకాల్ అధికారి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆసఫ్‌జాహి సమాధుల వద్ద

## ఎనిమిదో నిజాం రాజు ముకర్రంజా అంత్యక్రియలు

**హైదరాబాద్ (చార్మినార్), జనవరి 17, ప్రభాతవార్త :** హైదరాబాద్ సంస్థానం చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ బహదూర్ మనవడు ఆజమ్‌జా దుర్రె షెహవార్ వారి దంపతులు కుమారుడు నవాబ్‌మీర్ బర్కత్ అలీఖాన్ వాలాషన్ ముకర్రం జా బహదూర్ అంత్య క్రియలు బుధవారం చారిత్రక మక్కామసీదులో ఉన్న ఆసఫ్ జాహి సమాధుల వద్ద జరగనున్నాయి. అంత్యక్రియలకు సంబధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. టర్కీలోని ఇస్తాంబుల్‌లో జనవరి 14వ తేదీ రాత్రి 10.30 గంటల సమయంలో ము కర్రం జా బహ దూర్ కన్నుమూసారు. కాగా ముకర్రం జా బహదూర్ పార్ధివదేహం మంగళవారం సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో ప్రత్యేక విమానం ద్వారా టర్కీ నుంచి నగరానికి చేరుకుంది. ఎనిమిదివ నిజాం నవాబ్ మీర్ బర్కత్ అలీ వాలాషన్ ముకర్రం జా బహదూర్‌కు పట్టాభిషేకం జరిగిన ప్రదేశంలోనే ముకర్రంజా పార్థివ దేహాన్ని చౌమహల్లా ప్యాలెస్‌లో ఉంచారు. ముకర్రం జా బహదూర్ అంత్య క్రియ ఏర్పాట్లను ప్రిన్సెస్ ఎస్రా అధికారులతో కలిసి సమావేశం అయ్యారు. ప్రజల సందర్శనార్థం ముకర్రం జా భౌతిక కాయాన్ని చార్మినార్ సమీంలోని చారిత్రక చౌమహల్లా ప్యాలెలో బుధవారం ఉదయం ఎనిమిది గంటలు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంచనున్నారు. అధిక సంఖ్యలో ప్రజలు చౌమహల్లా ప్యాలెస్‌కు రానున్నందున పెద్ద ఎత్తున భారీకేట్లు ఏర్పాటు చేశారు. చారిత్రక మకా ్కమసీదులో బుధవారం మధ్యాహ్నం ప్రత్యేక ప్రార ్ధనలు జరిగిన అనంతరం మక్కామసీదు ఆవరణలో ఉన్న ఆసఫ్ జాహి సమాధుల వద్ద ముకర్రం జా బహదూర్ కోరిక మేరకు తండ్రి సమాధి పక్కనే ముకర్రంజా పార్థివ దేహాన్ని ఖననం చేయనున్నారు. ఇప్పటికే అంత్యక్రియలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఆసఫ్‌జాహి సమాధుల వద్ద పూర్తి చేశారు. కాగా ఏనిమిదివ నిజాం నవాబ్ మీర్ బర్కత్ అలీఖాన్ వాలాషన్ ముకర్రంజా బహదూర్ పార్థివ దేహం చౌమహల్లా ప్యాలెస్‌కు చేరకోవటంతో పరిసర ప్రాం తాలలో దక్షిణ మండలం పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వైరస్ బారిన మామిడి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణలో మామిడి తోటలకు వైరస్ వ్యాపిస్తోంది. దీంతో మామిడి చెట్లపై పూత లేకపోవడం, కాస్తో కూస్తో ఉన్న పూత రాలిపోవడంతో రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. రాష్ట్రం మొత్తం మీద దాదాపు 4.20 లక్షల ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. బంగినపల్లి, చిన్న రసాలు, తోతాపురి, తెల్ల గులాబీ, పెద్ద రసాలు, సువర్ణరేఖ తదితర రకాలు ఉన్నాయి. ప్రస్తుత వాతావరణ ప్రభావం, మంచు కారణంగా ఇప్పటికే మమాడి తోటలకు 15 శాతం కూడా పూత రాలేదు. దీనికితోడు మామిడి చెట్లకు తామర పురుగు వైరస్ వ్యాపించడంతో పూత రావడం లేదని వాపోతున్నారు. అంతేకాకుండా అంతంత మాత్రంగా ఉన్న పూత కూడా రాలిపోతుందని చెబుతున్నారు. పూత మొత్తం రాలిపోతో ఇక దిగుబడి ఎలా వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తెగుళ్ల బారిన వరి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణలో యాసంగి సాగు జోరుగా సాగుతుండగా, మరోపక్క ఆదిలోనే వరి చేలుకు తెగుళ్ల బారిన పడుతున్నాయి. కూలీల కొరత ఉండటంతో బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్రల నుండి రప్పించి వారితో వరి నాట్లు పూర్తి చేసుకుంటున్నారు. అయితే నాట్లు పూర్తవుతున్న క్రమంలో వరి చేలను మొగి పురుగు దెబ్బతీస్తోందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాట్లు వేసిన వారంలోనే తెగుళ్ల బారిన పడుతున్నాయని వాపోతున్నారు. గతంలో వరి పొట్ట దశలో తెగుళ్ల భయం ఉండేదని, ఇప్పుడు మొదట్లోనే రావడం మింగుడు పడటం లేదు. మరోవైపు దోమపోటు, ఇతర తెగుళ్ల ఆశిస్తాయనే ఆందోళనలు కూడా రైతులను వెంటాడుతున్నాయి. పంట మార్పిడి లేకపోవడం, వాతావరణంలో వస్తున్న మార్పులతోనే తెగుళ్లనపెరుగుతున్నాయని అంటున్నారు.

## ‘రైతు బంధు’కు రూ.6,351 కోట్లు విడుదల

వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 17, ప్రభాత వార్త:** ప్రస్తుత యాసంగి సీజనుకు సంబంధించి రైతు బంధు కింద ఇప్పటి వరకూ 6,351.22 కోట్ల రూపాయలను జమ చేసినట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో 62,45,700 మంది రైతులకు చెందిన 11,00,306.38 ఎకరాకు గాను ఈ సొమ్మును పంపిణీ చేశామన్నారు. మంగళవారం ఒక్క రోజునే 1,60,648 మంది రైతులకు 550.14 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని చెప్పారు.

## కొత్త రాష్ట్రమైనా పచ్చదనం పెంపులో అద్భుత ప్రగతి

తెలంగాణలో పర్యటిస్తున్న ఇండియన్ ఫారెస్టు సర్వీస్ ట్రైనీలు

హారితహారం, అటవీపునరుద్ధరణ, అర్బన్ ఫారెస్టు పార్కులపై అధ్యయనం

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** ఇందిరాగాంధీ నేషనల్ ఫారెస్టు అకాడమీ, డెహ్రాడూన్‌లో శిక్షణలో ఉన్న 33 మంది 2021 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ ఫారెస్టు సర్వీసు అధికారులు తెలంగాణలో పర్యటించారు. జాతీయ ఫారెస్టు అకాడమీలో రెండేళ్ల శిక్షణలో ఉన్న ఈ అధికారుల బృందం క్షేత్ర పర్యటనలు, విజయవంతమైన అటవీ పద్ధతులను అధ్యయనం చేయటంలో భాగంగా హైదరాబాద్, సిద్దిపేట, మేడ్చేల్ కొత్తగూడెం జిల్లాలో రెండు రోజులు పాటు పర్యటించారు. పర్యావరణ మార్పులను ఎదుర్కొవటంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం, అటవీశాఖ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయంటూ ట్రైనీ ఐఎఫ్‌ఎస్‌ల బృందం ప్రశంసించింది. కొత్త రాష్ట్రమైన అడవులు నిర్వహణ, పచ్చదనం పెంపును ఒక ప్రాధాన్యత పథకంగా అమలు చేస్తూ గొప్ప ఫలితాలు రాబట్టారని రాష్ట్ర అటవీ అధికారులను అధ్యయన బృందం మెచ్చుకున్నారు. తెలంగాణలో చూసిన, నేర్చుకున్న అటవీ పద్ధతులు తమ సర్వీసులో చాలా ఉపయోగపడతాయన్నారు.

ముందుగా అరణ్య భవన్‌లో పిసిసిఎఫ్ ఆర్‌ఎం డోబ్రియాల్, ఇతర ఉన్నతాధికారులతో ఈ టీమ్ సమావేశమైంది. తెలంగాణ ఏర్పాటు తరువాత గత ఎనిమిదేళ్లుగా అటవీశాఖ అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలను పిసిసిఎఫ్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పం, పట్టుదలతో పాటు అటవీశాఖకు ఇచ్చిన ప్రోత్సాహంతో తెలంగాణకు హారితహారం విజయవంతం అయిందన్నారు. 270పైగా కోట్ల మొక్కలు నాటి 7.7 శాతం పచ్చదనం వృద్ధిని రాష్ట్రమంతటా సాధించామన్నారు. ఆ తరువాత అధికారుల బృందం మేడ్చేల్ కండ్లకోయ అర్భన్ ఫారెస్టు పార్కు, ఔటర్ రింగ్ రోడ్డు, రాజీవ్ రహదారిపై పచ్చదనం, రహదారి వనాల అభివృద్ధి, సిద్దిపేట జిల్లా నర్సంపల్లి బ్లాక్ ప్లాంటేషన్, అటవీ పునరుద్దరణ పనులు, ములుగు మోడల్ నర్సరీలను పరిశీలించారు. ప్రతిపాదిత ఫారెస్టు యూనివర్సిటీ క్యాంపస్ సందర్శించి, డీన్ ప్రియాంక వర్గీస్‌తోస మావేశమై ఫారెస్టు కాలేజీ విశిష్టతలను చర్చించారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ ప్రాంతాల్లో పర్యటించింది. క్షేత్రస్థాయిలో అటవీ అధికారులను ఎదురయ్యే సమస్యలు- పరిష్కార మార్గాలు, వన్యప్రాణల భద్రత, అటవీ రక్షణ, అగ్ని ప్రమాదాలు అరికట్టే పద్దతులను కొత్తగూడెం అటవీ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పిసిసిఎఫ్‌లు లోకేష్‌జైస్వాల్, ఎంసి పర్గెయిన్, ఏలూర్‌సింగ్ మేరు, అటవీ శాఖ నోడల్ అధికారి శాంతారామ్, డెహ్రాడూన్ అకాడమీ ఫ్యాకల్టీ గోత్రా వాట్మే, ఆయా జిల్లాలకు చెందిన చీఫ్ కన్జర్వేటర్లు, అటవీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భాషా పండితుల పదోన్నతుల్లో అస్పష్టత తగదు

ప్రమోషన్లు ఇవ్వకపోతే టెన్త్ స్పాట్ బహిష్కరిస్తాం

విద్యా మంత్రికి భాషా పండితుల జెఎసి విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాత వార్త:** భాషా పండితుల పదోన్నతుల విషయంలో నెలకొన్న అస్పష్టతను తొలగించి.. లాంగ్వేజ్ పండిట్స్‌కి పదోన్నతులు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని పండిత జేఏసీ డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్రం లో ఉపాధ్యాయులకు పదోన్నతులకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేస్తున్న సందర్భంగా భాషా పండితులకు అన్యాయం జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో భాషా పండితుల కోసం పోరాడుతున్న స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్(ఎస్‌ఎల్‌టీఏ-టీఎస్), రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ స్టేట్(ఆర్‌యూపీపీ-టీఎస్), రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ(ఆర్‌యూపీపీ-టీ) సంఘాలు కలిసి ఐక్యంగా పండిత జేఏసీగా ఏర్పడినట్టు ఎస్‌ఎల్‌టీఏ-టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్ తెలిపారు. పండిత జేఏసీ నేతలు మంగళవారం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి తమకు పదోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో జేఏసీ నేతలు జగదీష్, అబ్దుల్లా, చక్రవర్తుల శ్రీనివాస్, నర్సి ములు, కాంతి కృష్ణ, గౌరీ శంకర్, గోపాల్‌జీ, విజయ్‌కుమార్, కుమారస్వామి, హామీద్ ఖాన్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ 2017లో ఎల్‌బీ స్టేడియంలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో భాషా పండితులకు సీఎం కేసీఆర్ లక్షలాది మంది జనం సాక్షిగా ఇచ్చిన హామీని నెరవేర్చాలని జేఏసీ నేతలు మంత్రిని కోరారు. రాబోయే పదోన్నతుల షెడ్యూల్‌లోనే భాషా పండితులకు కూడా పదోన్నతులు ఇవ్వాలన్నారు. క్లియర్ వెకెన్సీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్(భాషలు) 960 పోస్టులపై కోర్టులో కేసు ఉన్నప్పటికీ పదోన్నతులు ఇవ్వడానికి సిద్ధమైన ప్రభుత్వం.. అప్‌గ్రేడ్ చేయబడిన 8630 పోస్టుల్లో భాషా పండితులకు కూడా పదోన్నతుల షెడ్యూల్‌లో స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్స్‌ను ఇవ్వా లని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అం దరితోపాటు పదోన్నతులు లభించ నిచో ఉన్నత తరగతులైన 9, 10 తరగతుల బోధనను నిలిపి వేయ డంతో పాటు 10వ తరగతి మూల్యాంకనాన్ని బహిష్కరిం చాల్సి న పరిస్థితులు తలెత్తకుండా చూసుకోవాలని మంత్రి దృష్టికి జేఏసీ నేతలు తీసుకొచ్చారు. స్పందించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి విద్యా శాఖా కార్యదర్శితో మాట్లాడి.. సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్టు జేఏసీ నేతలు తెలిపారు.



విద్యా శాఖ మంత్రి సబితారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పండిత జెఏసి నాయకులు

## అన్న చేతిలో తమ్ముడు హాతం



ఉప్పుల లింగయ్య (ఫైల్)

**సూర్యాపేట, జనవరి 17, ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా బాలెంల గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. పొలానికి నీళ్ల పెట్టే విషయంలో అన్నాదమ్ముళ మధ్య నెలకొన్న ఘర్షణలో తమ్ముడిని అన్న హత్య చేసిన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట మండల పరిధిలోని బాలెంల గ్రామానికి చెందిన ఉప్పుల లింగయ్య(36) అతని పెద్దనాన్న కుమారుడు ఉప్పుల సతీష్‌లకు గ్రామ శివారులో ఇద్దరికీ వ్యవసాయ భూమి ఉంది. లింగయ్య వ్యవసాయ భూమి పక్కనే ఎస్సారెస్పీ కాలువ పారుతుండగా లింగయ్య వ్యవసాయ భూమిలో నుండే సతీష్ భూమిలోకి నీరు రావాల్సి ఉండగా మూడు రోజులుగా పొలానికి నీళ్ల పెట్టే విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. సోమవారం ఎస్సారెస్పీ నీటి విడుదల చివరి రోజు కావడంతో సతీష్ పొలంలోకి నీరు విడుదల చేయాలంటూ లింగయ్యతో వాగ్వివాదానికి దిగాడు. దీంతో లింగయ్య నీరు విడుదల చేయకపోవడంతో అక్కడే ఉన్న గొడ్డలితో లింగయ్యపై దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో లింగయ్య తల, ఛాతీ భాగాల్లో బలంగా గాయాలు తగలడంతో లింగయ్యను చికిత్స కొరకు హైద్రాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు లింగయ్య సోదరుడు విష్ణు ఇచ్చిన ఫిర్యాధు మేరకు సతీష్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ సాయిరాం తెలిపారు.

## పిఎం కిసాన్ డబ్బు దొంగిలిస్తున్నారు

అప్రమత్తంగా ఉండాలి : కేంద్రం హెచ్చరిక

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ సొమ్మును దొంగిలిస్తున్నారని ఈ నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరించింది. ఎటువంటి ఓటీపీలు, మెస్సేజ్‌లు, ఈ మెయిల్‌కు సమాధానం ఇవ్వవద్దని సూచించింది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం మంగళవారం ఒక సర్క్యులర్ జారీ చేసింది. పీఎం కిసాన్ పథకం కింద డబ్బులు అకౌంట్‌లోకి పడిన వెంటనే సైబర్ నేరస్థులు వేగంగా అమాయకులైన రైతులకు నకిలీ మెసేజ్‌లు, ఓటీపీ, బ్యాంకు హెచ్చరికలకు సంబంధించిన సందేశాలు పంపుతున్నారని పేర్కొంది. అమాయక రైతుల మొబైల్ ఫోన్లకు కాల్ చేయడం లేదా వారికి బెదిరింపు సందేశాలు పంపడం ద్వారా వారి ఖాతా నుండి డబ్బు కాజేస్తున్నారని వెల్లడించింది. అందువల్ల రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. అనేక రాష్ట్రాల్లో రైతులు ఈ విధంగానే మోసపోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆ సర్క్యులర్‌లో పేర్కొంది. బ్యాంకు వివరాలు అడిగే ఈ మెయిల్, సందేశాలకు ప్రతి స్పందించవద్దని స్పష్టం చేసింది. ఆకర్షణీయమైన కమీషన్ ఆఫర్‌ల బారిన పడవద్దని సూచించింది.

## ఎన్నికల లబ్ధి కోసమే మార్కండేయ ప్రాజెక్టు హామీ

22న నాగర్‌కర్నూల్‌లో దళిత గిరిజన ఆత్మగౌరవ సభ

మాజీమంత్రి నాగం జనార్దన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్‌లోని మార్కండేయ ప్రాజెక్టు నిర్మాణంపై ఇచ్చిన హామి ఇప్పటి వరకు అమలు కాలేదని, ఎన్నికల లబ్ది కోసమే ఈ ప్రాజెక్టు హామి ఇచ్చారని మాజీ మంత్రి నాగం జనార్థన్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, ఎస్టీ సెల్ చైర్మన్ జగన్ నాయక్, ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టుసాయికుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాగం జనార్థన్‌రెడ్డి మాట్లాడుతూ మార్కండేయ ప్రాజెక్టులో ఇప్పటి వరకు కనీసం తట్టెడుమట్టి తీయలేదన్నారు. మార్కెండేయ ప్రాజెక్టు సందర్శనకు వెళితే అడ్డుకున్నారన్నారన్నారు. బిఆర్‌ఎస్ నాయకులు మా కార్యకర్తలపై దాడిచేసి గొంతుపై కాలుపెట్టి చంపే ప్రయత్నం చేశారన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్థన్‌రెడ్డి ప్రోద్భలంతోనే మాపై దాడి జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్యకర్తలపై దాడి చేసి చంపే ప్రయత్నం చేశారన్నారు. తిరిగి మాపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారన్నారు. కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క ప్రాజెక్టు కట్టింది లేదన్నారు. కెసిఆర్ అవినీతికి అడ్డూ అదుపు లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో ఏంచేశారని కెసిఆర్ దేశం మీదకు వెళ్తున్నారని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈనెల 22న నాగర్ కర్నూల్‌లో దళిత గిరిజన ఆత్మగౌరవ సభను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళతామన్నారు. ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత, గిరిజనులపై జరుగుతున్న దాడులకు నాగర్‌కర్నూల్ సంఘటన ఒక నిదర్శనం అన్నారు. నాగర్‌కర్నూల్ సంఘటన నీచానికి పరాకాష్ట అన్నారు. అక్కడ ప్రాజెక్టు సందర్శనకు కాంగ్రెస్ నేతలు వెళితే తప్పేంటి అంటూ ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ నాయకులపై దాడి చేసి చంపే ప్రయత్నం చేశారన్నారు. నాగర్ కర్నూల్ సంఘటనకు నిరసిస్తూ నాగర్ కర్నూల్‌లో దళిత గిరిజన ఆత్మగౌరవ సభ అన్నారు. పిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి మాట్లాడుతూ మార్కెండేయ ప్రాజెక్టు హామి ఇచ్చి ఎందుకు అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ హయాంలోనే దళితులకు న్యాయం జరిగిందన్నారు. బిజెపి నిజంగా కెసిఆర్‌పై పోరాటం చేస్తుంటే మెదక్ జిల్లాలోనే పోటీ చేయాలన్నారు. కాంగ్రెస్ బలంగా ఉన్న మహబూబ్‌నగర్‌లో మోడి, అమిత్ షా పోటీ అంటూ లీకులు ఇస్తున్నారన్నారు. కెసిఆర్‌కు లబ్ధి చేసేందుకు బిజెపి ప్రయత్నాలు అన్నారు. మహబూబ్‌నగర్‌లో ఎవరు పోటీ చేసినా గెలిచేది కాంగ్రెస్ అన్నారు.

## చేనేతకు ఎపి నుండి భారీ ఆర్డరు

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణ నుండి దుప్పట్లు, బెడ్ షీట్లు కొనుగోలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకొచ్చింది. ఇందులో భాగంగా తెలంగాణ నేత కార్మికులకు 600 కోట్ల రూపాయల మేర ఆర్డర్లు ఇస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తమ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖలకు చెందిన హాస్టళ్ల విద్యార్థుల కోసం 2.50 లక్షల బెడ్ షీట్లు, 55 వేల దుప్పట్లు కావాల్సి ఉందని ఆర్డర్‌లో పేర్కొంది.

కాగా ఈ ఆర్డర్లకు అనుగుణంగా తెలంగాణ చేనేత సహకార సంస్థ టెస్కో ఈ నెల నుండే వస్త్రాలను తయారీ చేయించేందుకు నేత కార్మికులకు బాధ్యతలను అప్పగించనుంది. దీని నిమిత్తం టెస్కో వస్త్రాల తయారీ ప్రణాళికను రూపొందిస్తోంది. చేనేత సహకార సంఘాలతో పాటు, నేత కార్మికుల ద్వారా ఈ ఆర్డరును తయారు చేయించనుంది. ఈ ఉత్పత్తుల తయారీకి అవసరమైన నూలు, పాలిస్టర్, రంగులు, రసాయనాలు, ఇతర సాగ్రిని టెస్కో నేత కార్మికులకు అంద చేయనుంది.

## ఇన్సూరెన్స్‌డబ్బుల కోసం డ్రైవర్ హాత్య



ధర్మానాయక్ (ఫైల్)

● ఓ వ్యక్తి సజీవదహనం కేసులో పెద్దట్విస్ట్
● పుణేలో దొరికిన నిందితుడు ధర్మానాయక్
● పోలీసుల అదుపులో పలువురు!

**టేక్మాల్, జనవరి 17, ప్రభాతవార్త:** ఓ వ్యక్తి సజీవ దహనకేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేక్కితించిన విషయం విధితమే. ఈకేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు హత్యగా భావించిన జిల్లా పోలీసులు త్వరితగతిన నిందితులను పట్టుకోవాలని పూర్తి స్థాయి విచారణ చేపట్టారు. కానీ పోలీసుల విచారణలో వెలుగులోకి వాస్తవాలు వారినే అవ్వాక్కైయోలా చేశాయి. వివరాల్లోకి వెళ్లితే మెదక్ జిల్లా టేక్మాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో కారు దగ్ధం.. ఒకరు సజీవ దహనమైన సంఘటనలో పెద్ద ట్వీస్ట్‌తో కూడిన సంచలన విషయాలు పోలీసుల విచారణతో వెలుగు చూశాయి. ఈ నెల 9వ తేదిన వెంకటాపూర్ గ్రామ శివారులో సోమవారం తెల్ల వారు జామున చోటుచేసుకున్న ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. సంఘటన స్థలం దొరికిన పెట్రోల్ బాటిల్ అధారంగా పోలీసులు ఈ కేసును సవాల్‌గా తీసుకొని ధర్యాప్తు ముమ్మురం చేశారు. టేక్మాల్ మండలం బీంలా తండాకు చెందిన పాత్లోత్ ధర్మా నాయక్ (48) అనే వ్యక్తి ఈయన ప్రభుత్వ ఉపాధ్యాయునిగా చేరి అనంతరం గ్రూపు2 రాసి హైదరాబాద్‌లోని సచివాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నట్లు పోలీసులు చెప్పారు. భార్య నీలా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు ముమ్మురం చేశారు. పోలీసుల విచారణలో పొంతన లేని సమాధానాలు రావడం పట్ల ధర్మా నాయక్ హిస్టరిని సైతం పోలీసులు సవాల్‌గా తీసుకొని ముందుకు సాగారు. అప్పుల ఉబిలో చిక్కుకొని.. పక్క డేత్ ప్రణాళికతోనే ఇన్స్‌రెన్స్ కోసమమే డ్రైవర్‌ను హత్య ఒకరు సజీవ దహనం కేసులో పెద్ద ట్వీస్ట్‌లను తెలుకొని పోలీసులు అవ్వాక్కైయ్యారు. ఎట్టకెలకు మృతుడు ధర్మా నాయక్ కాదని తెలుకున్నారు. ధర్మా నాయక్‌ను పుణేలో పట్టుకున్నట్లు తెల్సింది. ఈయనకు సహకరించిన వారిని కూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. నేడు పూర్తి వివరాలతో నిందితులను మీడియా ముందు ప్రవేశపెడతాని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియాదర్శిణి తెలిపారు. మిస్టరిని చేధించడం పట్ల పోలీసులను ప్రజలు అభినందిస్తున్నారు.

## తొమ్మిదేళ్లలో ఖమ్మం జిల్లాకు చేసిందేమీ లేదు

నియంత పాలనలో ప్రజల్లో విసుగు

సిఎం కెసిఆర్‌కు వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల బహిరంగ లేఖ

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** భవిష్యత్తు లేని బిఆర్‌ఎస్ ఎజెండాను దేశంపై రుద్దడానికి, మీ స్వార్ధ రాజకీయాలను దేశ వ్యాప్తం చేయడానికి ఖమ్మం జిల్లాలో మీ సభ నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఖమ్మం జిల్లాకు మీరు చేసిందేమి లేదని, మీ నియంత పాలనలో ఖమ్మం జిల్లా ప్రజలు విసుగు చెందారన్నారు. రాజకీయ, సాంస్కృతిక చైతన్యానికి ప్రసిద్ధి చెందిన ఖమ్మం జిల్లా ప్రజలు, గత ఎన్నికల్లో మిమ్మల్ని దారుణంగా ఓడించి, మీ పాలనకు చెంపపెట్టులాంటి తీర్పునిచ్చారన్నారు. అదే ఖమ్మం జిల్లాలో జనవరి 18న సభ నిర్వహించి, రాజకీయ లబ్ధి పొందాలని చూడటం సిగ్గుచేటు అన్నారు. రెండు దఫాలుగా ఖమ్మం జిల్లాకు మీరుచేసింది శూన్యం. మళ్లీ అదే ఖమ్మం జిల్లాను మీ స్వార్థ రాజకీయాలు కోసం వాడుకుంటున్నారన్నారు. మీరెంత చేసినా వచ్చే ఎన్నికల్లో ఖమ్మం జిల్లా జనం మీకు బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా మీ నిర్లక్ష్యపూరిత ధోరణితో ఖమ్మం జిల్లా వెనుకబడిపోయిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలాయన్నారు. ఎపిలో ఎనిమిది విలీన మండలాలకు ఎందుకు వ్యతిరేకంగా పోరాటం చేయలేదన్నారు. భారీ వరదలతో వేలాది మంది బాధితులు రోడ్డున పడితే ఎందుకు ఆదుకోలేదని ప్రశ్నించారు. భద్రాచలం ముంపు ప్రాంతాల పరిరక్షణకు రూ.1000కోట్లు కేటాయిస్తామని గొప్పలు చెప్పారు. ఇంకా పనులు ఎందుకు పనులు మొదలు పెట్టలేదన్నారు.

### గ్రానైట్ పరిశ్రమకు విద్యుత్ సబ్సిడీలపై మీ వైఖరి ఏమిటి?

జిల్లాలో మిర్చి రైతుల ఆత్మహత్యలు ఎందుకు అరికట్టడం లేదన్నారు. ఖమ్మం గడ్డపై అడుగు పెట్టేముందు వీటికి సమాధానం చెప్పాలన్నారు. ఒక బాధ్యతయుత రాజకీయ నాయకురాలిగా ప్రజా సమస్యలపై అవిశ్రాంతంగా పోరాడుతున్న నేతగా ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్నానని, వీటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# 'భోళాశంకర్' షూటింగ్ ప్రారంభం

మెగాస్టార్ చిరంజీవి హీరోగా స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. షూటింగ్ మంగళవారం పున:ప్రారంభమైంది.. మెగా బ్లాక్‌బస్టర్ ఫెస్టివల్ వైబ్‌ను కొనసాగిస్తూ హై పాజిటివ్ ఎనర్జీతో రామబ్రహ్మం సుంకర భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈసినిమా కొత్త షెడ్యూల్ హైదరాబాద్‌లోని భారీ కోల్‌కతా సెట్‌లో



మంగళవారం ప్రారంభమైంది.. వాల్తేరు వీరయ్యతోచిరంజీవి బ్లాక్ బస్టర్ సాధించటంతో భోళాశంకర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మెహర్ రమేష్, చిరంజీవిని స్టైలిష్, ఇంకా మాస్ క్యారెక్టర్‌తో ప్రెజెంట్ చేస్తున్నారు.. ఈచిత్రంలోనేషనల్ అవార్డు విన్నర్ కీర్తి సురేష్ చిరంజీవికి సోదరిగా నటిస్తోంది.. డాజ్లింగ్ బ్యూటీ తమన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. క్రియేటివ్ కమర్షియల్స్ తో కలిసి అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్నినిర్మిస్తోంది.. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు.. ఈసినిమా ప్రమోషనల్ మెటీరియల్‌కు మంచి స్పందన వస్తోంది..

# 'సలార్' షూటింగ్ కబుర్లు



ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ , ప్రభాస్ కాంబినేషన్‌లో వస్తున్నమూవీ సలార్.. అటు ప్రభాస్ ఫ్యాన్స్, ఇటు ప్రశా ంత్‌నీల్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు..తాజాగా మేకర్స్ ఈచిత్రంపై అప్‌డేట్‌తో అభిమానులను ఖుషీచేవారు.. సలార్ మూవీ షూటింగ్ మరో 30 నుంచి 35 రోజుల్లో పూర్తవుతుందని టీం పేర్కొంది.. తదుపరి షూటింగ్ షెడ్యూల్‌లో ప్రభాస్ పాల్గొం టారని పేర్కొంది.. మరో రెండు రోజుల్లో జరిగే షెడ్యూల్‌లో ప్రభాస్ పాల్గొని ఈనెలాఖరు వరకు ఎక్కడా ఆపకుండా షూటింగ్‌లో పాల్గొంటారని మేకర్స్ తెలిపారు.. ఈ షెడ్యూల్‌తో మెజీరిటీ షూటింగ్ పూర్తవుతుందని పేర్కొన్నారు. మిలిగిన భాగాన్ని రానున్న కొద్ది వారాల్లో ముగించను న్నారు.. ఈ ఏడాది సెప్టెంబర్ 28న ఈచిత్రానినిన విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు.. ఈచిత్రాన్ని విజయ్ కిరంగదూర్ నిర్మిస్తున్నారు. హోంబలే ఫిల్మ్స్ పతాకంపై తెరకెక్కుతోంది.. ఇప్పటికే యూరప్ మిడిల్ ఈస్ట్ ఆఫ్రికాలో ని పలుదేశాల్లో చిత్రీకరణ జరిపారు.. సలార్ మూవీని నిర్మాతలు మొత్తం 5 భాషల్లో విడుదలచేయనున్నారు. ఏకకాలంలో కన్నడ, తెలుగు భాషల్లో చిత్రీకరణ జరుపుతున్నారు. సలార్‌లో శృతి హాసన్, పధ్వీరాజ్ సుకుమారన్, జగపతిబాబు, ఈశ్వరీరావు, శ్రియా రెడ్డి తదితరులు నటిస్తున్నారు.

# హాలీవుడ్ తరహాలో ' ఏ మాస్టర్ పీస్'

శుక్ర, మాటరాని మౌనమిది వంటిచిత్రాలతో ప్రతిభ గల దర్శకుడిగా పేరొంది సుకు పుర్వాజ్ , కమర్షియల్‌గా రెండుచిత్రాలు విజయవంతం అయ్యాఇ.. ఈ యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ తాజాగా తన మూడవ చిత్రం ఏ మాస్టర్ పీస్‌కు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే.. సూపర్ హీరో బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కించనున్న ఈచిత్రాన్ని సినిమా బండి ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీకాంత్ కండ్రేగుల



నిర్మిస్తున్నారు. మంగళవారం ఈసినిమా హీరోసూపర్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సారి దర్శకుడు ఈసినిమాను హాలీవుడ్ రేంజ్‌లో సరికొత్త కంటెంట్, ప్రజెంటేషన్‌తో రూపొందిస్తున్నట్టు తెలిసింది.. తమ సూపర్ హీరో ఎలా ఉండబోతున్నాడో.. తను ఎలా చూపించబోతున్నాడో ఒక్క పోస్టర్‌తో దర్శకుడు తెలిపారు.. పిల్లలకు ఎంతో ఇష్టమైన సూపర్‌హీరోను మన తెలుగు ప్రేక్షకులకు కూడ పరిచయం చేస్తూ ఎక్కడా కాంప్ర మైజ్ కాకుండా చిత్రీకరించబోతున్నాం అంటూ తెలిపారు.. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులుపూర్తి చేసుకుని ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి 10 వరకు అరకులో మొదటి షెడ్యూల్ , ఫిబ్రవరి 18 నుంచి మార్చి 30 వరకు రెండో షెడ్యూ ల్ చివరగా కులూ మనాలీ లో ఏప్రిల్ 2 నుంచి ఏప్రిల్ 10 వరకు షూటింగ్ పూర్తి చేయ నున్నట్టు నిర్మాత తెలిపారు.. అరవింద్ కృష్ణ, బిగ్‌బాస్ ఫేం అషురెడ్డి, స్నేహా గుప్త తదితరులు నటిస్తున్నారు.

# స్టార్ హీరోకి తీవ్రగాయాలు

బిచ్చగాడు' చిత్రంతో హీరోగా పరిచయం అయ్యారు విజయ్ అటోనీ... తాజాగా ఒకషూటింగ్‌లో ఆయన తీవ్రగాయాలపాలయ్యారు. ప్రస్తుతం ఆయన వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.. నటుడిగానే కాకుండా దర్శకుడిగా తనప్రతిభను నిరూపించుకున్న అంటోనీ.. పలుచిత్రాలతో బిజీ



ఉన్నారు. ఆయనకు 2023 చాలా కీలక ఏడాది అనిఅంటున్నారు... ఆయన చేస్తున్నచిత్రాలు ఇపుడు ఆరు దాకా ఉన్నట్టు తెలిసింది. ఇవన్నీ ఈ ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి.. గతంలో సంచలన విజయంసాధించిన బిచ్చగాడు సినిమాకు సీక్వెల్‌ను ఇపుడు రూపొందిస్తున్నారు.. ఈ మూవీకి ఆయన దర్శకత్వం వహిస్తున్నారు కూడ.. తాజాగా ఈచిత్రం షూటింగ్ జరుగుతోంది వాటర్‌బోట్‌లో వెళ్తుండగా, ప్రమాదవశాత్తూ బోట్ అదుపు తప్పి, మరో బోట్‌ను ఢీకొనటంతో విజయ్ అంటోనీ తీవ్రంగా గాయపడ్డారని తెలిసింది..దీంతో ఆయన్ని వెంటనే కౌలాలంపూర్‌లోని ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నట్టు తెలిసింది. విజయ్ అంటోనీ సతీమణి హుటాహుటిన మలేసియాకు బయలుదేరారు.. ఈప్రమాదం ఇండస్ట్రీలో షాకింగ్‌కు గురిచేసింది.. విజయ్‌అంటోనీ త్వరగా కోలుకోవాలని, ప్రముఖులు, అభిమానులు కోరుకుంటున్నారు.



న్యూ ఫోటోలుక్
జాన్వీకపూర్

# రాజమౌళి, కీరవాణిలకు చెర్రీ కంగ్రాట్స్

దర్శక ధీరుడు రాజమౌళి తెరకెక్కించిన చిత్రం ఆర్‌ఆర్‌ఆర్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతటి సంచలన విజయం సాధించిందోతెలిసిందే.. యంగ్‌టైగర్ ఎన్టీఆర్, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ కలిసి నటించిన సంగతి తెలిసిందే.. ఈచిత్రం ఇప్పటికే పలు ఇంటర్నేషనల్ అవార్డులను సొంతంచేసుకుంది.. తాజాగా మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ ఈచిత్ర దర్శకుడు రాజమౌళి, సంగీత



దర శకుడు ఎంఎం కీరవాణిలకు సోషల్‌మీడియా ద్వారా అభినందనలు తెలిపారు. క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుల్లో ఆర్‌ఆర్‌ఆర్ మూవీ ఉత్తమ విదేశీ భాషా చిత్రంగా అవార్డు గెలిచినందుకు రాజమౌళిని, నాటు నాటు పాట ఉత్తమ పాట,ఉత్తమ మ్యూజిక్ స్కోర్‌కు అవార్డులు గెలుపొందటం పట్ల ఎంఎం కీరవాణికి ఆయన కంగ్రాట్స్ తెలిపారు.. రామ్‌చరణ్ పోస్ట్‌చేసిన కొద్దిసేపటికే ఈ పోస్ట్ వైరల్‌గా మారింది.. ఈచిత్రంలో ఆలియాభట్, ఒలివిఆయా మోరిస్ ,శ్రియ శరణ్, అజయ్ దేవగన్, రాహుల్ రామకృష్ణ నటించిన సంగతి తెలిసిందే.

# యంగ్ బ్యూటీ ఆఫర్ల జోరు!

యువతరం కలల రాణి శ్రీలీల.. తాజాగా వరుస ప్రాజెక్టులకు సంతకాలు చేస్తోంది.. ఇటీవలే మాస్ మహా రాజా రవితేజతో 'ధమాకా' చిత్రంలో నటించింది. ఈచిత్రంలో అమె అద్భుత నటనతో ఆకట్టుకుంది.. తదుపరి ఈ భామ మహేష్ సరసన క్రేజీగా నటించేందుకు రెడీ అవుతోంది.. మహేష్‌బాబు-పూజా హెగ్డే



జోడీగా త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం లో శ్రీలీల హీరోయిన్‌గా కన్ఫర్మ్ అయ్యింది. ఈమేరకుఈ చిత్రంయూనిట్‌అధికారికంగా ప్రకటిం చింది.. మసాలా ఎంటర్‌టైనర్‌లో మహేష్‌బాబు-పూజాహెగ్డేలతో కలిసి శ్రీలీల నటించనుంది.. ఇద్దరి భామలకు సమ ప్రాధాన్యం ఉంటుందని నిర్మాత నాగవంశీ వెల్లడించారు.. జనవరి 18న చిత్రీకరణ ప్రారంభించి ఆగస్టు 11 వరకు చేయాలని మేకర్స్ నిర్ణయించారు. ఇదిలా ఉండగా శ్రీలీల తదుపరి వైష్ణవ్‌తేజ్ -రామ్ పోతినేని -నితిన్ సహా బాలకృష్ణ వంటి సీనియర్లతో సినిమాలు చేస్తోంది. మంచికథలతో అభిమానులను అలరించేందుకు రెడీ అవుతోంది.. ఈ తరుణంలో మహేష్ బాబు సినిమాలో ఆఫర్ రావటం ఆమె కెరీర్‌కు పెద్ద ప్లస్ కానుందని అంటున్నారు. మహేష్ మూవీలో ఈ భామ కన్ఫర్మ్ అనే ప్రకటన వచ్చిన తదుపరి మరోవైపు ఇన్‌స్టాలో సంక్రాంతి దేవతలా ప్రత్యేకమైంది శ్రీలీల.. తల్లితో కలిసి సంక్రాంతి పండుగను జరుపుకుంటున్న శ్రీలీల వీడియో ఒకటి ఇపుడు వైరల్ అయ్యింది..

# రజనీకాంత్ 'జైలర్'లో సునీల్ లుక్



సూపర్ స్టార్ రజనీకాంత్ తర్వాత నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో జైలర్ సినిమాలో కన్పించనున్నారు.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈసినిమా నిర్మాణ పార్ట్‌ను త్వరలోనే పూర్తిచేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.. సినిమాపై మంచి హైప్ ఉంది. స్టార్ తెలుగు కమెడియన్ సునీల్ ఈసినిమా సెట్స్‌లో జాయిన్ అయినట్టు ప్రొడక్షన్ హౌస్ తాజా వెల్లడించింది.. సునీల్ మాస్ అండ్ పవర్‌ఫుల్‌గా కన్పిస్తున్న పోస్టర్‌ను తాజాగా విడుదలచేశారు.. సూపర్‌స్టార్ చిత్రంలో సునీల్ కీలక పాత్ర పోషించటం విశేషమే.. ఇదిలా ఉండగా శివకార్తికేయన్ 'మావీరన్', కార్తీ 'జపాన్' లో కూడ సునీల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# షూటింగ్‌లో గాయపడిన పల్లవీజోషి



ది కాశ్మీరీ ఫైల్స్‌తో సంచలనం సృష్టించిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి ప్రస్తుతం పాన్‌ఇండియాచిత్రం ది వాక్సిన్ వార్ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. ఐయామ్ బుద్ధప్రొడక్షన్ పతాకంపై పల్లవి జోషీ ఈచిత్రాన్ని నిర్మించటంతోపాటు కీలకపాత్ర పోషిస్తున్నారు.. ప్రస్తుతం ఈచిత్రం చివరి షెడ్యూల్ హైదరాబాద్‌లో జరుగుతోంది.. తాజాగా ఈ చిత్రం సెట్‌లో ఓ సన్నివేశం చిత్రీకరిస్తుండగా, నటి పల్లవి జోషీ గాయ పడ్డారు.. ఓ వాహనం అదుపు తప్పి ఢీకొట్టినట్టు స్థానికులు తెలి పారు.. ఈ ప్రమాదంలో ఆమెకు స్వల్ప గాయాలు అయ్యాయి. దీంతోసమీపంలోని హాస్పిటల్‌లో చికిత్స అందించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉందని , అభిమానులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని యూనిట్ పేర్కొంది.. దివాక్సిన్ వార్‌లో అనుపమ్ ఖేర్, నానా పటేకర్, దివ్య సేథ్ నటిస్తున్నారు. ది కాశ్మీర్‌ఫైల్స్ కోసం వివేక్ అగ్నిహోత్రితో పనిచేసిన అభిషేక్ అగర్వాల్ తన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్ ద్వారా దేశవ్యాప్తంగా ది వాక్సిన్ వార్‌ను విడుదల చేయనున్నారు. 2023 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న ఈచిత్రాన్ని విడుదలచేయనున్నారు.

# 'సార్' నుంచి 'బంజారా' సాంగ్

శ్రీశ్రీ, వేటూరి తర్వాత జాతీయ అవార్డు అందుకున్న తెలుగు గీత రచయిత సుద్దాలఅశోక్ తేజ. మూడు దశాబ్దాల సినీజీవితంలో ఆయన ఎన్నో అద్భుతమైన పాటలకు ప్రాణం పోశారు.. ఆయన నేను సైతం అంటూ ఆవేశాన్ని రగిలించారు.. సారంగ దరియా.. అంటూ కాలు కదిపేలా చేయగలరు.. ఆయన తన కలంతో ఎన్నో భావాలు పలికించగలరు.. తాజాగా ఆయన కలం నుంచి మరో మధురగీతం జాలువారింది.. ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ నేతృత్వంలో పలుచిత్రాల నిర్మాణంతో దూసుకుపోతున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ స్టార్ యాక్టర్ ధనుష్‌తో కలిసి సార్‌చిత్రాన్ని



శ్రీమతి సాయి సౌజన్య (ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థ)తో కలిసి నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ చిత్ర నిర్మాణ సంస్థ సార్‌కు సమర్పకులుగా వ్యవహరిస్తోంది..సార్ ధనుష్‌తో సంయుక్త మీనన్ జోడీగా నటిస్తోంది.. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషలోల నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నిర్మాణ కార్యక్రమాలు ముగింపు దశలోఉన్నాయి.. మరోవైపు ఈచిత్రం పాటల ప్రచార పర్వం వైపు అడుగుతు వేసిందియూనిట్.. ఇందులో భాగంగా ఈచిత్రానికి సంబంధించి 'బంజారా' పాటను మంగళవారం విడుదల చేశారు.. సుద్దాల అశోక్ తేజ అందించిన సాహిత్యం హృదయాన్ని హత్తుకునేలా ఉంది. తాజాగా విడుదలైన లిరికల్ వీడియో ఆకట్టుకుంటోంది.. అందులోని లొకేషన్లు పల్లె వాతావరణాన్ని ప్రతిబింభించేలా ఉన్నాయి.. హీరో ఊరిలో వాళ్లతో కలిసి నాట్యం చేయటం,. అలాగే హోటల్‌లో స్నేహితులతో కలిసి తిని బయటకు వచ్చాక అక్కడున్నచిన్నారికి బ్బు సాయం చేయటం వంటివి అతని పాత్ర తీరుని స్వభావాన్ని తెలియజేస్తున్నాయి.. ఇటీవల ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచారచిత్రాలు , ఇటీవల విడుదలైన మాస్టారు, మాస్టారు గీతం సార్‌పై సినిమా వీక్షకుల్లో అమితాసక్తి కల్గించాయి. విద్యావ్యవస్థ తీరు తెన్నులపై హీరోసాగించే ప్రయాణం అందులోని సమస్యలు, సంఘటనల సార్‌జీవితాన్ని ఏ తీరానికి చేర్చాయన్నది అటు ఆసక్తిని, ఇటు ఉద్విగ్నతకు గురిచేస్తుందని నిర్మాతలు తెలిపారు. తెలుగు,తమిళ భాషల్లో సార్ చిత్రం ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు.

# సెంటర్‌ఆఫ్ ఎట్రాక్షన్‌గా ...






మాజీ మిస్ యూనివర్స్ చేసిన ఓ మ్యాజిక్ గురించి ఇపుడు యూత్‌లో టాక్‌ఆఫ్‌ది టౌన్‌గామారింది.. మిస్ యూనివర్స్ 2021 హర్నాజ్ సంధు, తాజాగా మిస్ యూనివర్స్ 2022 బ్యూటీ కాంటెస్ట్‌కు హాజరయ్యారు. ఈ వేదికపై ఆమె ఎమోష న్‌ను రగిలించిన తీరు అందరినీ విస్మయం కల్గించింది.. కళ్లన్నీ ఆమె ధరించిన అందమైన బ్లాక్ గౌన్‌పైనే పడ్డాయి. సియాషా షిండే రూపొందించిన బ్లాక్ గౌను ఆమె ధరించి ర్యాంప్ వాక్ చేసింది.. ఈ గౌన్‌పై మాజీమిస్ యూనివర్స్‌ల ఫొటోలు హైలెట్‌గా నిలిచాయి.. ' ఇది ఎంతో ఉద్విగ్నమైన క్షణం.. సుస్మితాసేన్, లారా దత్తా వారి కీర్తి కిరీటంలో కలికితురాయి అనదగ్గ కిరీటాలను అందుకుని ఎందరికో స్ఫూర్తినిచ్చారు.. ఈ గౌన్‌ను రూపొందించాలన్న ఆలోచన అందరి మనసులను దోచేసింది. అభిమానుల్లో నిరంతరం ఎంతో క్రియేటివిటీతో స్ఫూర్తిని నింపటం ఇది ఎంతో గొప్ప చర్య.. హర్నాజ్‌కి హ్యాటా ్సఫ్ అంటూ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా టూపీస్ గౌనులో టోన్-అన్ష్-టోన్ సీక్వెస్ట్ కాంటూర్ డిజైన్‌తో ఫిట్టింగ్ బ్లాక్ గౌనులో హర్నాజ్ చాలా ప్రత్యేకంగా కన్పించింది.. ప్రస్తుతం దీనికి సంబంధించి ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

# వరుణ్‌తేజ్ తాజా చిత్రం లుక్

మెగా ఫ్యామిలీ హీరో వరుణ్‌తేజ్ ..తన కెరీర్‌లో డిఫరెంట్ సినిమాలుచేస్తూ అలరిస్తున్నారు.. తాజాగా పలు ఇంట్రెస్టింగ్ సబ్జెక్టుల్లో నటిస్తున్నారు. టాలీవుడ్ దర్శకుడు ప్రవీణ్ సత్తారుతో కలిసి తన 12వ సినిమాను రివీల్ చేశారు. ఇది కూడ ప్రవీణ్ సత్తారు మార్క్ మూవీగానే



తెరకెక్కించనున్నారు.. ఈసినిమాపై ఇపుడు ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. ఈచిత్రం టైటిల్, ఫస్ట్‌లుక్‌ను ఈనెల 19న రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు.. ఇందుకు సంబంధించి పోస్టర్‌ను డిజైన్ చేశారు.. ప్రముఖ సంగీత దర్శకుడుమిక్కీ జే.మేయర్ సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ నిర్మాత బివిఎస్ ఎన్‌ప్రసాద్ నిర్మాణం వహిస్తున్నారు.

# కోలుకుంటున్నా.. మిమ్మల్ని అందరినీ త్వరలోనే కలుస్తా

### చికిత్సపొందుతున్న రిషబ్‌పంత్ ట్వీట్ వైరల్



**ముంబయి:** రోడ్డుప్రమాదంలో గాయపడిన రిషబ్‌పంత్ ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రమాదం తర్వాత తొలిసారి రిషబ్‌పంత్ సోషల్‌మీడియా వేదికగా స్పందించాడు. తన సర్జరీ విజయవంతమైందన్న పంత్ తాను కోలుకుంటున్నానని తెలిపాడు. తనముందున్న సవాళ్లను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నానన్నాడు. బిసిసిఐకి, బిసిసిఐ కార్యదర్శి జైషాకు ప్రభుత్వ యంత్రాంగానికి ధన్యవాదాలుతెలిపాడు. నా అభిమానులు,సహచరులు, డాక్టర్లు, ఫిజియోలకు ధన్యవాదాలు. నాకు మానసికంగా అండగా నిలిచి ఎంతోప్రోత్సహించారని, మీ అందరినీ మైదానంలోచూసే క్షణంకోసం ఎదురుచూస్తున్నానంటూ పంత్ ట్వీట్‌చేసాడు. ప్రమాదంనుంచి కోలుకుంటున్నానంటూ పంత్‌చేసిన ట్వీట్లు కాసేపట్లోనే వైరల్ అయ్యాయి.పంత్ వేగంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ నెటిజన్లు కామెంట్లుపెడుతున్నారు. కాగా పంత్‌కు అయ్యే వైద్యఖర్చులు తామేభరిస్తామని, అన్నివిధాలా అండగా ఉంటామని బిసిసిఐప్రకటించింది. ప్రమాదం కారణంగా పంత్ ఈ ఏడాదిలో ఎక్కువకాలం క్రికెట్‌కు దూరం కానున్నట్లు తెలుస్తోంది. ఐపిఎల్‌తోపాటు వన్డేవరల్డ్‌కప్‌లోనూ పంత్ ఆడే అవకాశాలు లేవు. సెంట్రల్‌కాంట్రాక్టులో ఉన్న పంత్‌కు వార్షికవేతనంగా ఐదుకోట్లు, ఐపిఎల్ వేతనం 16 కోట్లు చెల్లిస్తామని బిసిసిఐప్రకటించింది.

# ఐసిసి టెస్ట్‌ర్యాంకింగ్స్‌లో వెబ్‌సైట్ తప్పులు!

**ముంబయి:** ఐసిసి టెస్టుర్యాంకింగ్స్‌లో టీమిండియా అగ్రస్థానానికి చేరింది. వారం పదిరోజులవరకూ ఆస్ట్రేలియానే మొదటిస్థానంలో ఉండేది. ఈ గ్యాప్‌లోటెస్ట్‌క్రికెట్ ఆడకుండానే ఆసీస్‌ను భారత్ ఎలా వెనక్కినెట్టిందనేది ఆశ్చర్యంగా ఉంది. ఐసిసి వెబ్‌సైట్‌లో తప్పులవల్ల ఇలాజరిగింది. వాస్తవానికి 126 పాయింట్లతో ఆసీస్ అగ్రస్థానంలో ఉంది. కానీ ఐసిసి వెబ్‌సైట్ లోమాత్రం భారత్ 115 పాయింట్లతో నంబర్‌వన్‌గా ఉందని ఆస్ట్రేలియా 111 పాయింట్లతోరెండోస్థానంలో ఉన్నట్లు వెల్లడించింది. కొద్దిసేపటికే తప్పును గుర్తించిన ఐసిసి సరిచేసింది. కానీ అప్పటికే స్క్రీన్‌షాట్లు తీసిన క్రికెటర్లు అంతర్జాతీయ మండలితప్పులగురించి మీడియాలో పోస్టులుపెట్టేసారు. సొంతగడ్డపై ఆసీస్‌తో నాలుగుటెస్టుల సిరీస్ ఆడుతున్న భారత్ ఆసీస్‌ను ఓడిస్తే నంబర్‌వన్‌స్థానానికి చేరే ఛాన్స్ ఉంది. ఐసిసి మరో తప్పుఏమిటంటే టెస్టుర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్ 88 పాయింట్లు ఆరోస్థానంలో ఉంటే వెస్టిండీస్ 79 పాయింట్లతో 8వ స్థానంలో ఉన్నాయి. కానీ ఐసిసి వెబ్‌సైట్‌లో తప్పుదొర్లినసమయంలో పాకిస్థాన్‌కంటే వెస్టిండీస్‌ముందున్నట్లు కనిపించింది.ఈనెల 8న టెస్టుటీమ్‌ర్యాంకింగ్స్‌లో ఆసీస్ 126 పాయింట్లతో నంబర్‌వన్‌గా ఉంటే భారత్ 115 పాయింట్లతో రెండోప్లేస్‌లో ఉంది. తర్వాత ఆసీస్‌టెస్టుమ్యాచ్‌లు ఆడలేదు. కానీ భారత్ 115 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంటేఆసీస్111 పాయింట్లతోరెండోస్థానానికి పడిపోయింది. ఆసీస్ ఆడకుండానే 15 పాయింట్లను ఎలా కోల్పోయిందంటూ ప్రశ్నలు వేసారు. ఈతప్పులు పక్కనపెటిటే మూడు ఫార్మాట్లలోనూ నంబర్‌వన్‌గా నిలిచే ఛాన్స్ భారత్‌ఖు ఉంది. టి20ల్లో ఇప్పటికే నంబర్‌వన్‌గా ఉన్న టీమిండియా కివీస్‌తో వన్డేసిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేస్తే వన్డేల్లో అగ్రస్థానానికి చేరుకుంటుంది. ఆస్ట్రేలియాతో జరిగే టెస్టుసిరీస్‌లో విజయం సాధిస్తే లాంగ్‌ఫార్మాట్‌లోనూ టీమిండియా నంబర్‌వన్‌గా నిలుస్తుంది.




# తొలివన్డేకు టీమిండియా రెడీ

**న్యూఢిల్లీ:** శ్రీలంకతో వన్డేసిరీస్‌ను వైట్‌వాష్‌చేసిన రెండురోజులకే మరో టఫ్‌ఫైట్‌కు భారత్ సిద్ధం అవుతోంది. ఈ ఏడాది వన్డే ప్రపంచకప్ ఉండటంతో టీమిండియా వరుసపెట్టి సిరీస్‌లను ఆడనుంది. ఈ క్రమంలో న్యూజిలాండ్‌తోమూడు మ్యాచ్‌ల సిరీస్‌కు సిద్ధం అయింది. ఇందులోభాగంగా హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో బుధవారం తొలి వన్డేజరగనుంది. మ్యాచ్‌మధ్యాహ్నం 1.30 గంటలకు ఆరంభం కానుంది. తొలిమ్యాచ్‌లో నెగ్గి సిరీస్‌లో ఆధిక్యంలోకి వెళ్లాలని ఇరుజట్లు కూడా పట్టుదలగా ఉన్నాయి. నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శ్రీలంకసిరీస్‌కు ఆడిన జట్టులో భారీ మార్పులుచేసింది. కెఎల్‌రాహుల్ ఈసిరీస్‌కు పెళ్లికారణంగా దూరం అయ్యాడు. కుటుంబపరమైన కారణాలతో యంగ్ ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్‌కూడా ఆడటం లేదు. చివరినిమిషంలో వెన్నుగాయంతో శ్రేయస్ అయ్యర్‌కూడా తప్పుకున్నాడు. అయ్యర్‌స్థానంలో రజత్‌పటీదార్ టీమిండియాలోచోటు దక్కించుకున్నాడు. రిషబ్‌పంత్ కారుప్రమాదంకారణంగా ఈ ఏడాదిక్రికెట్‌కు దూరం అయ్యాడు సంజూశాంసన్ ఈసిరీస్‌కు ఎంపికకాలేదు. దాంతో ఇషాన్‌కిషన్‌కు బ్యాటకప్ వికెట్‌కీపర్‌గా తెలుగు కుర్రాడు శ్రీకర్‌భరత్‌ను ఎంపికచేసారు.అయితే వన్డేసిరీస్‌లో ఈసారి ఛాన్స్ అనుమానమే. ఇక మ్యాచ్‌లో భారత్‌ముగ్గురుపేసర్లు ఇద్దరు ఆల్‌రౌండర్లు, ఒక స్పిన్నర్ ఐదుగురు బ్యాటర్లుతోకలిసి ఫార్ములాను అనుసరిస్తోంది.

శ్రీలంకతోమూడో వన్డేకు దూరం అయిన ఉమ్రాన్ మాలిక్ తిరిగిజట్టులోకి రావచ్చు. అక్షర్‌స్థానంలో వాషింగ్టన్‌సిందర్‌బరిలోకి దిగుతాడు. రాహుల్ లేనికారణంగా వికెట్‌కీపర్‌గా ఇషాన్‌కిషన్ ఖరారుఖాయం. బంగ్లాదేశ్‌తో జరిగిన మూడో వన్డేలో డబుల్‌సెంచరీచేసిన తర్వాత ఇషాన్ ఇకషన్ ఆడుతున్న తొలిమ్యాచ్ ఇదే. విరాట్‌కోహ్లీసూపర్‌ఫామ్‌లో ఉండటం, శుభ్‌మన్‌గిల్ టచ్‌లో ఉండటంతో ఈసిరీస్‌లో భారత్‌ఫేవరేట్‌గా బరిలోకి దిగనుంది. ఇక కేన్‌విలియమ్సన్ లేకుండానే న్యూజిలాండ్ ఈసిరీస్ ఆడేందుకు భారత్‌కువచ్చింది. టామ్ లాథమ్ కెప్టెన్‌గా వ్యవహారిస్తున్నాను. వన్డేసిరీస్‌కు తొలతిమ్యాచ్‌కు రోహిత్‌శర్మ, గిల్, కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్; ఇషాన్‌కిషన్, హార్థిక్‌పాండ్యా, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, షమీ, సిరాజ్, ఉమ్రాన్‌మాలిక్‌లుంటారని అంచనా.

# జూ.ఎన్టీఆర్‌తో క్రికెటర్ల ములాఖత్



**హైదరాబాద్:** న్యూజిలాండ్‌తో బుధవారంనుంచి వన్డేసిరీస్‌కు తలపడనున్న టీమిండియా జట్టు ఒకరోజుముందే హైదరాబాద్‌చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి రోహిత్‌శర్మ ముందురాగా తర్వాత హార్థిక్‌పాండ్య, సూర్యకుమార్‌యాదవ్, కుల్దీప్ యాదవ్, విరాట్‌కోహ్లీ వస్తున్న విడియోను నెట్టింట వైరల్‌చేసారు. భారత క్రికెటర్లు పార్క్ హయత్‌హోటల్‌లోబసచేసారు. కాగా సూర్యకుమార్‌యాదవ్ చాహల్, గిల్ తదితరులు జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి దిగినఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. సూర్య ఆతడిభార్య కలిసి ఎన్టీఆర్‌తోప్రత్యేకంగాఫోటోదిగారు. ఈఫోటోను సూర్య ఇన్‌స్టాలోపోస్టుచేసారు. నిన్ను కలవడం సంతోషంగా ఉందిబ్రదర్, ట్రిపుల్ ఆర్ మూవీ గోల్డెన్‌గ్లోబ్ అవార్డు గెలుచుకున్నందుకు మరోసారి అభినందనలు అని సూర్య తన ఇన్‌స్టాలోపోస్టుచేసాడు. ఇక వన్డేల్లో అగ్రస్థానంలో ఉన్న న్యూజిలాండ్‌ఖుంచి భారత్‌కు తీవ్ర ప్రతిఘటన ఉండవచ్చు. పాకిస్థాన్ గడ్డపై వన్డేసిరీస్‌గెలిచిన ఉత్సాహంలో ఆజట్టు భారత్‌లో అడుగుపెట్టింది. టీ20 ప్రపంచకప్ అయ్యాకభారత జట్టు అనటునుంచి అటే కివీస్‌పర్యటనకు వెళ్లింది. ఆపర్యటనకు వర్షం ఆటంకం కలిగించింది. టి20ల్లో టీమిండియా 1:0తేడాతో గెలిస్తే వన్డేసిరీస్‌ను కివీస్‌గెలిచింది. ఇపుడు హైదరాబాద్ వన్డేలో గెలవడంద్వారా పట్టుసాధించేందుకు భారత్ భావిస్తోంది.ఇరుజట్లమధ్య రెండో వన్డే రాయ్‌పూర్‌లోను, మూడో మ్యాచ్ ఇండోర్‌లోను జరగనున్నాయి. తర్వాత మూడు టి20ల సిరీస్ ఉంటుంది. ఉప్పల్‌స్టేడియంలో ఇప్పటికే ప్రాక్టీస్‌లో టీమిండియా తలమునకలవుతోంది. కివీస్‌జట్టుకు టామ్ లాథమ్ నాయకత్వం వహిస్తున్నాడు.

# నేడు ఉప్పల్‌స్టేడియంలో కివీస్‌తో తొలిమ్యాచ్



**ముంబయి:** శ్రీలంకపై వన్డే, టి20 సిరీస్‌ను గెలిచిన జోష్‌మీదున్న టీమిండియా ఇపుడు న్యూజిలాండ్‌తో పోటీకి సై అంటోంది. పాకిస్థాన్‌పై మూడు వన్డేల సిరీస్‌ను 2:1తేడాతో చేజిక్కించుకుని జోష్‌మీదున్న కివీస్‌జట్టుకూడా ఇపుడు భారత్‌పై ఫోకస్‌పెట్టింది.

బుధవారం నుంచి మూడు వన్డేలసిరీస్ 27నుంచి మూడు టి20ల సిరీస్‌ప్రారంభం కానుంది. వన్డేసిరీస్‌కు రెగ్యులర్‌కెప్టెన్ రోహిత్‌శర్మ సారథ్యం వహిస్తుండగా టి20 సిరీస్‌కు హార్థిక్ పాండ్య నాయకత్వ బాధ్యతలుచేపడుతున్నాడు. మరి ఏమ్యాచ్, ఎప్పుడు ఎక్కడ జరగనుంది. ఎలా వీక్షించాలి. ఇరుజట్లమధ్య గత రికార్డులు ఎలా ఉన్నాయో ఓసారి పరిశీలించాలి. వన్డేసిరీస్ ఉప్పల్‌స్టేడియంలోను, రెండో వన్డే రాయ్‌పూర్‌లో ఈనెల 21వ తేదీ, మూడో వన్డే ఇండోర్‌లో ఈనెల 24వ తేదీ జరుగుతుంది. మూడు మ్యాచ్‌లు మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభం అవుతాయి. ఇక టి20 సిరీస్‌షెడ్యూలు తొలి టి20 ఈనెల 27వ తేదీ జార్ఖండ్‌లోని రాంచిలో రాత్రి ఏడుగంటలకు ప్రారంభం అవుతుంది. రెండో టి20 29వ తేదీ లక్నోలోను, మూడో టి20 ఫిబ్రవరి ఒకటవ తేదీ అహ్మదాబాద్‌లో రాత్రి ఏడుగ ంటలకు జరుగుతుంది. వన్డేల్లో న్యూజిలాండ్‌పై భారత్‌కు మంచి రికార్డే ఉంది. ఇప్పటివరకూ ఇరుజట్లమరుధ్య 113 మ్యాచ్‌లు జరిగితే 55 మ్యాచ్‌ల్లో భారత్‌గెలిచింది. 50 మ్యాచ్‌ల్లో కివీస్ నెగ్గింది. ఒకమ్యాచ్‌టైకాగా, ఏడు మ్యాచ్‌ల్లో ఫలితాలురాలేదు. టి20ల్లోను భారత్ ఆధిపత్యంతో ఉంది. 22 మ్యాచ్‌లు జరిగితే భారత్ 12, న్యూజిలాండ్ తొమ్మిది మ్యాచ్‌ల్లో నెగ్గాయి. ఒక మ్యాచ్ టైగా ముగిసింది.

# బలమైన టీమ్‌తో ఉన్నాం..

### శక్తినంతా ఉపయోగిస్తాం: రోహిత్‌శర్మ



**హైదరాబాద్:** టీమిండియా న్యూజిలాండ్ జట్లమధ్య బుధవాం ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా తొలిమ్యాచ్‌జరుగనున్నసంగతి తెలిసిందే. మ్యాచ్‌కుముందునిర్వహించిన మీడియా సమావేశంలో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ గేమ్‌ప్లాన్ వ్యూహాలు తెలిపాడు. బలమైన టీమ్‌తో ఆడుతున్నామని, మాశక్తిసామర్థ్యాలుపరీక్షించుకోడానికి ఇదేమాకు మంచి అవకాశం అని గత సీరీస్ ఆడని ఇషాన్‌కిషన్‌కు ఈసారిమిడిల్ ఆర్డర్‌లో అవకాశం ఇస్తాం. వన్డే వరల్డ్‌కప్‌వరకూ బలమైన జట్టును తయారుచేయడమే లక్ష్యంగా ఉందని, ఇక మహ్మద్‌సిరాజ్‌కు ఉప్పల్‌స్టేడియం హోంగ్రౌండ్ తొలిసారి హోమ్‌గ్రౌండ్‌లో వన్డే మాచ్ ఆడుతున్న సిరాజ్‌కు ఆల్‌దిబెస్ట్ అని చెప్పాడు. గడచిన రెండేళ్లుగా సూపర్‌గ్రాఫ్‌తో ఉన్న సిరాజ్ అంతకంతకూ గ్రాఫ్ పెంచుకుంటూనే ఉన్నాడు. కొత్తబంతితో వికెట్లుతీస్తూ టీమిండియాకు బూస్టప్ ఇచ్చాడు. వరల్డ్‌కప్ దగ్గరపడుతుండటంతో ఆతనిపై వర్క్‌లోడ్‌కాస్త ఎక్కువగా ఉంది. బుమ్రా గైర్హాజరీతో సిరాజ్ జట్టులో ప్రధాన బౌలర్‌గా ఉన్నాడు. కచ్చితంగా రానున్న వన్డేవరల్డ్‌కప్‌లో అతడు కీలకం అవుతాడు. బుధవారం వన్డేలో జట్టు ఎలా ఆడాలనే అంశంపై ఫోకస్‌పెట్టామని, ప్రత్యర్థి జట్టు ఎంత బలంగా ఉందన్న అంశం ఆలోచించడంలేదని, మాశక్తియుక్తులపైనే మ్యాచ్ విజయం ఆధారపడి ఉటుందని అన్నాడు.


# ఆసియా దేశాల్లో భారీగా వేతనాలు..

**న్యూఢిల్లీ, జనవరి 17:** ఒక పక్క పెరుగుతున్న ద్రవ్యోల్బణం చాలా ప్రమాదకర స్థాయిలకు చేరుకుంది. దీంతో అమెరికా, యూరప్ వంటి దేశాలు కూడా అతలాకుతలం అవుతున్నాయి. అయితే ఈ సమయంలో ఉద్యోగులకు జీతాల పెంపు అనే వార్త వినడానికి ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది. ఆసియా ప్రాంతంలోని దేశాల్లో జీతాల పెరుగుదల ఎలా ఉంటుందనేది అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రస్తుత మాంద్యం సమయంలో ప్రపంచంలోని కేవలం 37 శాతం దేశాల్లో మాత్రమే ఉద్యోగులకు జీతాల పెరుగుదల ఉంటుందని ఒక సర్వేలో వెల్లడైంది. కానీ చాలా దేశాల్లో ఉన్న జీతాలను తగ్గించడం వంటి చర్యలకు కంపెనీలు ప్లాన్ చేస్తున్నాయి. దీనికి అంతర్జాతీయంగా ఉన్న అనేక పరిస్థితులు ప్రధానంగా నిలుస్తున్నాయి. వర్క్‌ఫోర్స్ కన్సల్టెన్సీ ఇసిఎ ఇంటర్నేషనల్ ప్రకారం అత్యంత నష్టపోయిన ప్రాంతం యూరప్‌లో ఉండే అవకాశం ఉందని వెల్లడైంది. ఈ ప్రాంతాల్లో నామమాత్రపు వేతన పెంపులు ఉంటాయని తెలుస్తోంది. యూకేలోని ప్రజలు ఈ యేడాది అత్యంత ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటారని తెలుస్తోంది. 2వేల సంవత్సరం తర్వాత ఇది అత్యంత స్వల్పమని తెలుస్తోంది. సగటు నామమాత్రపు వేతన పెంపు 3.5శాతంగా ఉంటుందని పేర్కొంది. రియల్ టైం జీతాల పెరుగుదలను గమనించినట్లయితే ఆసియా ప్రాంతాల్లో టాప్-10 దేశాల్లో ఎనిమిదింటిలో మాత్రమే వేతనాల పెంపు ఉంటుందని వెల్లడైంది. భారతదేశంలో 4.6శాతం, వియత్నాంలో 4శాతం, చైనాలో 3.8శాతం మేర జీతాలు పెరుగుదతాయని నివేదిక చెబుతోంది. దీని తర్వాత బ్రెజిల్‌లో 3.4శాతం, సౌదీ అరేబియాలో 2.3 శాతం మేర పెరుగుతాయని తాజా సర్వేలో వెల్లడైంది. ఇక జీతాలు పెరిగే ఇతర దేశాల జాబితాను గమనించినట్లయితే మలేసియా 2.2 శాతం, కంబోడియా 2.2 శాతం, థాయిలాండ్ 2.2 శాతం, ఒమన్2శాతం,రష్యా 1.9శాతం జీతాలను పెంచే టాప్ దేశాల జాబితాలో నిలిచాయి. ఇక దిగువన ఉన్న దేశాల జాబితాను గమనిస్తే పాకిస్థాన్, ఘనా, టర్కీ, శ్రీలకం, అర్జెంటీనా వంటి దేశాలు దిగువన ఉన్నాయి. మొత్తానికి 2023లో జీతాలు అత్యధికంగా పెరిగే దేశాల జాబితాలో ఇండియా మొదటి స్థానంలో నిలిచింది.




# రియాల్టీలో హైదరాబాద్ రికార్డ్: అనరాక్

**హైదరాబాద్, జనవరి 17:** దేశంలోని రియాల్టీ రంగంలో హైదరాబాద్ ప్రస్తుతం సంచనంగా మారింది. దేశంలో ఢిల్లీ, ముంబై, గురుగావ్ వంటి నగరాలకు ఏ మాత్రం తీసిపోకుండా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో గతంలో ఎన్నడూ చూడని రికార్డులను మూటకట్టుకుంటోంది. 2022 సంవత్సరంలో హైదరాబాద్‌తో పాటు ఏడు నగరాల్లో రికార్డుస్థాయిలో హౌసింగ్ అమ్మకాలు, కొత్త లాంచ్‌లు జరిగాయని తాజా నివేదికలు చెబుతున్నాయి. గడచిన ఐదేళ్లుగా నిర్మాణాలను సకాలంలో పూర్తిచేసే విషయంలోనూ హైదరాబాద్ అగ్రస్థానంలో ఉన్నట్లు అనరాక్ తన తాజా నివేదికలో వెల్లడించింది. 2022లో ఏకంగా 4.02 లక్షల గృహాలు ఈ మహానగరంలో అమ్ముడయ్యాయి. దీనికి ముందు 2021లో పూర్తయిన 2.79 లక్షల ఇళ్లతో పోలిస్తే ఇది దాదాపుగా 44శాతం ఎక్కువని తేలింది. 2022లో పూర్తయిన ఇళ్లలో అత్యధికంగా ముంబైలో సుమారు 1.26 లక్షలయూనిట్ల నిర్మాణంపూర్తైంది. ఇది 2021లోని 70,500 యూనిట్ల కంటే దాదాపు 80శాతం ఎక్కువని అనరాక్ వెల్లడించింది. ఇక ఎన్‌సిఆర్‌లో 2022లో దాదాపు 86,300 యూనిట్లు పూర్తయ్యాయి. 2021లో కూడా దాదాపు అదేస్థాయిలో ఉంది. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై నగరాల్లో మొత్తంగా 2022లో 81,580 యూనిట్లు పూర్తయ్యాయి. 2021లో 63,870 యూనిట్లు పూర్తయ్యాయి. పుణెలో 2022లో 84,200 యూనిట్లు పూర్తవగా, 2021లో 46,080 యూనిట్ల నిర్మాణం జరిగింది. ఇక 2022లో కోల్‌కతాలో 23,16,020 యూనిట్లు పూర్తయ్యాయి. 2022లో భారత రియాల్టీ రంగంలో భారీగానే క్రయవిక్రయాలు జరిగాయి. ఇదే స్థాయిలో డెవలపర్లు కూడా కొత్త ప్రాజెక్టులను పూర్తి చేయడంపై దృష్టిపెట్టాయి.





# వెకేషన్ పాలసీని సడలించిన మైక్రోసాఫ్ట్

**వాషింగ్టన్, జనవరి 17:** మారుతున్న జీవన ప్రమాణాలకు అనుగుణంగా తమ వెకేషన్ పాలసీని మరింత సరళీకరించినట్లు మైక్రోసాఫ్ట్ చీఫ్ పీపుల్ ఆఫీసర్ కాథ్లీన్ హొగన్ తెలిపారు. అమెరికాకు చెందిన తమ ఉద్యోగులకు అపరిమిత సెలవుల పాలసీ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఇప్పటికే కంపెనీ తన ఉద్యోగులకు ఇ-మెయిల్ ద్వారా విషయం తెలియచేసింది. ఎలా, ఎప్పుడు, ఎక్కడ ఉద్యోగం చేయాలి అనే విషయం మన విచక్షణకు సంబంధించిన విషయం. అందుకనుగుణంగా మా వెకేషన్ పాలసీని ఆధునీకరించినట్లు చెప్పారు. కొత్త ఉద్యోగులు కూడా వెకేషన్ కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు. 10 కార్పొరేట్ సెలవులు, అనారోగ్యం, మానసిక ఆరోగ్య సమస్యలు, ఇతర అవసరాల కోసం అపరిమిత సెలవులను అందించడానికి నిర్ణయించాం. వినియోగించుకోని వెకేషన్ లీవ్ బ్యాలెన్స్‌కు ప్రతిగా ఏప్రిల్‌లో ఒక పర్యాయం చెల్లింపును పొందవచ్చు. అయితే ఈ కొత్త విధానం కేవలం జీతాలు తీసుకునే ఉద్యోగులకు మాత్రమే, కాంట్రాక్టు కార్మికులకు వర్తించదు అని వెర్జ్ నివేదిక పేర్కొంది. ఉద్యోగులు శాశ్వతంగా ఇంటి నుంచి పనిచేయడానికి 2020లో మైక్రోసాఫ్ట్ అనుమతించింది. వారంలో సగభాగం స్వేచ్ఛగా ఇంటి నుంచి పని చేసుకోవడానికి అవకాశం కల్పించింది. మైక్రోసాఫ్ట్ మాత్రమే కాకుండా నెట్‌ఫ్లిక్స్, ఒరాకిల్, సేల్స్‌ఫోర్స్, లింక్డ్‌ఇన్ కూడా ఇదే తరహా పాలసీలను అందించనున్నట్లు సమాచారం.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జనవరి 17:** సానుకూల అంతర్జాతీయ సంకేతాల మధ్య దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్‌ను స్తబ్ధుగా ప్రారంభించిన మార్కెట్లు కాసేపటికే లాభాల్లోకి మళ్లాయి. అదేధోరణి రోజంతా కనబరచాయి. చివరికిసెన్సెక్స్ 562.75 పాయింట్లు పుంజుకొని 60,655.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 158.45 పాయింట్లు పెరిగి 18,053.30 పాయింట్ల వద్ద నిలిచింది. ఎల్అండ్‌టి, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ ఇండస్ట్రీస్, టిసిఎస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.75 వద్ద నిలిచింది. గత కొన్ని రోజులుగా ర్యాలీ అవుతున్న ఫెడరల్ బ్యాంకు షేర్లలో మంగళవారం లాభాల స్వీకరణ కనిపించింది. దీంతో ఈ షేరు 1.10 శాతం క్షీణించి రూ.138.75 వద్ద నిలిచింది.

# 12% తగ్గిన ఎగుమతులు

**న్యూఢిల్లీ, జనవరి 17:** గతేడాది డిసెంబర్‌తో పోలిస్తే భారత్ ఎగుమతులు క్షీణించాయి. 2022 డిసెంబర్‌లో రూ.2.81 లక్షల కోట్ల విలువైన ఎగుమతులు నమోదయ్యాయి. అంతకుముందు యేడాది ఇదే నెలలో రూ.3.20 లక్షల కోట్లతో పోలిస్తే ఈసారి 12.22 శాతం పడిపోయాయి. అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ఇతర కారణాలతో ఎగుమతులపై ప్రభావం కనబడిందని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. సమీక్షించిన నెలలో దిగుమతులు స్వల్పంగా 3శాతంతగ్గి రూ.4.77 లక్షల కోట్లకు చేరాయి. 2021, డిసెంబర్‌లో దిగుమతులు రూ.4.92 లక్షల కోట్లుగా ఉన్నాయి. దీంతో గత నెలలో వాణిజ్య లోటు రూ.1.95 లక్షల కోట్లకు చేరాయి. అంతకుముందు యేడాది ఇదే నెలలో వాణిజ్య లోటు రూ.1.72 లక్షల కోట్లుగా ఉన్నాయి. నవంబర్, డిసెంబర్ నెలల్లో వాణిజ్య లోటులో పెద్దగా మార్పేమీ లేదు. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-డిసెంబర్ మధ్య కాలంలో భారత్ ఎగుమతులు 9శాతం పెరిగి రూ.27.16 లక్షల కోట్లకు చేరాయి. దిగుమతులు 24.96 శాతం ఎక్కువగా రూ.45 లక్షల కోలుగా నమోదయ్యాయి. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితుల మధ్య భారత్ ఎగుమతులు మెరుగ్గా నమోదయ్యాయని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ అన్నారు.

## వాణిజ్యం

# 60వేలకు చేరువగా పసిడి

**ముంబై, జనవరి 17:** రోజురోజుకు పెరుగుతున్న బంగారం ధరలు పసిడి ప్రియులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఈ సంవత్సరం ప్రారంభం నుంచి బంగారం ధరలు పెరుగుతున్న తీరు పసిడి ప్రేమికులకు షాక్ అనే చెప్పాలి. 60వేలకు చేరువగా వెళ్తున్న బంగారం ధరలు కొనుగోలుదారులకు ఆందోళన కలిగిస్తున్నాయి. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలకు రెక్కలు వచ్చాయి. అంతర్జాతీయంగా స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు 1917 డాలర్లపైన ట్రేడ్ అవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేటు ఔన్స్‌కు 24.36డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని తాజా పరిణామాలతో నిపుణులు అంచనా వేస్తున్నారు. త్వరలో బంగారం ధర 60వేలకు చేరుతుందని భావిస్తున్నారు. మంగళవారం 22 క్యారెట్ల ధర రూ.190 పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,200లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.210 మేర పెరిగి రూ.56,950గా ఉంది. గత నెలతో పోలిస్తే ఇప్పటివరకు ఏకంగా రూ.3450లుగా పెరిగింది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో కూడా బంగారం ధరలు చుక్కలను తాకుతున్నాయి. ఢిల్లీలో22 క్యారెట్ల ధర రూ.52,350గా ఉండగా, 24 క్యారెట్లు రూ.57,100గా ఉంది. అదేవిధంగా ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.52,200లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.56,950గా నమోదైంది. మొత్తంగా చూస్తే అమెరికాలో ద్రవ్యోల్బణ పరిస్థితుల కారణంగా బంగారం ధరలలో విపరీతమైన మార్పు కనిపిస్తుంది. బంగారంధరల దూకుడు ముందు ముందు మరింత కొనసాగే అవకాశమున్నట్లుగా తెలుస్తోంది.



# 70%నికి 5జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్!

**న్యూఢిల్లీ, జనవరి 17:** ప్రస్తుత యేడాది చివరి నాటికి దేశ వ్యాప్తంగా 5జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 70శాతానికి పెరగనుందని ఓ నివేదిక తెలిపింది. అలాగే 2020 ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 5జి స్మార్ట్‌ఫోన్‌ల అమ్మకాలు 13 రెట్లు పెరిగాయని వెల్లడించింది. ప్రముఖ సైబర్‌మీడియా రీసెర్చ్ (సిఎంఆర్)కు చెందిన మేనకా కుమారి అన్నారు. 2020లో కేవలం 4శాతంగా ఉన్న 5జి మార్కెట్ వాటా ఈ యేడాది చివర్లో 45శాతం కంటే ఎక్కువగా ఉండనుందని సిఎంఆర్ నివేదిక అభిప్రాయపడింది. గతేడాది దాదాపు 100 వరకు 5జి స్మార్ట్‌ఫోన్ మోడళ్లు దేశీయ మార్కెట్లో విడుదలయ్యాయి. ఇదే క్రమంలో 2023లో విడుదల కానున్న కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో సుమారు 75శాతం 5జి సామర్థ్యం కలిగినవే ఉంటాయని నివేదిక అంచనా వేస్తోంది. గతేడాది విడుదలైన వాటిలో అత్యధికంగా శాంసంగ్, వన్‌ప్లస్, వివో బ్రాండ్లు ఉండగా, సరసమైన ధరల విభాగంలో షావోమీ, రియల్‌మీ బ్రాండ్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్, టెలికం కంపెనీల దూకుడుతో 5జి స్మార్ట్‌ఫోన్ వాటా గణనీయంగా పెరుగుతుందని సిఎంఆర్‌కు చెందిన శిప్రా సిన్హా అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.